

ESTD: 1999

వుదయం

www.voodayam.com



హైదరాబాద్ | 29-04-2026 బుధవారం | సంపుటి : 27 | సంచిక : 57 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on



పెట్రోల్, డీజిల్

కొరత లేదు

రాష్ట్రంలో నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉంది

అందుబాటులో 70 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి

లేనిపోని భయాలతో నిల్వ చేసుకోవద్దు

ఏపీ సరిహద్దు జిల్లాల్లో నిరంతరం మానిటరింగ్ చేస్తున్నాం

పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



హైదరాబాద్, ఏప్రిల్ 28 (ఎఎంస్) : రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 రోజు లకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. భయంతో ప్రజలు అవసరం కంటే ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయ డంతోనే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలి కంగా స్టాక్ అయిపోయినట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు. పెట్రోలల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టినప్పటికీ, రోజువారీ అమ్మకాల కంటే ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నట్లు మానిటరింగ్‌లో తెలుస్తోం దని స్టీఫెన్ రవీంద్ర వివరిం చారు. బెంగాల్ ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతా యన్న భయంతో ప్రజలు అధిక మొత్తంలో ఇంధనం కొనుగోలు చేస్తున్నారని ఆయన చెప్పారు. గత వారం ఇండస్ట్రియల్ డీజిల్ ధరలు పెరగడంతో నష్టాలను తగ్గిం చుకోవడానికి వ్యాపారులు, వినియోగదారులు డీజిల్‌ను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు గమనించామని ఆయన తెలిపారు. ఈ సమస్య ఈరోజు రాత్రి వరకు పూర్తిగా పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఏపీ సరిహద్దు జిల్లాల్లో పరిస్థితిని నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడిం చారు. మిగతా 2లో

భవిష్యత్ తరాలకు వరం

ఫ్యూచర్ సిటీ

నిర్మాణం అంత సులభం కాదు



ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి

ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని వ్యాఖ్య

ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉంది



హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) : ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమష్టి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు ముఖ్యమంత్రి. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రా మాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. మంగళ వారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖా న్‌పేట సమీపంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేసి మాట్లా డారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో చాలామంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించా రని సీఎం ఈ సంద ర్భంగా రేవంత్ గుర్తు చేశారు. నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. ఈ సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవి డ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమా న సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం పేర్కొన్నారు.

తెలంగాణ నూతన డీజీపీగా

సీవీ ఆనంద్



హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ నూతన డీజీపీ ఎవరన్న సస్పెన్స్‌కు తెరపడింది. నూతన డిజీపీగా సీవీ ఆనంద్ ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ శివధ ర్‌రెడ్డి ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొంద నున్నా రు. ఇటీవలే . డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వా నికి పంపించిన సంగతి తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యమిశ్రా ఉన్నారు. ఈ ముగ్గురి లో అత్యంత సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను డీజీపీగా ప్రభుత్వం నియమించింది.

ఒపెక్, ఒపెక్+ల నుండి

తప్పుకున్న యూఏఈ

ప్రపంచ ఇంధన సంక్షోభం

నేపథ్యంలో చమురు ఉత్పత్తి

కూటములైన ఒపెక్, ఒపెక్+ ల నుండి

వైదొలిగాం : యూఏఈ ప్రకటన

కూటమిలో సమన్వయం

బలహీనపడే ప్రమాదం

వుదయం డెస్క్, ఏప్రిల్ 28 : ఇరాన్ సంఘర్షణ ప్రపంచ చమురు సరఫరాలో తీవ్రమైన, దీర్ఘకాలిక అంతరాయాన్ని కలిగించిన తరుణంలో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఒపెక్, ఒపెక్+ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఇది ప్రపంచ ఇంధన రాజకీయాలలో ఒక ప్రధాన మార్పును సూచిస్తుంది. ఈ నిర్ణయం, చమురు ఉత్పత్తి కూటమికి, దాని వాస్తవ నాయకుడైన సౌదీ అరేబియాకు పెద్ద ఎదురుదెబ్బ. దీర్ఘకాలంగా ఒక ప్రధాన, విశ్వసనీయ సభ్య దేశంగా పరిగ ణిస్తున్న యూఏఈ, ఇప్పుడు వైదొలగడం వల్ల ఈ కూటమి లోని సమన్వయం బలహీనపడే ప్రమాదం ఉంది. మిగతా 2లో

మరో ఎస్- 400

వచ్చే నెలలో రష్యా నుంచి భారత్‌కు మరో ఎస్- 400

- ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు కేంద్రం ఆమోదం
- కొత్త వ్యవస్థను రాజస్థాన్‌లో మోహరించే అవకాశం
- మరో 280 క్షిపణులను కొనుగోలు చేయనున్న భారత్



వుదయం డెస్క్, ఏప్రిల్ 28 : ఆపరేషన్ సింధూర్ మొదటి వార్షికోత్సవానికి ముందు, కొనసాగుతున్న ప్రాంతీయ ఉద్రి క్తతల నడుమ రష్యా నుండి తన నాలుగవ ఎస్-400 వాయు రక్షణ వ్యవస్థను భారత్ అందుకుంది. తద్వారా తన వ్యూహాత్మక వాయు రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుంటోంది. ఈ వ్యవస్థ మే నెల మధ్య నాటికి భారత ఓడరేవుకు చేరుకుంటుందని భావిస్తున్నారు. పరేషన్ సింధూర్ సమయంలో తన పనితీరును ప్రదర్శించిన ఐదవ ఎస్-400 వ్యవస్థ, ఈ ఏడాది నవంబర్‌లో అప్పగింతకు సిద్ధంగా ఉంది. మోడీ ప్రభుత్వం అదనంగా మరో ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. 400 కిలోమీ టర్ల వరకు దాడి పరిధిని కలిగిన ఎస్-400 వ్యవస్థ, పాకిస్తాన్‌లోని సింధు నదికి తూర్పున ఉన్న విమానాలు, క్షిపణుల వంటి వైమానిక ముప్పులను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. మిగతా 2లో

పాకిస్థాన్ తన వైమానిక ఆస్తులను తరలించిందన్న నివేదిక

ఆపరేషన్ సింధూర్ సమయంలో, పంజాబ్, గుజరాత్‌లలో మోహరించిన రెండు ఎస్-400 వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నిం చింది. నివేదిక ప్రకారం, రష్యాలో తయారైన ఈ వ్యవస్థ, దాని రాడార్ పరిధి కారణంగా సింధు నదికి తూర్పున తమ విమానాలేవీ సురక్షితంగా లేవని పాకిస్తాన్ గ్రహించింది. భారత క్షిపణుల పరిధిని తప్పించుకోవడానికి పాకిస్తాన్ తన యుద్ధ విమానాలను, వైమానిక ప్లాట్‌ఫారమ్‌లను క్వెట్టా, పెషావర్ స్థావరాలకు తరలించిం దని కూడా ఆ నివేదిక పేర్కొంది.

ఇరాన్ ప్రతిపాదనలకు

ట్రంప్ విముఖం?

అమెరికా-ఇరాన్ చర్చల్లో ప్రతిష్టంభన

సమగ్రమైన ఒప్పందానికే వాషింగ్టన్ మొగ్గు

అణు కార్యక్రమాల నిలిపివేతకు అంగీకరించని తెహ్రాన్

దాడుల వల్ల జరిగిన నష్టానికి 270 బిలియన్

డాలర్ల పరిహారం కోరుతున్న తెహ్రాన్



వుదయం డెస్క్, ఏప్రిల్ 28 : యుద్ధాన్ని ముగించాలన్న ఇరాన్ ప్రతిపాదనను అంగీ కరించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుముఖంగా లేరని అధికార వర్గాలు వెల్లడించినట్టు వార్తలు వస్తున్నాయి. ఇందుకు కారణం, ఆ ప్రతిపాదన తెహ్రాన్ అణు ఆశయాలకు సంబంధించిన కీలక వివాదాలను పక్కన పెట్టడమే.హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ప్రతిపాది స్తున్న ఈ ప్రణాళిక, భవిష్యత్ చర్చల కోసం కీలక సమస్యలను పరిష్కరించకుండా వది లేస్తుంది. కాగా, వాషింగ్టన్ మరింత సమ గ్రమైన ఒప్పందానికి మొగ్గు చూపుతు న్నట్లు సమాచారం. ఇది ఇరుపక్షాల మధ్య ఉన్న తీవ్ర విభేదాలను పట్టి చూపుతూ, దౌత్యం ద్వారా ఈ సంఘర్షణను వేగంగా ముగించడానికి అవకాశముందా అనే దానిపై కొత్త సందేహాలను రేకెత్తిస్తోంది. ప్రధానంగా, ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలను వాయిదా వేయడం వంటి అంశాలున్న తెహ్రాన్ ప్రతిపాదన పట్ల వాషింగ్టన్ పెద్దగా ఆసక్తి చూపలేదు. తెహ్రాన్ వైఖరి అమెరికాలో ఆందోళనలను రేకెత్తించింది. అణు కార్యకలాపాలను వా యిదా వేయడం కాకుండా, వాటిని నేరుగా పరిష్కరించాలని అమెరికా అధికారులు పట్టుబడుతున్నారు. వాషింగ్టన్‌కు తెలియ జేయమంటూ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఇంతకుముందు పాకిస్తా న్‌కు కొన్ని షరతులను అందజేశారు, ఇది తెహ్రాన్ దృఢమైన సంప్రదింపుల వైఖరిని సూచిస్తుంది. నివేదికల ప్రకారం, వీటిలో యురేనియం సుసం పన్నం, ఆంక్షల ఉప శమనంపై ఉన్నాయి. ఈ క్రమంలో దౌత్య పరమైన ఎత్తుగడలు ముమ్మరమయ్యాయి. ఇరాన్ నూతన సర్వోన్నత నాయకుడి నుండి తనకు ఒక సందేశం అందిందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ధృవీక రించారు. మిగతా 2లో

నేడు పది

ఫలితాలు

మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు

పరీక్ష రాసిన 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు

ఫలితాలు విడుదల చేయనున్న

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు



హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) : తెలంగాణలోని లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. నేడు మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలను వెల్లడించనున్నారు. ఇందుకు సంబం ధించిన ఏర్పాట్లను ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు పూర్తి చేశారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అధికారికంగా విడుదల చేయనున్నారు. హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ ప్రాంగణం లో ఉన్న గోదావరి ఆడిటోరియంలో పదో తరగతి ఫలితాలను వెల్లడించనున్నారు. ఇప్పటికే మార్కుల నమోదు, సాంకేతిక తనిఖీలు పూర్తి కావచ్చాయని, విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్లలో చూసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఫలితాల విడుదల తేదీపై స్పష్టత రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల నిరీక్షణకు తెరప డనుంది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు.. ఈ నెల 16వ తేదీతో విజయవంతంగా ముగిశాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన వెంటనే విద్యాశాఖ యుద్ధప్రాతిపదికన మూల్యాంకన (వాల్యు యేషన్) ప్రక్రియను చేపట్టింది. మిగతా 2లో

కాంగ్రెస్‌కు మళ్లీ

అధికారం కల్లే

- కాంగ్రెస్‌కు వంతపాడుతున్న అధికారులను వదిలిపెట్టం
- మేం అధికారంలో వచ్చాకా కోర్టులు, జైళ్ల చుట్టూ తిరగాల్సి వస్తుంది
- బీఆర్ఎస్ నేతల ఫోన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేస్తోంది
- రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తుంటే రేవంత్ రెడ్డి ప్యాలెస్ కట్టుకోవడంలో బిజీగా ఉన్నారు
- సన్నవడ్లకు బోనస్ ఇస్తారో లేదో సీఎం తేల్చాలి : మాజీ మంత్రి హరీశ్ రావు



సంగారెడ్డి, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) : కాంగ్రెస్‌కు వంతపా డుతున్న అధికారులను వదిలిపెట్టేది లేదని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ అధికారులు కోర్టులు, జైళ్ల చుట్టూ తిరగాల్సి వస్తుం దని హెచ్చరించారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందనేది కల్ల మాత్రమేనన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కంది జైలులో బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌ను హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల ఫోన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరో పించారు. మిగతా 2లో

మూతపడే దశలో

విమానయాన సంస్థలు



- ఆర్థికంగా లాభదాయకం
- కానివిగా ప్రస్తుత వ్యయ వాతావరణం
- ఇంధన ధరలు నిరంతరం అధికంగా ఉండటం
- వల్ల నగదు ప్రవాహాలపై పెరుగుతున్న ఒత్తిడి
- తక్షణ చర్యగా, ఎటిఎఫ్ పై ఉన్న 11 శాతం
- ఎక్సైజ్ సుంకాన్ని తాత్కాలికంగా తొలగించాలి
- ముడి చమురు ధరలు తగ్గిన రోజుల్లో
- కూడా ఎటిఎఫ్ ధరలు అధికంగానే ఉంటున్నాయి
- ప్రభుత్వానికి తెలిపిన విమానయాన సంస్థలు



సాధారణంగా విమానయాన సంస్థల ఖర్చులలో 30–40% వాటా కలిగిన ఏవియేషన్ ఫ్యూయల్, ఇప్పుడు నిర్వహణ ఖర్చులలో 55–60% వరకు పెరిగిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ మార్పుతో విమానయాన సంస్థలకు మార్జిన్లు తగ్గాయి. విమానయాన సంస్థలు ఈ పెరుగుదలను భరించడానికి ఇబ్బంది పడుతున్నాయని, ముఖ్యం గా అంతర్జాతీయ మార్గాలలో ఇంధన ఖర్చులు ఎక్కువగా ఉండటం, ధరల విషయంలో వెసులుబాటు పరిమితంగా ఉండటం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని తన లేఖలో ఎఫ్ఐఏ పేర్కొంది.

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ముడి చమురు ధరలను పెంచింది. దీనికి తోడు, హోర్ముజ్ జలసంధి వంటి సరఫరా మార్గాలపై ఉన్న ఆందోళనలు అనిశ్చితిని మరింత పెంచుతున్నాయి. విమానయాన సంస్థలకు, ఇది నేరుగా అధిక ఇంధన బిల్లుల రూపంలో వస్తుంది. ఈ పరిస్థితి ఇలాగే కొన సాగితే, విమానయాన సంస్థలు తమ సామర్థ్యాన్ని తగ్గించుకోవడానికీ, మార్గాలను హేతుబద్ధీకరించడా నికీ లేదా ఛార్జీలను సర్దుబాటు చేయ డానికీ బల వంతం కావచ్చని పరిశ్రమ హెచ్చరించింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (వుదయం) : జెట్ ఇంధన ధరలలో ఆకస్మిక పెరుగుదల తమ కార్యకలాపాలపై ఒత్తిడిని పెంచు తూ, ఖర్చులను అధికం చేస్తున్నందున, భారత విమానయాన పరిశ్రమ ప్రభుత్వ తక్షణ జోక్యాన్ని కోరింది. మిగతా 2లో

ఇంధన ధరలపై ఉపశమనం

కోరుతున్న పరిశ్రమ

టెలికాం, బ్యాంకింగ్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై

కఠిన నిబంధనలు

సుప్రీంకోర్టుకు కేంద్రం ప్రతిపాదనలు

నిపుణులు, ప్రభుత్వ అధికారులతో

సంప్రదింపుల తర్వాత ప్రతిపాదనలు



హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) : టెలికాం, బ్యాంకింగ్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కఠి నమైన నిబంధనలను అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రతిపాదనలు చేసింది. పలు రంగాల నిపుణులు, ప్రభుత్వ అధికారులతో సంప్ర దింపులు జరిపిన అనంతరం రూపొందించిన ఈ ప్రతిపాదనలను సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించాక అమలు కోసం టెలీ కమ్యూనికేషన్ విభాగం, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ అధికా రులకు ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. దేశంలో ఇటీవల పెరిగిపోతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన వేళ ఈ తరహా మోసాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మిగతా 2లో

డ్రగ్ మాఫియాను

ఉపేక్షించబోం

మాదక ద్రవ్యాలను రవాణా చేసే ముఠాలపై ప్రభుత్వం కఠిన వైఖరి

ఇకపై డ్రగ్ మాఫియా నాయకులు ఎక్కడ దాకున్నా రక్షణ ఉండదు

నేర ముఠాల సభ్యులందరిని చట్టం ముందు నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉంది

కేంద్ర హోం మంత్రి అమిత్ షా





కాంగ్రెస్‌కు మళ్లీ అధికారం కల్లే

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్న ఆయన నేనే రాజు.. నేనే మంత్రి అని అంటున్న రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు క్రిశాంక్ పై తప్పుడు కేసులు పెట్టి జైలులో పెట్టారని మండిపడ్డారు. ఫేక్ సర్క్యులర్ అని అన్నందుకు క్రిశాంక్‌ను జైలులో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తుంటే రేవంత్ రెడ్డి వంద కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. సన్నవడ్లకు బోనస్ ఇస్తారో లేదో సీఎం తేల్చాలని ఐదారు కిలోల తరుగు తీస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? అని నిలదీశారు. రైతులు 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు కాస్తుంటే శనగలు, సన్ ఫ్లవర్ కొనే నాథుడే లేడని మీ మంత్రులు నిద్రపోతున్నారా? మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ప్రశ్నించారు.

మరో ఎస్- 400

మొదటి పేజీ తరువాయి

భారత వైమానిక దళ అధికారులు రష్యాలో పర్యటించి, ఏప్రిల్ 18 నాటికి



రాబోయే ఎస్-400 వ్యవస్థ తనిఖీలను పూర్తి చేశారు. గత వారం రష్యా నుంచి భారత్‌కు రవాణా అయిన ఈ వ్యవస్థను, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా క్షిపణి రక్షణను బలోపేతం చేయడానికి రాజస్థాన్ సెక్టార్‌లో మోహరించనున్నట్లు భావిస్తున్నారు. భారత్ అదనంగా 280 స్వల్ప, దీర్ఘ శ్రేణి ఎస్-400 క్షిపణులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆపరేషన్ ఇంకా పూర్తిగా ముగియనందున, ఆపరేషన్ సింధూర్ సమయంలో ఉపయోగించిన నిల్వలను తిరిగి నింపడం, సురక్షితమైన ఆయుధ నిల్వను నిర్మించడం ఈ చర్య లక్ష్యం. ఈ ఆపరేషన్ సమయంలో భారత్ పాకిస్థాన్‌పై 11 దీర్ఘ శ్రేణి ఎస్-400 క్షిపణులను ప్రయోగించిందని, శత్రు యుద్ధ విమానాలు, గగనతల నిఘా రాడార్లు (అవాక్స్), సరుకు రవాణా నౌకలను కూల్చివేసిందని అంచనా.

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

మొదటి పేజీ తరువాయి



రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. ఈ నెల 27న డిమాండ్ ను మించి పెట్రోల్ , డీజిల్ లను 29,939 కిలో లీటర్లు సరఫరా చేసినట్లు వివరించారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్లు డీజిల్ కు డిమాండ్ ఉండేదని ఆయన తెలిపారు. కానీ 27న 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్ ను వాహనదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సరఫరాను క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అపోహలతో పెట్రోల్, డీజిల్ ను నిల్వచేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సూచించారు. హైదరాబాద్, తెలంగాణ ప్రజలకు ఇబ్బంది లేకుండా పెట్రోల్, డీజిల్ అందేలా చూడటానికి, తెలంగాణ పౌర సరఫరాల శాఖ ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా చమురు సరఫరాను 126% పెంచింది. అకస్మాత్తుగా పెరిగిన డిమాండ్ వల్ల స్థానిక పెట్రోల్ బంకుల్లో తలెత్తిన రద్దీని తగ్గించడానికి అధికారులు ఈ వేగవంతమైన నిర్ణయం తీసుకున్నారు.

పెట్రోల్ బంకుల దగ్గర ఇలా ఊహించని రద్దీ పెరగడానికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి.

మొదటిది : పరిశ్రమలకు వాడే డీజిల్ ధరను ఇటీవల లీటరుకు రూ. 150 కు పెంచారు. దీంతో పెద్ద మొత్తంలో కొనే వ్యాపారులు, లీటరు రూ. 95 కే దొరుకుతున్న సాధారణ పబ్లిక్ పెట్రోల్ బంకులకు వచ్చి డీజిల్ కొంటున్నారు.

రెండవది : పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల్లో సరఫరా సమస్యలు ఉన్నాయి. దీనివల్ల పక్క రాష్ట్రాల ప్రజలు పెట్రోల్, డీజిల్ కోసం ఖమ్మం, నిర్మల్ లాంటి తెలంగాణ సరిహద్దు జిల్లాలకు క్యూ కడుతున్నారు.

మూడవది : ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయనే తప్పుడు పుకార్ల వల్ల సాధారణ ప్రజలు భయపడి, అవసరానికి మించి కొని దాచుకుంటున్నారు. దీంతో స్థానికంగా ఉన్న నిల్వలు వేగంగా అయిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర , పెట్రోల్, డీజిల్ కంపెనీలకు మార్కెట్లో సరిపడా నిల్వలు ఉంచాలని అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. సరఫరాను వేగవంతం చేయడానికి, డీలర్ల నుంచి ముందుగానే ఆర్డర్లు తీసుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా 3,100 ఇంధన (ట్యాంకర్ల) వాహనాలను రంగంలోకి దించారు. పెట్రోల్ బంకుల్లో నిల్వలు అయిపోక ముందే వాటికి ఇంధనం చేరేలా అధికారులు పర్యవేక్షణ పెంచారు. ప్రతి మూడు గంటలకోసారి బంకుల నుంచి నిల్వల వివరాలు తెప్పించుకోవడంతో పాటు, ప్రతిరోజూ టెలికాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పెట్రోల్, డీజిల్ అందేలా చూడాలని కఠిన ఆదేశాలు ఇచ్చారు. దీనివల్ల పంట కోతలు, ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఆటంకం కలగదు. ఇంత భారీగా సరఫరా పెంచడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్ 27 నాటికి, రాష్ట్రవ్యాప్తంగా రోజువారీ డీజిల్ పంపిణీ 151% పెరిగి 7,348 కిలో లీటర్ల నుంచి 18,449 కిలో లీటర్లకు పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ పంపిణీ కూడా దాదాపు రెట్టింపు అయ్యింది. ఇది 95% పెరిగి 5,883 కిలో లీటర్ల నుంచి 11,490 కిలో లీటర్లకు చేరుకుంది. రాజధాని ప్రాంతంలో ఎలాంటి కొరత రాకుండా చూడటానికి, హైదరాబాద్‌లో ఇంధన సరఫరాను 43% మేర పెంచారు. నగరంలో డీజిల్ నిల్వలను 46% (3,393 నుంచి 4,957 కిలో లీటర్లకు), పెట్రోల్ నిల్వలను 40% (3,908 నుంచి 5,466 కిలో లీటర్లకు) పెంచారు. తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత ఏమాత్రం లేదని పౌర సరఫరాల శాఖ ప్రజలకు హామీ ఇస్తోంది. ప్రజలు ఎలాంటి పుకార్లను నమ్మవద్దని, ఎప్పటిలాగే తమకు అవసరమైన మేరకే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని అధికారులు కోరుతున్నారు. ప్రజల, రైతుల అవసరాలకు సరిపడా నిల్వలు పెట్రోల్ బంకుల్లో ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి.

నేడు పది ఫలితాలు

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 23వ తేదీ నాటికే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేశారు. దీంతో ఫలితాలను అనుకున్న సమయం కంటే ముందే విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. వాస్తవానికి మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేయాలని భావించారు. కానీ విద్యార్థులపై ఒత్తిడి తగ్గించడంతో పాటు.. ఇంటర్, పాలిటెక్నిక్ లాంటి కోర్సుల్లో ప్రవేశాలకు వీలుగా ఈ నెల 29నే ఫలితాలను విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా సానుకూల స్పందన వచ్చింది. బీఎస్ఈ తెలంగాణ, మన బడి వెబ్‌సైట్ల ద్వారా టెన్త్ రిజల్ట్స్ తెలుసుకోవచ్చు. అలాగే 8096958096 అనే నెంబర్‌కు హాయ్ అని వాట్సాప్ మెసేజ్ పెట్టి కూడా పదో తరగతి పరీక్షా ఫలితాలను తెలుసుకోవచ్చు.

మూతపడే దశలో విమానయాన సంస్థలు

మొదటి పేజీ తరువాయి

ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ (ఎఫ్ ఐఎ), పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు రాసిన లేఖలో, ఆకాశాన్నంటుతున్న ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరల కారణంగా ఈ రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని హెచ్చరించింది. ప్రస్తుత వ్యయ వాతావరణం అనేక మార్గాలను ఆర్థికంగా లాభదాయకం కానివిగా మారుస్తోందని, ధరలు అధికంగానే కొనసాగితే విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను పునఃసమీక్షించుకోవలసి వస్తుందని ఎఫ్ ఐఎ సంస్థ పేర్కొంది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ముడి చమురు ధరల పెరుగుదలను అనుసరించి, ఇటీవలి సవరణలలో కిలోలీటరుకు రూ. 2 లక్షలు దాటిన ఏటీఎఫ్ (ఎటిఎఫ్) ధరలలో వచ్చిన తీవ్ర పెరుగుదలే ఈ ఆందోళనకు ప్రధాన కారణం. సాధారణంగా విమానయాన సంస్థల ఖర్చులలో 30–40% వాటా కలిగిన ఏవియేషన్ ఫ్యూయల్, ఇప్పుడు నిర్వహణ ఖర్చులలో 55–60% వరకు పెరిగిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ మార్పు కారణంగా విమానయాన సంస్థలకు మార్జిన్లు తగ్గాయి. విమానయాన సంస్థలు ఈ పెరుగుదలను భరించడానికి ఇబ్బంది పడుతున్నాయని, ముఖ్యంగా అంతర్జాతీయ మార్గాలలో ఇంధన ఖర్చులు ఎక్కువగా ఉండటం, ధరల తాత్కాలికంగా తొలగించాలని, అలాగే కొన్ని ప్రాంతాలలో 25శాతం వరకు ఉండే రాష్ట్ర స్థాయి వ్యాట్‌ను తగ్గించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. నిర్మాణాత్మక స్థాయిలో,



విషయంలో వెసులుబాటు పరిమితంగా ఉండటం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని తన లేఖలో ఎఫ్ఐఎ పేర్కొంది. ఇంధన ధరలు నిరంతరం అధికంగా ఉండటం వల్ల నగదు ప్రవాహాలపై ఒత్తిడి పెరుగుతోందని, ఇది ఈ రంగంపై ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోందని విమానయాన సంస్థలు హెచ్చరించాయి. ఈ పరిశ్రమ సంస్థ తక్షణ, నిర్మాణాత్మక చర్యల కోసం డిమాండ్ చేసింది. తక్షణ చర్యగా, ఎటిఎఫ్ పై ఉన్న 11 శాతం ఎక్సైజ్ సుంకాన్ని విమానయాన సంస్థలు జెట్ ఇంధనం కోసం మరింత ఊహించదగిన ధరల విధానాన్ని కోరాయి. రిఫైనింగ్ మార్జిన్‌లలోని అస్థిరత, లేదా క్రాక్ స్ప్రెడ్‌ల కారణంగా, ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ ఎటిఎఫ్ ధరలు అధికంగానే ఉంటున్నాయని అవి వాదించాయి. ముడి చమురు, జెట్ ఇంధనం ధరల మధ్య ఉన్న ఈ వ్యత్యాసం ఒక కీలక ఆందోళనగా మారింది. ముడి చమురు ధరలు తగ్గిన రోజుల్లో కూడా ఎటిఎఫ్ ధరలు అధికంగానే ఉంటున్నాయని, దీనివల్ల మార్గాలు, సామర్థ్యం, ధరల ప్రణాళికను రూపొందించడం కష్టంగా ఉందని విమానయాన సంస్థలు ప్రభుత్వానికి తెలిపాయి. భారత దేశంలోని అధిక ఇంధన పన్నులు, ప్రపంచ స్థాయి విమానయాన సంస్థలతో పోలిస్తే దేశీయ విమానయాన సంస్థలను ప్రతికూల స్థితిలో ఉంచుతున్నాయని, ఇది ముఖ్యంగా అంతర్జాతీయ మార్గాలలో వాటి పోటీతత్వాన్ని ప్రభావితం చేస్తోందని పరిశ్రమ సంస్థ కూడా హెచ్చరించింది. ప్రస్తుత ధరల పెరుగుదలకు కారణం భారతదేశం వెలుపల ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ముడి చమురు ధరలను పెంచింది. దీనికి తోడు, హొర్ముజ్ జలసంధి వంటి సరఫరా మార్గాలపై ఉన్న ఆందోళనలు అనిశ్చితిని మరింత పెంచుతున్నాయి. విమానయాన సంస్థలకు, ఇది నేరుగా అధిక ఇంధన బిల్లుల రూపంలో వస్తుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, విమానయాన సంస్థలు తమ సామర్థ్యాన్ని తగ్గించుకోవడానికీ, మార్గాలను హేతుబద్ధీకరించడానికీ లేదా ఛార్జీలను సర్దుబాటు చేయడానికీ బలవంతం కావచ్చని పరిశ్రమ హెచ్చరించింది. దీని ప్రభావం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా కనిపించడం ప్రారంభమైంది. అధిక ఇంధన ధరలు కొనసాగితే ఛార్జీలు పెరగవచ్చని పలు విమానయాన సంస్థలు సూచిస్తున్నాయి.భారతదేశంలో, విమానయాన సంస్థలు ఇప్పటివరకు ఈ పెరుగుదలలో కొంత భాగాన్ని భరించాయి. కానీ, ఖర్చులు అధికంగానే కొనసాగితే, అలా కొనసాగించడానికి అవకాశం పరిమితంగా ఉంటుందని పరిశ్రమ అధికారులు అంటున్నారు. ప్రయాణికులకు దీని పర్యవసానాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పెరిగిన ఇంధన ఖర్చులు సాధారణంగా కాలక్రమేణా టిక్కెట్ల ధరలపై ప్రభావం చూపుతాయి. కొనసాగించడం కష్టంగా మారిన మార్గాలలో విమానయాన సంస్థలు విమానాల రాకపోకల సంఖ్యను కూడా తగ్గించవచ్చు. ఎఫ్ ఐఎ లేఖ ఒక విషయాన్ని చాలా స్పష్టంగా తెలియజేస్తోంది. ప్రస్తుత పరిస్థితి కేవలం పెరుగుతున్న వ్యయాలకు సంబంధించినది మాత్రమే కాదు, ఇది మనుగడకు సంబంధించిన విషయం. ఇంధన ధరలు అధిక స్థాయిలోనే కొనసాగి, పన్నులలో ఎటువంటి మార్పు లేకపోతే, విమానయాన సంస్థలపై ఒత్తిడి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. దీని ప్రభావం విమాన ఛార్జీలు, మార్గాలు, మొత్తం సామర్థ్యంపై ప్రత్యక్షంగా పడుతుంది.

ఇరాన్ ప్రతిపాదనలకు ట్రంప్ విముఖం?

మొదటి పేజీ తరువాయి

తన తండ్రి మరణానంతరం పదవీ బాధ్యతలు స్వీకరించిన పుటి నుండి ఆ నాయకుడు బహిరంగంగా కనిపించకపోవడంతో, తెహ్రాన్ వ్యూహంలో ఒకరకమైన అస్పష్టతను కనిపిస్తోంది. ఇదిలా ఉండగా, సమగ్ర ఒప్పందం కుదుర్చుకోకుండా సంఘర్షణ నుంచి వైదొలగాలని చూస్తున్నందున వాషింగ్టన్ అవమానానికి గురయ్యే ప్రమాదం ఉందని జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ అమెరికా వైఖరిని విమర్శించారు. అణు కార్యక్రమం: దీనిని పూర్తిగా నిలిపివేయాలని అమెరికా కోరుకుంటుండగా; ఏవైనా పరిమితులు ఉంటే అవి తాత్కాలికంగానే ఉండాలని ఇరాన్ పట్టుబడుతోంది. యురేనియం నిల్వలు: ఇరాన్ వద్ద ఉన్న 400 కిలోల అత్యంత సుసంపన్నం చేసిన యురేనియంపై నియంత్రణ సాధించాలని వాషింగ్టన్ కోరుకుంటుండగా; తెహ్రాన్ దీనిని పూర్తిగా తిరస్కరిస్తోంది. హొర్ముజ్ జలసంధి: అమెరికా దిగ్బంధనాలను ఎత్తివేసే వరకు నౌకా రవాణా ఆంక్షలు కొనసాగాలని ఇరాన్ డిమాండ్ చేస్తుండగా; ఒప్పందం కుదిరే వరకు ఆంక్షలు కొనసాగుతాయని అమెరికా అంటోంది. స్తంభింపజేసిన ఆస్తులు: ఆంక్షల నుండి 20 బిలియన్ డాలర్ల ఉపశమనం, స్తంభింపజేసిన నిధులను పొందేందుకు ఇరాన్ ఒత్తిడి చేస్తోంది.

యుద్ధ నష్టపరిహారం: అమెరికా, ఇజ్రాయెల్ దాడుల వల్ల జరిగిన నష్టానికి తెహ్రాన్ సుమారు 270 బిలియన్ డాలర్ల పరిహారం కోరుతోంది. ప్రాంతీయ ప్రభావం: హిజ్బుల్లా, హమాస్ వంటి మిత్రపక్షాలకు ఇరాన్ ఇచ్చే మద్దతును తగ్గించుకోవాలని, తన క్షిపణి కార్యక్రమాన్ని పరిమితం చేసుకోవాలని అమెరికా కోరుతోంది.

పెరుగుతున్న ప్రపంచ ఒత్తిడి : ఈ సంఘర్షణను ఎలా ముగించాలనే దానిపై పెరుగుతున్న విభేదాలను ఈ దౌత్య ప్రతిష్టంభన ప్రతిబింబిస్తోంది. ఇరాన్ దశలవారీ చర్చలు, తక్షణ ఆర్థిక ఉపశమనం కోసం ఒత్తిడి చేస్తుండగా, అమెరికా మాత్రం ఒత్తిడిని తగ్గించే ముందు అణు నిబంధనల పాటింపుపై గట్టి హామీలకు ప్రాధాన్యత ఇస్తోంది. ఈ ప్రతిష్టంభన దీర్ఘకాలం కొనసాగితే, ముఖ్యంగా హొర్ముజ్ జలసంధి చుట్టూ ఉద్రిక్తతలు మళ్లీ పెరిగితే, అది ప్రపంచ ఇంధన మార్కెట్లను అస్థిరపరుస్తుందని హెచ్చరిస్తూ, ఐరోపా దేశాలు గళం విప్పుతున్నాయి.

టెలికాం, బ్యాంకింగ్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కఠిన నిబంధనలు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక చర్యలు:

సిమ్ కార్డుల జారీలో పారదర్శకత కోసం టెలికమ్యూనికేషన్ (యూజర్ ఐడెంటిఫికేషన్) రూల్స్ తో పాటు తప్పనిసరిగా బయోమెట్రిక్ వెరిఫికేషన్ వ్యవస్థను కఠినంగా అమలు చేయించాలి. సిమ్ యాక్టివేషన్ చేసే పీఓఎస్ విక్రయదారులను ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేయాలి. ఏదైనా కేసు దర్యాప్తు సమయంలో సబ్ స్కెబర్ యాక్టివేషన్ వివరాలు అందించాలని పీఓఎస్, టెలికాం ఆపరేటర్లను ఆదేశించాలి. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాలకు ఉపయోగించే మోసపూరిత సిమ్ కార్డులను వీలైనంత త్వరగా బ్లాక్ చేయాలి. వినియోగదారులు వాట్సాప్ వంటి యాప్‌లు వాడాలంటే తప్పనిసరిగా సిమ్-బైండింగ్ ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఎక్కువసేపు సాగే మోసపూరిత కాల్స్‌ను గుర్తించేలా ఈ యాప్‌లో అధునాతన ఫీచర్లను తీసుకురావాలి. నేరగాళ్లు పదే పదే వేర్వేరు నంబర్లతో ఖాతాలు సృష్టించకుండా, వారి డివైజ్ ఐడిలను బ్లాక్ చేసే వ్యవస్థను తీసుకురావాలి. సైబర్ నేరాలకు ఉపయోగించే అనుమానాస్పద బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు డెబిట్ కాకుండా తాత్కాలికంగా వాటిని నిలిపివేయాలి.

ఇందుకోసం ఆర్‌బీఐ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను రూపొందించేలా ఆదేశాలివ్వాలి. డిలీట్ చేసిన ఖాతాల డేటాను కనీసం 180 రోజుల పాటు భద్రపరచాలని, సైబర్ నేరాల కేసుల్లో దర్యాప్తు సంస్థలకు సహకరించాలని వాట్సాప్‌ను ఆదేశించారు. సైబర్ మోసాలకు సంబంధించిన బ్యాంక్ ఖాతాలను అనుమానం రాగానే వెంటనే తాత్కాలికంగా నిలిపివేసే విధానాన్ని అమలు చేసేలా ఆర్‌బీఐ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను రూపొందించేలా ఆదేశాలివ్వాలి. ఐటీ చట్టం 2000 కింద ఫిర్యాదుల పరిష్కారం కోసం ఆన్‌లైన్ పోర్టల్‌ను వేగవంతం చేయాలని, డిజిటల్ మధ్యవర్తులకు ఆర్థిక మోసాల్లో పౌర బాధ్యతను పెంచేలా చట్టాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

అప్రోచ్ రోడ్ల విస్తరణ, భూసేకరణ పనులను

తక్షణమే చేపట్టాలి

చర్లపల్లి రైల్వే టెర్మినల్, సికింద్రాబాద్

స్టేషన్ల మధ్య పనులు వేగవంతం చేయండి

5.70 ఎకరాలు కేటాయించాలి

సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 28 (ఎఎంస్) : హైదరాబాద్ లో రద్దీని తగ్గించేందుకు అత్యంత కీలకమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్, పునరాభివృద్ధి చెందుతున్న సికింద్రాబాద్ స్టేషన్ల వద్ద అప్రోచ్ రోడ్ల విస్తరణ, భూసేకరణ పనులను తక్షణమే చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి... సీఎం రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించేందుకు కేంద్ర చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను భారీ ఎత్తున నిర్మిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా చర్లపల్లి స్టేషన్ అవసరాల దృష్ట్యా ఎఫ్.సి.ఐ గోడౌన్ రోడ్డును 200 అడుగులకు, భరత్ నగర్, ఈసీ నగర్ వైపు ఉన్న రహదారులను 100 అడుగులకు విస్తరించడంతో పాటు, పార్కింగ్ కోసం సుమారు 5.70 ఎకరాల భూమిని కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రైల్వే శాఖ ఇప్పటికే నిధులు జమ చేసినందున స్టేషన్‌కు నీటి సరఫరా కనెక్షన్‌ను త్వరగా పూర్తి చేయాలని కిషన్ రెడ్డి తన లేఖలో కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఉత్తర టెర్మినల్ వద్ద ప్రయాణికుల రాకపోకలకు వీలుగా ఆల్ఫా హోటల్ నుంచి రత్నిఫైల్ బస్టాండ్ వరకు ఉన్న రహదారిని 120 అడుగులకు విస్తరించాలని కోరారు.గత కొన్నేండ్లుగా ఈ సమస్యలపై పలుమార్లు లేఖల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి గతంలోనే అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. కావున నగర రవాణా వ్యవస్థకు ఎంతో కీలకమైన ఈ మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం వ్యక్తిగతంగా చొరవ చూపి, భూసేకరణ, రోడ్ల విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

మాజీ మావోయిస్టులకు ఉద్యోగ నియామక పత్రాలు

హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) : జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లొంగిపోయిన మావోయిస్టులను పర్యాటక మార్గదర్శకులుగా నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. మొత్తం 20 మంది మాజీ మావోయిస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. వీరికి విధుల సమయంలో ధరించడానికి ప్రభుత్వం ప్రత్యేక యూనిఫాంను కూడా కేటాయించింది. వీరంతా ప్రధానంగా పర్యాటక ప్రాంతాలు ఎక్కువగా ఉన్న భద్రాచలం, ములుగు జిల్లాల్లో గైడ్స్‌గా విధులు నిర్వహించనున్నారు. కేవలం పర్యాటక ప్రదేశాలే కాకుండా, ప్రముఖ దేవాలయాల్లో కూడా వీరు మార్గదర్శకులుగా సేవలందించనున్నారు. ఈ ఉద్యోగాల కోసం వీరికి నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో, పర్యాటక శాఖ సంయుక్తంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాయి.

పునరావాసంలో సరికొత్త అడుగు.. మావోయిస్టులుగా అడవుల్లో గడిపిన సమయంలో ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులపై వారికి ఉన్న అపారమైన అవగాహనను పర్యాటక రంగానికి ఉపయోగించుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. అడవుల గురించి, అక్కడి దారుల గురించి వారికి తెలిసినంతగా ఎవరికీ తెలియదన్న ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ద్వారా అడవిని వీడి వచ్చిన వారికి సమాజంలో మంచి గుర్తింపు, ఉపాధి లభించడమే కాకుండా, పర్యాటకులకు కూడా అడవుల గురించి లోతైన సమాచారం అందుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఒపెక్, ఒపెక్+ ల నుండి తప్పుకున్న యూఏఈ

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మార్కెట్లు అస్థిరమై, సరఫరా మార్గాలు ఒత్తిడికి గురవుతున్నతరుణంలో ఈ నిర్ణయం కూటమిని మరింత బలహీనపరచవచ్చు. ఒపెక్ నుండి వైదొలగాలన్న యూఏఈ నిర్ణయం, రంగాల వారీ విధానాల వల్ల జరుగుతున్న పరిణామాలకు అనుగుణంగా, దీర్ఘకాలిక మార్కెట్ మౌలిక సూత్రాలతో పొంతన కలిగి ఉందని యూఏఈ ఇంధన శాఖ మంత్రి సుహైల్ అల్ మజ్రూయి ఎక్స్‌పై చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్దాలుగా అందిస్తున్న నిర్మాణాత్మక సహకారానికి ఒపెక్, సభ్య దేశాలకు మేం మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. విశ్వసనీయమైన, బాధ్యతాయుతమైన, తక్కువ ఉద్గారాలు వెలువరించే సరఫరాలను అందించడం ద్వారా, ప్రపంచ మార్కెట్ స్థిరత్వానికి మద్దతునిస్తూ, ఇంధన భద్రత పట్ల మా నిబద్ధతను మేం పునరుద్ఘాటిస్తున్నాం," అని ఆయన వివరించారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంఘర్షణ కారణంగా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడి, పెట్టుబడిదారుల విశ్వాసం సన్నగిల్లిన నేపథ్యంలో యూఏఈ వైదొలిగింది. ప్రపంచంలోని చమురు, ద్రవీకృత సహజ వాయువులో సుమారు ఐదవ వంతు సాధారణంగా రవాణా అయ్యే ఇరుకైన కానీ, కీలకమైన హొర్ముజ్ జలసంధి భద్రత అతిపెద్ద ఆందోళనలలో ఒకటిగా ఉంది.

డొనాల్డ్ ట్రంప్‌కు భారీ విజయం?

చమురు ధరలను ప్రభావితం చేయడంలో ఒపెక్ పాత్రను పదేపదే విమర్శించిన డొనాల్డ్ ట్రంప్, దీనిని ఒక రాజకీయ విజయంగా కూడా అభివర్ణించారు. ధరలను అధికంగా ఉంచడం ద్వారా ఆ కూటమి ప్రపంచంలోని మిగతా దేశాలను దోచుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. గల్ఫ్‌లో అమెరికా నిబద్ధతను ఆయన చమురు ధరలతో ముడిపెట్టారు. వాషింగ్టన్ సభ్య దేశాలకు సైనిక రక్షణ కల్పిస్తున్నప్పటికీ, వారు అధిక చమురు ధరలను విధించడం ద్వారా దీనిని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన వాదించారు.

గల్ఫ్ మిత్రదేశాల స్పందన పట్ల యూఏఈ నిరాశ

ప్రధాన ప్రాంతీయ కేంద్రం, అమెరికాకు సన్నిహిత మిత్ర దేశమైన యూఏఈలో పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. యుద్ధ సమయంలో ఇరాన్ పదేపదే జరిపిన దాడుల నుంచి తమను రక్షించడానికి లేదా అండగా నిలబడటానికి తోటి అరబ్ దేశాలు తగినంతగా కృషి చేయలేదని యూఏఈ భావించింది. గల్ఫ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ ఫోరమ్‌లో మాట్లాడుతూ, యూఏఈ అధ్యక్షుడి దౌత్య సలహాదారు అన్వర్ గర్గాష్, బలమైన రాజకీయ, సైనిక మద్దతు లేకపోవడంపై నిరాశ వ్యక్తం చేశారు. గల్ఫ్ సహకార మండలి దేశాలు లాజిస్టికల్‌గా ఒకదానికొకటి మద్దతు ఇచ్చాయి, కానీ రాజకీయంగా, సైనికంగా చారిత్రాత్మకంగా వాటి స్థానమే అత్యంత బలహీనంగా ఉందని నేను భావిస్తున్నాను, అని గర్గాష్ అన్నారు. అరబ



గ్రేటర్ హైదరాబాద్



ఆల్ ది బెస్ట్ సంపత్ కుమార్

ఉన్నత విద్య కోసం విదేశాలు వెళుతున్న సంపత్‌కు ఆశీర్వాదాలు

షాద్ నగర్, ఏప్రిల్ 28 (వుదయం):



షాద్ నగర్ 9 వార్డు మల్లికార్జున కాలనీ కి చెందిన సీనియర్ ఫోటో గ్రాఫర్ తిరుమల ఫోటో స్టూడియో పోతుల వెంకటేష్ కుమారుడు పోతుల సంపత్ కుమార్, యూకే యునైటెడ్ కింగ్డమ్ లో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళుతున్న సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకుని వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రూ.82 లక్షలతో రోడ్డుకు శంకుస్థాపన

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట్ మాజీ జడ్పీటిసి



షాద్ నగర్, ఏప్రిల్ 28 (వుదయం):

కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాజీ మియా పడ్మాల్ గ్రామంలో రూ. 82 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నదని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, స్థానిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.

రత్నయ్య పదవీ విరమణకు సిద్ధం

శంకర్‌పల్లి, ఏప్రిల్ 28 (వుదయం)



బీడీఎల్ భానూర్‌లో డిప్యూటీ మేనేజర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన మామిడిపల్లి రత్నయ్య ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు. ఉద్యోగ జీవితంలో నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయనకు సహచరులు, సన్నిహితులు అభినందనలు తెలియజేస్తున్నారు. అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన రత్నయ్య సేవలను పలువురు కొనియాడుతున్నారు.

ఈ సందర్భంగా ఆయన కుటుంబ వివరాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయన సతీమణి స్వర్ణలత ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పీసీబీహైదరాబాద్‌లో సేవలందిస్తున్నారు. పుత్రుడు అభిరామ్ టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుండగా, కుమార్తె అక్షిత ఐఐటీ ఢిల్లీలో ఎంబీఏ పూర్తి చేశారు. రత్నయ్య పదవీ విరమణ సందర్భంగా మైహోమ్ టెక్నా సిటీ జనరల్ మేనేజర్ సీహెచ్ రమేష్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జి అనిల్ కుమార్ తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

టీనేజ్‌లో జాగ్రత్తగా ఉంటే ఉషస్సు



షాద్ నగర్, ఏప్రిల్ 28 (వుదయం):

చిన్నతనం నుంచి టీనేజ్ వరకు పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన, సమాజం పైన కూడా ఉందని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైల్డ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీనేజీలో గర్భధారణ వల్ల కలిగే ఇబ్బందులు, ఎల్లోప్మెంట్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్సు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. టీనేజ్ వయసులో బాలబాలికలు అతి జాగ్రత్తగా మసులుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నివారణపై చైతన్యాన్ని తెస్తూ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఎంపీడీవో బన్సీలాల్, కమిషనర్ సునీత రెడ్డి, శ్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది సూపర్వైజర్ విజయలక్ష్మి, సంధ్యారాణి, వెంకటమ్మ, షీ టీం సిబ్బంది సురేష్, విజయ్, కౌన్సిలర్లు శ్రావణి, మురళీ మనోహర్ అప్పి, పెంటయ్య, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, అనిత, చందులాల్, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

పెట్రోల్ బాటిల్ కిందపడి చెలరేగిన మంటలు



జిన్నారం ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి)

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కిష్టయ్యపల్లి గ్రామంలో మంగళవారం మిట్ట మధ్యాహ్నం బైక్ పై నుండి బాటిల్ కిందపడి మంటలు చెలరేగాయి. వివరాల్లోకి వెళితే... భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేల గ్రామానికి చెందిన పలువురు యువకులు బైక్ పై పెట్రోల్ బాటిల్ తీసుకెళ్తున్న సమయంలో అకస్మాత్తుగా బాటిల్ కింద పడింది. దీంతో ఒక్కసారిగా భారీ మంటలు చెలరేగి రోడ్డంతా వ్యాపించాయి. త్రుటిలో యువకులు మంటలనుంచి తప్పించుకున్నారు. తాగా 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మండే స్వభావం కలిగిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ వాటిని తరలించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని పలువురు సూచిస్తున్నారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా తీవ్రమైన ఎండలకు ఇటువంటి ఘటన చూసిన పలువురు సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసి వైరల్ చేశారు.

చైల్డ్ సేఫ్టీ వీక్‌పై అవగాహన

కౌమార గర్భధారణ, పలాయన కేసుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన

శంకర్‌పల్లి, ఏప్రిల్ 28 (వుదయం)



శంకర్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మంగళవారం చైల్డ్ సేఫ్టీ వీక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా శిశు దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖతో పాటు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల భద్రత, రక్షణ అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా కౌమార గర్భధారణ సమస్యతో పాటు పలాయన కేసుల నివారణ, బాలల హక్కులు, చట్టపరమైన రక్షణ చర్యలపై పాల్గొన్న వారికి విస్తృతంగా అవగాహన కల్పించారు. పిల్లలపై జరిగే వివిధ రకాల దుర్వినియోగాలను అరికట్టేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అందరూ సమన్వయంతో ముందుకు రావాలని అధికారులు సూచించారు. అలాగే బాలికల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా హాజరైన వారితో చైల్డ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలల భద్రతకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా బాలల రక్షణకు సంబంధించిన సందేశాన్ని ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం వరకు తీసుకెళ్లాలని అధికారులు పేర్కొన్నారు.పిల్లల భద్రతే సమాజ భవిష్యత్తు అని, బాలలపై జరుగుతున్నతప్పిదాలను వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేందర్, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండు రంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, ఎంపీడీఓ గిరిరాజు, డాక్టర్ రేవతి రెడ్డి, ఎస్సై మంజుల, ఏసీడీపీఓ హర్షవర్ధని, ఐడీసీఎస్ సూపర్వైజర్లు, మెప్మా సభ్యులు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాలల భద్రతకు సంబంధించి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

లేబర్ సెల్ నూతన కమిటీల ఏర్పాటు



చేవెళ్ల,ఏప్రిల్28(వుదయం)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని మంగళవారం ఎత్తుబారుపల్లిగ్రామంలోలేబర్ సెల్ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీల నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా తోల్కట్ట గ్రామానికి అధ్యక్షుడిగా వడ్ల రవీందర్ చారి, ఎత్తుబారుపల్లి గ్రామానికి అధ్యక్షుడిగా మేకగూడెం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు, లేబర్ సెల్ అధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షుడు సయ్యద్ వసీం హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, తోల్కట్ట మాజీ సర్పంచ్ బొల్లిగిద్ద సత్యనారాయణ, మొయినాబాద్ మండల లేబర్ సెల్ అధ్యక్షుడు కె. హరినాథ్ గౌడ్, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు ఎల్గని నరేందర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు ఉమ్మర్ ఖాన్, చనువల్లి కృష్ణ, మల్లని దాస్, బేగరి రమేష్, బుర్ర ప్రశాంత్, చాకలి అనిల్, మేకగూడెం శ్రీకాంత్, బేగరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గర్భధారణపై అవగాహన కార్యక్రమాలు


చైర్‌పర్సన్ సమత వెంకటరెడ్డి సూచనలు



చేవెళ్ల,ఏప్రిల్ 28(వుదయం)

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో మంగళవారం వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో "ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ" పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.చేవెళ్ల 1,2,3,4, ఊరెళ్ల 1,2, కేసారం, మల్లారెడ్డిగూడ, కందవాడ 1,2,3, మల్కాపూర్ 1,2, దామరగిద్ద, రామన్నగూడ, ఇబ్రహీంపల్లి,మొండివాగు తదితర ప్రాంతాల అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.స్థానిక కౌన్సిలర్లు, అంగన్వాడీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... టీనేజ్‌లో గర్భధారణ,ఎల్లోప్‌మెంట్ వంటి సమస్యలపై యువతకు స్పష్టమైన అవగాహన అవసరమని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావానికి లోనై తప్పుదోవ పట్టకూడదని, అమ్మాయిలు తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల వినియోగాన్ని పరిమితం చేయాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్,ఎస్ఐ శిరీష, ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవతి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గండిపేటలో చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన



గండిపేట, ఏప్రిల్ 28 (వుదయం)

గండిపేట్ మండలంలోని గండిపేట్ గ్రామంలో చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు గల 22 మంది కిశోర బాలికలు హాజరయ్యారు. బాలికల భద్రత, హక్కులు, రక్షణ అంశాలపై వారికి విస్తృతంగా అవగాహన కల్పిస్తూ సమాజంలో ఎదురయ్యే సమస్యలపై స్పష్టత ఇచ్చారు.

ఈ సందర్భంగా బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని, చిన్న వయసులో పెళ్లిళ్లు వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, సామాజిక దుష్పరిణామాలపై వివరించారు. అలాగే కౌమార దశలో గర్భధారణ వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంపై పడే ప్రభావాలు, పోషకాహార లోపం, వైద్య సమస్యలు వంటి అంశాలను వివరించారు. బాలికలు తమపై ఎలాంటి ఒత్తిడి వచ్చినా భయపడకుండా తల్లిదండ్రులు, అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అలాగే బాలికల అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) ప్రమాదం, మోసపూరిత హామీలు, ఉద్యోగాల పేరిట జరిగే మభ్యపెట్టే ప్రయత్నాలపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నీలావేని, ఏఎన్ఎం సుజాత, ఆశ వర్కర్ అనిత, అంగన్వాడి టీచర్ డి. విజయ రాణి, ఆర్. నిర్మల, కమిటీ చైర్మన్ సూర్యకళ, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం విశేషం.

ఎన్‌సీసీ ప్రమాద బాధిత కార్మికుల పరామర్శ

- **మంగళవారం ఆసుపత్రికి వచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే కాలే యాదయ్య**
- **బాధితులకు పూర్తి చికిత్స, పరిహారం అందేలా చర్యలు: మంత్రి, ఎమ్మెల్యే హామీ**

శంకర్‌పల్లి, ఏప్రిల్ 28 (వుదయం)



దోబీపేట్‌లోని ఎన్‌సీసీ కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికులు శంకర్‌పల్లి పట్టణంలోని లలిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కలిసి లలిత హాస్పిటల్‌కు చేరుకుని ప్రమాద బాధిత కార్మికులను పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని దగ్గరుండి పరిశీలించి, చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన అన్ని వైద్య పరీక్షలు, చికిత్సలు వెంటనే చేపట్టాలని మంత్రి, ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్యులకు సూచించారు. కార్మికుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని, చికిత్సలో ఎలాంటి లోపం లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా ఆసుపత్రి యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అలాగే ప్రమాదం ఎలా జరిగింది, ఎంతమంది కార్మికులు గాయపడ్డారు, ప్రస్తుతం వారి పరిస్థితి ఏమిటన్న వివరాలను ఆసుపత్రి సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి నివేదిక తీసుకుని, కంపెనీ యాజమాన్యం బాధితులకు అన్ని విధాలుగా సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఖర్చులు, ఇతర అవసరాలు కంపెనీ భరించేలా చూడాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రమాద బాధిత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి కార్మికుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన పరిహారం అందేలా కంపెనీ యాజమాన్యంతో చర్చిస్తామని వెల్లడించారు.

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కార్మికుల భద్రత విషయంలో పరిశ్రమలు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా పరిశ్రమల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కార్మికులకు నష్టపరిహారం త్వరగా అందేలా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

'లోకల్ బాడీ' లేట్

- **రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఆలస్యం**
- **జులై చివరి వరకు లేనట్లేనని అనుమానాలు**
- **జనగణన, ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో ఆలస్యం**

హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :



రాష్ట్రంలో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జులై నెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆశావహ అభ్యర్థులంతా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పని పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుతం రెండు నెలల పాటు జనగణన ప్రక్రియ నిర్వహించడంతోపాటు.. ఉద్యోగుల బదిలీలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో బిజీగా ఉండనున్నారు.దీంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలతోపాటు.. విద్యా సంవత్సరం మారనున్న నేపథ్యంలో జులై నెల చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అర్థం అవుతోంది. మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో జనగణన ప్రక్రియను చేపట్టనుండగా.. ఈ ప్రక్రియలోనే మొత్తం అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు తెలంగాణలో ఇంటింటి సర్వే నిర్వహించనుండటంతో జనగణన విధుల్లోనే అధికారులందరూ ఉండనున్నారు.

మరోవైపు..ఇప్పటికే మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం మే నెల అంతా కొనసాగనుంది. ఆ తర్వాత మళ్లీ జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. అయితే ఆ లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టం అవుతోంది. అదే సమయంలో జూన్ నెలలో రాష్ట్రంలో స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల పెంపు, స్కూళ్లను మరింత బాగు చేయడం వంటి కార్యక్రమాలపై రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇక ఉపాధ్యాయులు కూడా అడ్మిషన్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు.. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం జరిగింది. దీంతో ఆశావహుల్లో ఉత్సాహం పెరిగింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు కులగణన లేదా తాజా జనగణన లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ జనగణన ప్రక్రియ ముగియకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలా వద్దా అని రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో పడింది.

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్న వివరాల ప్రకారం.. జూలై నెల చివరి నాటికి రాష్ట్రంలో జనగణన సర్వేతో పాటు ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆ తర్వాత ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నెలల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే అప్పటి వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు కొనసాగనున్నాయి.

సిట్ విచారణతో ప్రయోజనం లేదు

యుగ తులసీ ఫౌండేషన్ చైర్మన్ శివకుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి)

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అధికారులు నిర్ధారించారని యుగ తులసీ ఫౌండేషన్ చైర్మన్ శివకుమార్ తెలిపారు.ఆ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానన్న ఆయన... కేంద్ర ఎన్నికల సంఘం తనకు 'రోలర్' గుర్తు కేటాయించిందని గుర్తుచేశారు.ఇదిసిట్ టీం కాదు..ఇది స్పెషల్ ఇంటెస్ట్ ఆన్ బీఆర్ఎస్‌లాగా ఉందని శివకుమార్ వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణను ఎదుర్కొన్న శివకుమార్ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. మంగళవారం విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని వివరించారు. అయితే ఆ విచారణతో పెద్దగా ప్రయోజనం లేదన్నారు. విచారణలో భాగంగా అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు, ఆయన టీమ్ శివకుమార్ ఫోన్ ట్యాప్ చేసినట్లుగా సిట్ అధికారులు తెలిపినట్లుగా పేర్కొన్నారు.విచారణ సందర్భంగా అధికారులు తనకు కొన్నికీలక ఆధారాలు చూపించారని,అయితే వారి వద్ద పూర్తిస్థాయి సమాచారం కూడా లేదని పేర్కొన్నారు. నిందితులు కీలక సమాచారాన్ని ధ్వంసం చేయడంతో అధికారుల వద్ద కేవలం 15 రోజులకు సంబంధించిన డేటా మాత్రమే అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. విచారణలో భాగంగా తన రాజకీయ సంబంధాలు, ఎవరెవరితో టచ్‌లో ఉన్నారనే అంశాలపై అధికారులు ఆరా తీసినట్లుగా ఆయన వివరించారు. అయితే, ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన నేరంలో సిట్ విచారణ కేవలం నామమాత్రంగానే సాగుతోందని,దీంతో ఒరిగేదేమీ లేదని శివకుమార్ చెప్పడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

కుటుంబ వివాదాల్లో కేసీఆర్

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :




మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం ప్రస్తుతం సొంత వివాదాలతో సతమతమవుతోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆ కుటుంబ సభ్యులు ప్రజల సమస్యల గురించి కాకుండా కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్‌ను ఆదరించిన ప్రజలు, ఇప్పుడు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్న ఆయన తెలంగాణలో బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు. మంగళవారం గాంధీ భవన్‌లో జరిగిన సేవదళ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, రాష్ట్రంలోని బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ఈ ఘనత అంతా సోనియా గాంధీకే దక్కుతుందని పునరుద్ఘాటించారు. "తెలంగాణ కోసం సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే.. కేసీఆర్ తన పాలనతో రాష్ట్రాన్ని 50 ఏళ్లు వెనక్కి నెట్టారు" అని మండిపడ్డారు. తెలంగాణ పునర్నిర్మాణం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు సేవదళ్ అప్రతిహతంగా తన సేవలను కొనసాగిస్తోందని కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిని సేవదళ్ ఎండగడుతుందని ఆయన పేర్కొన్నారు.మోడీ ప్రభుత్వం దేశంలోని స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థ



"బీజేపీకి బెంగాల్‌ను పాలించాలని లేదు. వారు దానిని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారు. మన మూలాల్లోని మన అస్తిత్వాన్ని మార్చాలని వారు కోరుకుంటున్నారు; బెంగాల్ ప్రత్యేకతకు, బెంగాల్ గర్వానికి, బెంగాల్ ఆత్మకు తావులేని వారి ఏకరీతి, ఏకశిలా రూపంతో మన గుర్తింపును భర్తీ చేయాలని చూస్తున్నారు. బెంగాల్‌ను బెంగాల్‌గా నిలబెట్టిన దానిని వారు మార్చాలనుకుంటున్నారు. మనం దానిని అనుమతించలేము. మనం దానిని అనుమతించబోము. బంగ్లా–వ్యతిరేక బీజేపీ మన అస్తిత్వాన్ని తుడిచిపెట్టడానికి అనుమతించవద్దు, నిలబడండి.

* మమతా బెనర్జీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి

వే'మన'పద్యం



మొదట ఆశబెట్టి తుదిలేదుపామ్మును
పరమ లోభులైన పాపులకును
ఉసురు తప్పకంటు నుండేలు దెబ్బగా
విశ్వదాభిరామ వినురవేమ.

సంపాదకీయం

లడఖ్ ప్రజల అసంతృప్తి తొలగుతుందా?

చైనా సరిహద్దుల్లో బిక్కు బిక్కుమంటూ బతికే లడఖ్ కు జమ్ము కశ్మీర్ నుంచి విడిపోయినప్పుడు కలిగిన సంతోషం లో వెయ్యో వంతైనా ఇప్పుడు మిగల లేదు. జమ్మూ -కశ్మీర్ లో తమ మాట వినిపించుకునే వాడే లేడని అసంతృప్తి చెందిన లడఖ్ ఇప్పుడు మాట పడిపోయిన స్థితిలో ఉంది, తమకు ప్రాతినిధ్యం వహించే అసెంబ్లీ గాని మంత్రివర్గం గాని లేకపోవడం లడఖ్ కు తీరని లోటు. లెఫ్టినెంట్ గవర్నర్ నిరంకుశత్వం కింద, దయదాక్షిణ్యాల మేరకు బతకడమే తమకు దక్కిన ఘనత అని లడఖ్ ప్రజలు దుఃఖిస్తున్నారు.గిరిజన ప్రాంతమైన లడఖ్ ను ఆరవ షెడ్యూల్ లో చేర్చి స్వయం ప్రతిపత్తి కల్పించాలనే డిమాండ్ పై గత ఏడాది సెప్టెంబర్ లో రాజధాని లే లో జరిగిన హింసాత్మక ఆందోళనను ప్రేరేపించాడనే కారణం మీద జైల్లో పెట్టిన సోనం వాంగ్చు విడుదల సందర్భంగా ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది.లడఖ్ హక్కుల కోసం శాంతియుత పోరాటం సాగిస్తానని ఆ సందర్భంగా వాంగ్ చుక్ ప్రకటించారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా మే 1న లడఖ్ వెళుతున్నారు. ఆయనతో నేరుగా మాట్లాడితే ప్రయోజనం ఉంటుందని అక్కడి ప్రజలు ఆశిస్తున్నారు.అయితే ఇక్కడొక ముఖ్యమైన విషయం ప్రస్తావించుకోవాలి. కేంద్రంలో బిజెపి నాయకత్వంలో గల ప్రస్తుత ఎన్ డి ఎ ప్రభుత్వం దేశంలో వికేంద్రీకృత పాలనకు, ఫెడరల్ నీతికి నిలువెత్తు గోతులు తవ్వుతున్న సంగతి కనిపిస్తూనే ఉన్నది. 2019 లో జమ్మూ కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని, దాని రాష్ట్ర హోదాను కూడా హరించిన కేంద్రం ఆ తర్వాత కొంతకాలానికి కేంద్ర పాలిత ప్రాంత హోదాను రద్దు చేసి తిరిగి రాష్ట్రంగా మారుస్తానని ప్రకటించింది. సుప్రీం కోర్టు కూడా దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . అయినా అది వాస్తవంలో జరగడం లేదు. దేశంలోని గాలి నీరు సహా సర్వం తమ పాదాక్రాంతం కావాలని కేంద్ర పాలకులు కోరుతున్నారు . సౌలభ్యం పేరు చెప్పి రాష్ట్రాల పన్ను వసూళ్ల హక్కును జి ఎస్ టి ద్వారా కేంద్రం హరించింది . ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం తన దయాదాక్షిణ్యాలను అనుసరించి, స్వపర పక్షపాతాలను బట్టి రాష్ట్రాలకు నిధులను విదిలిస్తున్నది. లడఖ్ లో 90 శాతానికి పైగా గిరిజనులే ఉన్నారు. అందుచేత రాజ్యాంగం 6వ షెడ్యూల్ లో దానిని చేర్చడం లో తప్పు లేదు. అలాగే శాసనసభతో కూడిన రాష్ట్ర హోదాను ప్రసాదించడం సమస్యకు సరైన ప్రజాస్వామిక చికిత్స అవుతుంది. అంతే గాని పాలన వికేంద్రీకరణ పేరిట అదనంగా అయిదు జిల్లాలను ఏర్పాటు చేసి లడఖ్ ప్రజలను బుజ్జగించదలిస్తే అది ఫలించక పోవొచ్చు.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

ఆర్ఎస్ఎస్ విలువలు దేశం కోసమేనా?

జనాలు వెర్రి వెంగళప్పలన్నది ఆర్ఎస్ఎస్(రష్ట్రీయ స్వయం సేవక్) మేధావుల ప్రగాఢవిశ్వాసం.కొన్ని సందర్భాల్లో కొందరి తీరు చూస్తే నిజమే అనిపించక పోదు. వాట్సాప్ యూనివర్సిటీని చూస్తే ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. అలవోకగా అందమైన మాటలతో అబద్దాలు, నీటి జాడలు కనిపించని ఎడారుల్లో కూడా మహాసముద్రాలు ఉన్నాయని చెప్పగలరు. ఎవరైనా నిలదీస్తే పురాతన కాలంలో ఉండేవని చెప్పాం అంటారు.పరస్పర విరుద్ధంగా మాట్లాడగల మాయల మరాఠీలు. '' ఆర్ఎస్ఎస్ విలువలను ప్రధాని మోడీ అనుపమానంగా ప్రచారం చేస్తారు, ఉత్తమ ప్రతినిధి '' ఇది 2026 ఏప్రిల్ చివరి వారంలో అమెరికా పర్యటనలో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే చెప్పినదానికి మీడియా పెట్టిన శీర్షిక. ఈ పెద్దమనిషి వాషింగ్టన్‌లోని హడ్సన్ ఇనిస్టిట్యూట్‌లో ప్రసంగాల్లో చెప్పిన అంశాలు, పిటిఐతో మాట్లాడినవి మీడియాలో వచ్చాయి. నాలుగు నెలలకు ముందు '' బిజెపి కళ్లద్దాలతో ఆర్ఎస్ఎస్‌ను చూడటం పెద్ద తప్పిదం '' 2025 డిసెంబరు చివరి వారంలో కొలకతాలో తమ సంస్థ శతవార్షికోత్సవాల ప్రసంగంలో ఆర్ఎస్ఎస్ అధిపతి మోహన్ భగవత్ చెప్పిన సుభాషితం.ఇద్దరూ ఆ సంస్థలో ఒకటి, రెండు స్థానాల్లో ఉన్ననేతలే. అయినా రెండు నాలుకలతో ఎందుకు మాట్లాడినట్లు ? జనాలకు రెండింటినీ పోల్చుకొని చూసే తీరిక, అవకాశం ఉండదని వారికి తెలుసు గనుక.మోడీ ప్రభుత్వ నిర్వాకాలను తమకు అంటగట్టవద్దని ఒక నోటితో, తమ విలువలను మోడీ గొప్పగా ప్రచారం చేస్తున్నారని, తమకు ప్రతీక అని మరోమాట. ఆర్ఎస్ఎస్ గురించి తెలిసినవారందరికీ అది ఎన్ని నాలుకలతో మాట్లాడుతుందో తెలుసు. ఆ సంస్థలో అమాయకంగా చేరుతున్నవారు, అది చెబుతున్న మాటలే పరమ సత్యాలని నమ్ముతున్నవారు దేశం కోసం- ధర్మం కోసం ఒకసారి ఆత్మపరిశోధన చేసుకోవాల్సి ఉంది.ఇద్దరు అగ్రనేతలు రెండు విధాలుగా మాట్లాడటాన్ని రాజకీయ పరిభాషలో చెప్పాలంటే మోడీ వ్యతిరేక-అనుకూల ముఠాలకు ప్రతిబింబం.వారూ మానవమాత్రులేగా మరి ! నరేంద్రమోడీ తీరుతెన్నులను వ్యతిరేకిస్తున్నారనే కక్షతో 2005లో సంజయ్ జోషి అనే ఆర్ఎస్ఎస్-బిజెపినేత సెక్స్ కుంభకోణంలో ఉన్నారంటూ వీడియోలు పంపిణీ చేయించిన చరిత్ర దాస్తే దాగేది కాదు. ఒక మహిళతో ఉన్న దృశ్యాలు నిజమే అయితే సంఘపరివార్ సంస్థనేతల బండారానికి, కాకుంటే వారు కూడా కుట్రలు, ప్రతికుట్రలకు అతీతులు కారనటానికి నిదర్శనం.ఆ ఉదంతం తరువాత 2005లో ప్రధాన కార్యదర్శిపదవికి రాజీనామా చేశారు. అయినా మోడీ కక్ష తీరలేదని చెబుతారు. 2012 జోషి గనుక పార్టీ జాతీయ కార్యవర్గంలో ఉంటే సమావేశాన్ని తాను బహిష్కరిస్తానని పార్టీ అధ్యక్షుడిగా ఉన్న నితిన్ గడ్కరీని బెదిరించారని, దాంతో జోషీ రాజీనామా చేశారు, ఆ వార్త వెలువడిన రెండు గంటల్లోనే తాను సమావేశానికి హాజరువుతున్నట్లు మోడీ ప్రకటించారని నాడు వార్తలు. ఒక నాడు బిజెపిలో కొన్ని రాష్ట్రాలలో చక్రం తిప్పిన జోషి(64) ఇప్పుడు నరేంద్రమోడీ దెబ్బకు విల విల్లాడుతూ ఎలాంటి పదవులు లేకుండా ఇంటి దగ్గరే పార్టీ కార్యకర్తలతో కాలక్షేపం చేస్తున్నారు.హోసబలే చెప్పినట్లు నరేంద్రమోడీ ఆర్ఎస్ఎస్ విలువలకు ప్రతీక అంటే ఎవరూ చేసేదేమీ లేదు !

ఈ వారంలో ఆర్ఎస్ఎస్ నేతల గురించి చెప్పుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. వాటన్నింటినీ ఒక పరామర్శలో వివరించటం సాధ్యం గాదు గనుక ఇద్దరు నేతల సుభాషితాలకే పరిమితం కావటం సముచితం. మేం మాట్లాడే భాషను, విలువలను తనదైన అనితర శైలిలో నరేంద్రమోడీ చెబుతారంటూ, మేము ఒక చెట్టునాటండి అంటే మోడీ అదే పదాలను ఉచ్చరించకపోవవచ్చు, తల్లిపేరుతో ఒక చెట్టు అంటారని హోసబలే ఉదహరించారు.అనేక ప్రభుత్వ పథకాలు ఆర్ఎస్ఎస్ చెప్పిన మాదిరే ఉన్నాయని కూడా చెప్పారు.ఇక ఆర్ఎస్ఎస్ విలువల గురించి చూద్దాం. సంఘ్ ప్రచారక్‌లలో ఒకరైన నరేంద్రమోడీ కట్టుకున్న భార్యను వదలివేయటం గురించి దాచారు. అబద్దం అంటే ఏమిటి, ఎలా ఉంటుంది అని అడిగేంత అమాయకులం అని కాషాయ దళాలు చెప్పుకుంటాయి. సినిమాల్లో, కథల్లో విలన్ తాను ఒంటరినని అమ్మాయిలను మోసం చేస్తాడు. మోడీ తనదైన శైలిలో తాను ఒంటరినని, అందువలన అవినీతికి పాల్పడాల్సిన అవసరం లేదంటూ ఎన్నికల సభల్లో చెప్పారు. నాలుగు అసెంబ్లీ ఎన్నిక అఫిడవిట్లలో భార్య గురించి నిజాలను దాచారు, కాంగ్రెస్ నేతలు మోడీ బండారం బయటపెట్టటంతో తరువాత రాయాల్సి వచ్చింది. ఆ తరువాత మరొక కత చెప్పారు. ఏమిటంటే మోడీకి తెలిసీ తెలియని వయస్సులోనే పెళ్లి చేశారని, వయస్సు వచ్చిన తరువాత దేశం కోసం-హిందూ ధర్మం కోసం భార్యను వదలివేశారని చెప్పారు.సనాతన ధర్మం ప్రకారం, ముఖ్యంగా దానికి కట్టుబడి ఉన్నామని, కాపాడలని ప్రవచించే వారు వివాహం ఎలా చేసుకున్నప్పటికీ భార్యను వదలివేయకూడదు. చిన్నతనంలో తెలియక పెళ్లి చేసుకున్నారనుకుందాం వయస్సు బుద్ధి వికసించిన తరువాత అయినా తిరిగి భార్యను చేరదీయాలా వద్దా ! అనేక మంది ప్రచారక్‌లు వయస్సు మీరిన తరువాత వివాహాలు చేసుకున్నారు.వారిని చూసి అయినా మోడీ తన భార్యను కాపురానికి తెచ్చుకోలేదు, కనీసం విడాకులు ఇచ్చి చట్టపరంగా తెగతెంపులు చేసుకోలేదు. ఇలాంటి వ్యక్తి ఆర్ఎస్ఎస్ విలువలకు ప్రతీక అని చెబుతున్నారు, అంటే ఆర్ఎస్ఎస్ విలువలు ఇలాగే ఉంటాయా అన్న ప్రశ్న ఎవరైనా అడిగితే .....!

సంఘ్ చెబుతున్నమాదిరే ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటున్నాయని హోసబలే తన భుజాన్ని తానే చరుచుకున్నారు.యుపిఏ పాలనా కాలంలో జాతీయ సామాజిక సహాయ పథకం(ఎన్ఎస్ఏపి) కేంద్రం ప్రారంభించింది.దీన్లో 60 ఏండ్లు పైబడిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మొత్తం మూడు కోట్ల మందికి పైగా పెన్షన్ ఇస్తున్నారు.నరేంద్రమోడీలో ఎంత మానవత్వం ఉట్టిపడుతున్నదంటే ఆయన అధికారానికి వచ్చినపుడు ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపు 10,547 రూపాయలు,తాజా కేటాయింపులు రు.9,652 కోట్లు. కేంద్ర బడ్జెట్‌లో 0.58శాతం నుంచి 0.2కు దిగజారింది. దేశంలో ఏడాదికేడాది వృద్ధుల సంఖ్య పెరుగుతున్నదని తెలుసు, వారికి నెలకు ఇచ్చే ముష్టి 200,300 రూపాయలు ఏమూలకు వస్తాయో ఆర్ఎస్ఎస్ పెద్దలు చెప్పాలి. ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు పెంచలేదు, ఈ పథకం కూడా తాము చెప్పినట్లే ఉందని వారు చంకలు కొట్టుకుంటున్నారా ? తమ మార్గదర్శకంలో నడుస్తున్న బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎంతెంత పెన్షన్లు ఇస్తున్నారో, అవి సరిపోతున్నాయో లేదో ఎప్పుడైనా వృద్ధుల దగ్గరకు వెళ్లి ఆర్ఎస్ఎస్ '' స్వచ్ఛంద సేవకులు '' యోగక్షేమాలు విచారించారా ? విచారించిన తరువాత కూడా ఈ మొత్తాలను పెంచాలని కేంద్రానికి సూచించాలని వారికి తట్టలేదా ?మార్గదర్శక్ మండల్ పేరుతో అద్వానీ, మురళీమనోహర జోషి వంటి వారిని ఒక దగ్గర పెట్టారు, వారు కూడా వృద్ధాప్య పెన్షన్ పెంచాలని మోడీకి సలహా ఇవ్వలేక పోయారు. ఇదే కాలంలో కార్పొరేట్లకు ఇచ్చిన సబ్సిడీలు ఏ విధంగా పెరిగాయో మానవత్వ ముఖాలు ఉన్నట్లు చెప్పుకుంటున్న వారికి తెలియదా ! వివిధ రాష్ట్రాలు దయాదాక్షిణ్యాలతో తమ బడ్జెట్ల నుంచి అదనపు మొత్తాలను పెన్షన్లు ఇస్తున్నాయి. ఆంధప్రదేశ్‌లో నాలుగువేలు, తెలంగాణాలో రెండువేలు ఇస్తున్నారు.నెలకు రెండు వందలు, మూడు వందలు ముష్టిమాదిరి వేస్తున్న నరేంద్రమోడీ తమ బాటలో నడుస్తున్నారని చెప్పుకుంటున్న మాటలు, నేటి ఆధునిక కాలంలో మరింత ప్రముఖ్యతను సంతరించుకున్నాయి.మనం సాధారణంగా దేశభక్తి అనగానే భావోద్వేగానికి లోనవుతాం.



ఆర్ఎస్ఎస్ గురించి జనాలు ఆలోచించుకోవాలి.మోడీకి కుటుంబం లేదు, తల్లిని ఆయన సోదరులే చూసుకుంటున్నారని విన్నాం. అటువంటి వారికి వృద్ధులు, ఒంటరి మహిళల జీవితాలు ఎలా ఉంటాయో ఎలా తెలుస్తాయి ! ఆయనకు తెలియదు, ఆర్ఎస్ఎస్ వారు చెప్పరు !!

మహిళా రిజర్వేషన్ గురించి నరేంద్రమోడీ నాయకత్వం ఆడిన గొప్ప నాటకం తమ రచనే అని ఆర్ఎస్ఎస్ చెప్పుకుంటుందా ?వాజ్‌పాయి పాలనా కాలంలో అంతకు ముందు లోక్‌సభలో ప్రవేశపెట్టటం విఫలమైన చరిత్ర అందరికీ తెలిసిందే. 2014 నుంచి 2023వరకు మోడీ దాన్ని పట్టించుకోలేదు, ఆర్ఎస్ఎస్ గుర్తు చేయలేదంటే వారికి తెలియకనా, కానే కాదు, 2024 ఎన్నికల్లో మహిళల రిజర్వేషన్ అంశాన్ని ముందుకు తెచ్చి ఓట్లు దండుకొనేందుకు రూపొందించిన పెద్ద పథకం. తదుపరి జనాభా లెక్కల తరువాతనే అది అమల్లోకి వస్తుందనే షరతును దానికి తగిలించారు. అప్పటికి జనాభా లెక్కలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు,గతంలో విధించిన నియోజకవర్గాల పునర్‌వ్యవస్థకరణ అంశం గడువు 2026లో ముగుస్తుందనీ తెలుసు. కానీ మూడు సంవత్సరాల ముందే దాన్ని చేపట్టారంటే మరుసటి ఏడాది జరిగే ఎన్నికల కోసమే.ఈ అంశాన్ని మరోసారి 2029 ఎన్నికలకు వినియోగించుకోవాలనే మరో ఎత్తుగడకు తెర తీశారు.మహిళల పేరుతో తమకు అనుకూలంగా ఉండేట్లు ఉత్తరాదిలో సీట్లు పెంచాలని చూశారు. అయితే రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లేదనీ తెలుసు. మోడీ అత్యంత ప్రజాస్వామికవాది అని చెబుతున్న ఆర్ఎస్ఎస్ నేతలు అవసరమైన మెజారిటీ లేదని తెలిసి కూడా ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకొని ముందుగా చర్చించాలనే సలహా మోడికి ఇవ్వలేదా ? లేక ప్రతిపక్షాలను బ్లాక్‌మెయిల్ చేయాలనే దుష్టఆలోచన ఎవరి బుర్రలో పుట్టినట్లు ?కనీసం మోడీ ప్రభుత్వాన్ని నిలబెడుతున్న తెలుగుదేశం పార్టీకి కూడా రాజ్యాంగ సవరణ బిల్లులో ఏముందో చెప్పలేదు. అడుగడుగునా మహిళలను వంచించే ఎత్తుగడ, బుల్డోజ్ చేసే దుష్ట ఆలోచన తప్ప మరొకటి దీన్లో లేదు. ఇవన్నీ ఇలాంటి అతితెలివి ప్రదర్శన చేసిన వారి విలువలు, వలువలకు మచ్చుకు మాత్రమే.

బిజెపి-ఆర్ఎస్ఎస్ వేరు కాదు. అదే సంస్థచెందిన నాధూరామ్ గాడ్సే మహాత్మాగాంధీని హత్య చేసిన పుడు ఆ సంస్థ మీద నిషేధం విధించారు. దాంతో తాము ఒక సాంస్కృతిక సంస్థగా ఉంటామంటూ కేంద్రానికి లేఖ రాసి నాటి నెహ్రూ ప్రభుత్వంలో ఉన్న తమ అనుకూలురను రంగంలోకి దించి నిషేధాన్ని ఎత్తివేయించుకున్నారు. రాజకీయాలు చేసేందుకు 1951లో భారతీయ జనసంఘం అనే పేరుతో రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు.అత్యవసర పరిస్థితి తరువాత 1977లో దాన్ని రద్దు చేసి జనతా పార్టీలో చేరారు.ఆ ప్రయోగం వికటించింది. పార్టీలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్‌లో సభ్యులుగా ఉండకూడదనే అంశం వచ్చినపుడు కావాలంటే మేం విడిపోతాం తప్ప సంబంధాలు వదులుకొనేది లేదంటూ 1980లో బిజెపిని ఏర్పాటు చేశారు. దాని గురించి హోసబలే ఏం చెప్పారంటే '' వారు ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలను కొనసాగించాలని నిర్ణయించారు.అదే జనతా పార్టీ నుంచి విడివడి మరొక రాజకీయ పార్టీ ఏర్పాటుకు ముఖ్యకారణం. ఆ విదంగా ఉన్న బొడ్డుతాడు బంధాన్ని విచ్ఛిన్నం చేయలేరు.'' అయినా రెండూ వేర్వేరు సంస్థలని జనాన్ని నమ్మించేందుకు బుకాయిస్తారు. హిందూ గుర్తింపు నాగరికతపరమైనది తప్ప మతం పరమైంది కాదు అని అమెరికన్లను నమ్మించేందుకు హోసబలే ప్రయత్నించారు.తాము హిందువుల ఐక్యత,ఉద్ధరణ కోసం పనిచేస్తున్నామని మరోవైపు చెబుతారు. భారతీయులనే మాట వారి నోట రాదు.ఈ దేశంలో కోట్లాది మంది ఇతర మతాలవారు ఉన్నారు. నిజంగా భారతీయుల కోసం పని చేసే వారు అన్ని మతాల పండుగలు, ఉత్సవాలను జరుపుతారు, లేదా కమ్యూనిస్టుల మాదిరి ఏ మతాన్ని ప్రత్యేకించి భుజానవేసుకోకుండా దూరంగా ఉంటారు.మరి ఆర్ఎస్ఎస్ దానికి భిన్నంగా కేవలం హిందూమత సభలు, పండగల్లోనే మునిగితేలుతుంది. ఇలాంటి సంస్థ భారతీయ సమాజాన్ని ఐక్యంగా ఎలా ఉంచుతుంది ? మేకతోలు కప్పుకున్నంత మాత్రాన పులిచారలు కనిపించకపోవచ్చు తప్ప మానిపోవు. ఈ గడ్డమీద భారతీయ సంస్కృతి తప్ప హిందూమతానికి మూలమైన వివక్ష, దుర్మార్గపూరిత మైన మనుసంస్కృతికి స్థానం ఉండదు.

ఆర్ఎస్ఎస్‌లో ఉన్నవారందరూ నరేంద్రమోడీ వ్యవహారశైలితో ఏకీభవించటం లేదు గానీ విధిలేక అన్నివిధాలుగా మద్దతు ఇస్తారు.ఇప్పటికే దేశంలోని అన్ని రంగాలను ఆక్రమించాం, మంచితరుణం మించిపోతే రాదు అంటూ హిందూ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలనే ఉన్మాదం బాగా తలకెక్కిన వారికి ఈ విషయంలో మోడీ తీరు నచ్చటం లేదు. ఆ పెద్దమనిషికి కార్పొరేట్ల సేవే ముఖ్యం,వారు లేకపోతే తనకు పదవి లేదని తెలుసు. మన కార్పొరేట్లు తమ లాభాల కోసం మతంతో సహా దేన్నయినా వినియోగించుకుంటారు, అయితే మతాన్ని పూర్తిగా రంగంలోకి దించి మతరాజ్యంగా మారితే నష్టమని వారికి తెలుసు. గనుక ఆర్ఎస్ఎస్ అజెండాను పూర్తిగా అమలు జరిపేందుకు వారు సిద్ధం కాదు. మరోవైపు సంఘపరివార్ పరిస్థితి ఏమిటి ? మోడీ లేకపోతే అధికారం లేదు, అది లేకపోతే తన అజెండాను ముందుకు తీసుకుపోలేదు. మోడీ ఆర్ఎస్ఎస్ అజండాకే లేదా దాని అదుపు ఆజ్ఞలకంటే అంతర్జాతీయంగా డోనాల్డ్ ట్రంప్ చెప్పినట్లు, జాతీయంగా కార్పొరేట్ అజండాను తలకెత్తుకున్నారు.ఈ పక్రియలో కొన్ని అంశాలను ఆర్ఎస్ఎస్ బహిరంగంగా సమర్థించలేదు, విబేధించనూలేదు. చెప్పరాని చోట తగిలిన దెబ్బ గురించి చెప్పుకోలేనట్లుగా దాని పరిస్థితి ఉంది. కార్పొరేట్లను కాదంటే దాని పని ఖాళీ. మిత్ర వైరుధ్యం ఉంది. దానికి తోడు తనది సాధారణ మానవజన్మ కాదని, దైవ నిర్ణయం మేరకు అవని మీద అవతరించానని మోడీ బాబా చెప్పుకున్న సంగతి తెలిసిందే. అందుకే కడుపులో లేకున్నా కావలింతలను ప్రదర్శిస్తారు.ముందే చెప్పుకున్నట్లు ఇద్దరు సంఘ్ జాతీయ నేతలు భిన్నంగా మాట్లాడారు.బిజెపికి జన్మ నిచ్చిన సంస్థదే ఆధిపత్యం అని దాని నేతలు భావిస్తుంటే తమ రాజకీయాలతోనే బిజెపి అధికారానికి వచ్చింది, దాంతోనే ఆర్ఎస్ఎస్ బలపడింది తప్ప మీ గొప్పేమీ లేదని మోడీ, షా భావిస్తున్నారు.ఇరు పక్షాలకూ అహం సమస్య ఉంది.మోడీ చర్యలు నష్ట దాయకమని భావించినపుడు పరోక్షంగా వాటితో తమకేమీ సంబంధం లేదని సంఘనేతలు చెప్పటం దైవాంశ సంభూతునికి సహజంగానే రుచించవు.తమది స్వతంత్ర సాంస్కృతిక సంస్థ అని మోహన్‌భగవత్ చెబితే అదే కుదురుకు చెందిన నరేంద్రమోడీ కాదు ప్రపంచంలో అతి పెద్ద ప్రభుత్వేతర సంస్థ(ఎన్‌జిఓ) అని ఎర్రకోట ప్రసంగంలో చెప్పారు. భగవత్ హిందూత్వకు ప్రతీక అయితే మోడీని కొందరు హిందూ హృదయ సామ్రాట్ అని కీర్తిస్తున్నారు. రాముడు-హనుమంతుడి మాదిరి ఉండాలి తప్ప ఒకే గద్దెమీద ఇద్దరు దేవుళ్లకు అవకాశం ఉండదు. సమాజంలోని అన్ని అవలక్షణాలూ సంఘ్ సభ్యులకూ ఉంటాయి, వారేమీ అతీతులు కాదు.బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన జెపి నడ్డా 2024 మే నెలలో ఒక సందర్భంగా మాట్లాడుతూ అతల్ బిహారీ వాజ్‌పాయి కాలం నాటికీ ఇప్పటికీ ఆర్ఎస్ఎస్ ఉనికిలో మార్పు వచ్చిందన్నారు. ప్రారంభంలో మాకు అంత సామర్థ్యం లేదు,చిన్న పార్టీ, ఆర్ఎస్ఎస్ అవసరం ఉండేది.నేడు మేం పెరిగాం,సామర్థ్యం కలిగి ఉన్నాం.బిజెపి తనంతట తానే పని చేయగలదు, అదీ తేడా, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతపరమైన రంగం, దాని పని అది చేస్తుంది అన్నారు. తాము కేవలం ఒక ఆర్ఎస్ఎస్ విభాగం కాదు అని చెప్పటమే ఇది.ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విషయాలున్నాయి, మరోమారు చర్చిద్దాం !



ఎం కోటేశ్వరరావు
8331013288

మట్టిని కాదు మనిషిని ప్రేమిద్దాం!

దేశమంటే కేవలం భౌగోళిక సరిహద్దులు కలిగిన మట్టి' మాత్రమేనా? కాదు. ఆ మట్టిపై నివసించే మనుషులు, వారి ఆశలు, ఆశయాలు, వారి జీవన ప్రమాణాలు ఇవే దేశానికి అసలైన నిర్వచనం.మనిషిని విస్మరించి చేసే ఏ దేశభక్తి ప్రదర్శన అయినా అర్థరహితం. ఒక పక్క మనం డిజిటల్ ఇండియా అని గర్వపడుతున్నా, మరోపక్క ఆకలి చావులు, అవిద్య, అంటరానితనం వంటి సమస్యలు మనల్ని వెక్కిరిస్తూనే ఉన్నాయి. దేశం ఆర్థికంగా ఎదిగినా, సామాజికంగా మనిషి వెనకబడి ఉంటే అది నిజమైన అభివృద్ధి అనిపించుకోదు. అందుకే గురజాడ "మనుషుల" క్షేమమే దేశ క్షేమమని నొక్కి చెప్పారు.



మార్గదర్శి. ముఖ్యంగా "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్" అనే చరణం కేవలం ఒక కవితా భాగం మాత్రమే కాదు, అది ఒక జాతి ఆత్మగౌరవ ప్రకటన, ఒక సామాజిక విప్లవ సందేశం. సుమారు నూట యాభై ఏళ్ల క్రితం ఆయన పలికిన ఈ మాటలు, నేటి ఆధునిక కాలంలో మరింత ప్రముఖ్యతను సంతరించుకున్నాయి.మనం సాధారణంగా దేశభక్తి అనగానే భావోద్వేగానికి లోనవుతాం. జెండాను గౌరవించడం, సరిహద్దుల గురించి చర్చించడం, దేశ చిత్రపటం చూసి మురిసిపోవడం వరకు మన భక్తి పరిమితమవుతోంది. కానీ గురజాడ దార్శనికత ఇక్కడే మనల్ని ప్రశ్నిస్తుంది. దేశమంటే కేవలం భౌగోళిక సరిహద్దులు కలిగిన మట్టి' మాత్రమేనా? కాదు. ఆ మట్టిపై నివసించే మనుషులు, వారి ఆశలు, ఆశయాలు, వారి జీవన ప్రమాణాలు ఇవే దేశానికి అసలైన నిర్వచనం.మనిషిని విస్మరించి చేసే ఏ దేశభక్తి ప్రదర్శన అయినా అర్థరహితం. ఒక పక్క మనం డిజిటల్ ఇండియా అని గర్వపడుతున్నా, మరోపక్క ఆకలి చావులు, అవిద్య, అంటరానితనం వంటి సమస్యలు మనల్ని వెక్కిరిస్తూనే ఉన్నాయి. దేశం ఆర్థికంగా ఎదిగినా, సామాజికంగా మనిషి వెనకబడి ఉంటే అది నిజమైన అభివృద్ధి అనిపించుకోదు. అందుకే గురజాడ "మనుషుల" క్షేమమే దేశ క్షేమమని నొక్కి చెప్పారు.అసలైన దేశభక్తి ఎక్కడ ఉంటుంది? సరిహద్దుల్లో కాపలా కాసే సైనికుడిలో ఎంత దేశభక్తి ఉంటుందో, పొలంలో చెమట చిందించే రైతులో, తరగతి గదిలో భావి పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుడిలో, రోగుల ప్రాణాలు కాపాడే వైద్యుడిలో కూడా అంతే దేశభక్తి ఉంటుంది. ఇతరులకు మేలు చేసే ప్రతి పని ఒక దేశ సేవయే."స్వార్థమును కొంత విడిచిపెట్టి, పొరుగువాని కొరకు తోడుపడవోయ్"అని గురజాడ బోధించారు. సమాజంలో ఒక వ్యక్తి కష్టాల్లో ఉన్నప్పుడు అతనికి అండగా నిలబడటమే దైవ సేవగా భావించాలి. స్వామి వివేకానందుడు చెప్పిన 'దరిద్ర నారాయణ సేవ', గాంధీజీ ఆశించిన 'అంత్యోదయ' (చివరి వ్యక్తి అభివృద్ధి) భావనలు గురజాడ మాటల్లో ముందే ప్రతిబింబించాయి. మనిషిని ప్రేమించలేని వాడు దేశాన్ని ప్రేమించలేడు అనేది నిర్వివాదాంశం.నేటి ప్రపంచం సాంకేతికతతో నిండిపోయింది. అరచేతిలో వైకుంఠం కనిపిస్తోంది కానీ, పక్కన ఉన్న మనిషి కష్టం కనిపించడం లేదు. సోషల్ మీడియాలో దేశం కోసం పోస్టులు పెట్టే యువత, రోడ్డు పక్కన ఆపదలో ఉన్న మనిషిని చూసి కూడా చలించని స్థితిలో ఉంది. కులం, మతం, ప్రాంతం అనే గోడలు మనిషిని మనిషి నుండి వేరు చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకం మనకు గొప్ప పాఠం నేర్పుతుంది. అందులోని పాత్రలు లుబ్ధావధాన్లు లాంటి పిసినారి తనం, గిరీశం లాంటి ప్రగల్భాలు పలికే మోసం, మధురవాణి లాంటి లోతైన వ్యక్తిత్వం నేటికీ మన మధ్యే తిరుగుతున్నాయి. వ్యవస్థలో పేరుకుపోయిన కుళ్లును కడిగివేయాలంటే, మళ్ళీ ఆ గురజాడ మార్కు మానవత్వం కావాలి. విద్వేషాలను వీడి, మనుషుల మధ్య ఉన్న విభజన గీతలను చెరిపివేసి, ఒకరినొకరు గౌరవించుకోవడమే నేటి అవసరం.చాలామంది దేశం మారడం లేదని ఫిర్యాదు చేస్తుంటారు. కానీ దేశం మారాలంటే ముందు పౌరుల ఆలోచనా దృక్పథం మారాలి. చుట్టూ జరుగుతున్న అన్యాయాలను చూసి మౌనం గా ఉండటం కూడా దేశద్రోహమే.విద్యావంతుల బాధ్యత జ్ఞానం కేవలం ఉద్యోగం కోసమే కాదు,



జాతీయం-అంతర్జాతీయం



పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవు : కేంద్రం

- ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన లేదని కేంద్రం వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రజలకు ప్రభుత్వం భరోసా
- దేశంలో ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని స్పష్టీకరణ
- అత్యవసర రంగాలకు ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని హామీ
- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెట్రోలియం శాఖ సూచన



ఏప్రిల్ 28 (వుదయం) :

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యం లో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయనే ఆం దోళనలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ప్ర స్తుతానికి పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను పెంచే ప్రతిపాదన ఏదీ లేదని మంగళవారం స్పష్టం చేసింది. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికా వాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది.

ఈ విషయంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మా ర్కెట్లలో పరిణామాలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని తెలిపారు. "దేశంలో ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ సరిపడా పరిమాణంలో అందు బాటులో ఉన్నాయి. ధరలు పెరగలేదు. కాబట్టి ఎవరూ ఆందోళన చెందవద్దు," అని ఆమె విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ముడి చమురు, ఎల్పీజీ, పీఎన్‌జీ దిగుమతులపై ప్రభావం పడిన మాట వాస్తవమేనని, అయితే సరఫరాలో అంతరాయాలు కలగకుండా చర్యలు తీసుకున్నామని శర్మ వివరించారు. గృహ వినియోగదారులకు, రవాణాకు ఉప యోగించే సీఎన్‌జీకి 100 శాతం సరఫరాను నిర్ధారించినట్లు తెలిపారు. వాణిజ్య ఎల్పీజీ సర ఫరాపై పాక్షిక ప్రభావం పడినా, ప్రస్తుతం 70 శాతానికి పునరుద్ధరించామని, ఆసుపత్రులు, విద్యా సంస్థల వంటి కీలక రంగాలకు ప్రాధా న్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

వలస కార్మికులు ఎక్కువగా ఉపయోగించే 5 కిలోల ఎల్పీజీ సిలిండర్ల సరఫరాను దాదాపు రెట్టింపు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఫార్మా, స్టీల్, వ్యవసాయం వంటి కీలక పరిశ్రమలకు ఇంధన కొరత రాకుండా చూస్తున్నామని ప్రభు త్వం హామీ ఇచ్చింది.

రాజ్‌ఘాట్ వద్ద కేజ్రీవాల్, సిసోడియా
'సత్యాగ్రహ' నిరసన



న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (వుదయం) :

ఎక్సైజ్ పాలసీ కేసులో కోర్టు విచార ణను బహిష్కరించాలని నిర్ణయించు కున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, సీనియర్ నాయకుడు మనీష్ సిసోడియా మంగ ళవారం రాజ్ ఘాట్‌ను సందర్శిం చారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో తాము వ్యక్తిగతంగా హా జరుకాబోమని, అలాగే తమ తరపున న్యాయవాదులను కూడా నియమించు కోబోమని ఇద్దరు నాయకులు ప్రకటిం చిన ఒక రోజు తర్వాత వారు రాజ్‌ఘా ట్‌కు వెళ్లారు.

బాపు చూపిన మార్గంలో, సత్యాగ్రహ స్ఫూర్తితో, నేను ఇప్పుడు ఒక నిర్ణయం తీసుకున్నాను. అదేమిటంటే, ఈ కేసు విషయంలో న్యాయమూర్తి స్వర్ణకాంత కోర్టులో నేను స్వయంగా హాజరుకా ను, అలాగే నా తరపున ఏ న్యాయవా ది కూడా ప్రాతినిధ్యం వహించరు అంటూ కేజ్రీవాల్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. అవసరమై తే సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో సహా, తర్వాతి దశలో న్యాయపరమైన పరిష్కారాలను కోరే హక్కును తాను తన వద్దే ఉంచుకుంటానని ఆయన పేర్కొన్నారు.

కేజ్రీవాల్ వైఖరినే ప్రతిధ్వనించిన సిసోడియా

ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయ ప్రక్రియపై తమకు నమ్మకం లేదంటూ, జస్టిస్ స్వ ర్ణకాంతకు రాసిన లేఖలో సిసోడియా కూడా ఇదే విధమైన వైఖరిని వెల్ల డించారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ఆయనకూడా, తన తరపున కూడా ఏ న్యాయవాది హాజరుకారు. మీ పిల్లల భవిష్యత్తు తుషార్ మెహతా గారి చేతుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో, మీ నుండి నేను న్యాయాన్ని ఆశించడం లేదు. సత్యాగ్రహం తప్ప నాకు మరో మార్గం లేదంటూ లేఖలో పేర్కొన్నారు. కేజ్రీవాల్ తన నిర్ణయానికి రెండు ప్రధాన కారణాలను పేర్కొన్నారు, వాటిలో ఆరోపిత సైద్ధాంతిక పక్షపాతం, ప్రయో జన వైరుధ్యం ఉన్నాయి.

నిష్పక్షపాతతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి పరిస్థితిలో ఆమె ముందు నాకు న్యాయం లభిస్తుందా? అని ఆయన అన్నారు. ప్రయోజన వైరుధ్యం అంశంపై కేజ్రీవాల్ మాట్లాడు తూ, కోర్టులో కేంద్ర ప్రభుత్వ సీబీఐ నాకు వ్యతిరేకంగా ఉంది, జస్టిస్ స్వర్ణకాంత ఇద్దరు పిల్లలూ కేంద్ర ప్రభుత్వంలోనే పనిచేస్తున్నారు అని అన్నారు. మహాత్మా గాంధీ అహింసాయుత ప్రతిఘటనతో ప్రేరణ పొందిన ఒక సూత్రబద్ధమైన వైఖరిగా తమ సత్యాగ్రహాన్ని ఆప్ నా యకత్వం తమ నిర్ణయాన్ని అభివర్ణి స్తుందగా, కొనసాగుతున్న ఈ న్యాయ పోరాటంలో ఈ పరిణామం ఒక అసా ధారణమైన అడుగుగా నిలుస్తుంది.

నువ్వు 'సింగం' అయితే.. నేను 'పుష్ప'
ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌కు టీఎంసీ నేత కౌంటర్



వుదయం డెస్క్:

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ క్రమంలో దక్షిణ 24 పరగణాలు జిల్లాలోని ఫాల్టా నియోజకవర్గంలో కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నేతలను, కార్యకర్తలను పోలింగ్ విధుల్లో ఉన్న ఓ ఐపీఎస్ అధికారి బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ నేతలు నిరసన చేపట్టారు. ఈ సం దర్భంగా టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ కీలక వ్యాఖ్య లు చేశారు. ఐపీఎస్ అధికారి 'సింగం' అయితే.. తాను 'పుష్ప' అని కౌంటర్ ఇచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఐపీఎస్ అజయ్ పాల్ శర్మ 2011 బ్యాచ్ అధికారి. ఆయనకు ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా పేరుంది. స్థా నికంగా ఆయన్ను పోలీస్ సింగంగా పిలుస్తుంటారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీ నియమించిన 95 మంది ప్రత్యేక పరిశీలకుల్లో ఈయన ఒకరు. దక్షిణ 24 పరగణాలు జిల్లాలో ప్రస్తు తం విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక ఓటర్ల నుంచి కొందరు ఓటరు కార్డులు సేకరిస్తున్నా రని, ఓటర్లను బెదిరిస్తున్నారని ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యటించిన ఐపీఎస్ అజయ్ శర్మ.. ఎవరైనా ఓటర్లను బెదిరిస్తే చర్యలు తప్పవని హె చ్చరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈ పరిణామాలపై స్థానిక టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ స్పందిస్తూ.. ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. ఇటీవల ఓ అర్ధరాత్రి సమయంలో ఐపీఎస్ అధికారి తన ఇంటికి వచ్చి హె చ్చరికలు చేశారని అన్నారు. ఒకవేళ ఆయన సింగం (ఐపీఎస్ అజయ్ పాల్ శర్మ) అయితే, తాను పుష్ప అంటూ సినిమా డైలాగ్‌లను విసిరారు. బలగాలను వెంటపెట్టుకొని వచ్చి తన మద్దతుదారులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

ఎయిమ్స్‌ను 5 సార్లు సందర్శించిన
26/11 కుట్రదారుడు తహవ్వూర్ రాణా
వచ్చే వారం జరగనున్న వైద్య చికిత్స



న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (వుదయం) :

26/11 ముంబై ఉగ్రదాడుల్లో తన పాత్రకు సంబంధించి, గత ఏప్రిల్‌లో అమెరికా అప్పగించిన తహవ్వూర్ రాణా, గత నెల రోజుల్లో వైద్య చికిత్స నిమిత్తం ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)ను ఐదుసార్లు సంద ర్శించినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. పలు దఫాల వైద్య పరీక్షలు, నిర్ధారణ పరీక్షల అనంతరం, ఆయన ఒక వైద్య ప్రక్రియకు లోనవ్వాల్సి ఉందని ఆ ఎక్స్‌ప్రెస్ నివేదిక పేర్కొంది.

ఆ నివేదిక ఏం చెబుతోంది?

ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిశీలించిన రి కార్డుల ప్రకారం, రాణా ఆ వైద్య సంస్థను మొదటిసారిగా మార్చి 31న సందర్శించా రు. ఆ తర్వాత ఏప్రిల్ 6, ఏప్రిల్ 7, ఏప్రిల్ 20, ఏప్రిల్ 21 తేదీల్లో మరో నాలుగు సార్లు అక్కడికి వెళ్లారు.

ఆయన తన ఆరోగ్య పరీక్షల నిమిత్తం అవుట్‌పేషెంట్ విభాగం (ఓపిడి)కి వచ్చినప్పుడు, ఎన్ఎవితో సమన్వయం చేసుకుంటూ దక్షిణ జిల్లా పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తారు. తీహార్ ఖైదీలను కోర్టులకు లేదా ఆసుపత్రులకు తరలించే బాధ్యత ఎన్ఎవిదే అని ఒక అధికారి ఆ పత్రికతో చెప్పినట్లు పేర్కొంది. ప్రతిసారీ, భారీ పోలీసు బందోబస్తు నడుమ రాణాను కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ విభాగాలకు, శస్త్రచికిత్స వార్డుకు తరలించేవారు. పరీక్షలు నిర్వహించిన కొన్ని గంటల తర్వాత, అదే రోజు అతన్ని డిశ్చా ర్జ్ చేసేవారు. ఇప్పుడు, పలు వైద్య పరీక్ష లు, తనిఖీలు నిర్వహించిన అనంతరం, మే 4వ తేదీన ఒక వైద్య ప్రక్రియ కోసం అతనికి ఒక తేదీ లభించింది. అతని ఆరోగ్య పరిస్థితికి సంబంధించి ఢిల్లీ కోర్టు నుండి అనుమతి పొందిన తర్వాతే ఈ మొత్తం వైద్య పరీక్ష ప్రక్రియ నిర్వహించా రని అని ఆ నివేదికలోపేర్కొన్నారు.

తహవ్వూర్ రాణా ఎవరు?

అధికార వర్గాల సమాచారం ప్రకారం, రాణా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు వయసు సంబంధిత గుండె జబ్బులు అధిక రక్తపోటు వల్ల తలెత్తాయ ని ఆ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం 65 ఏళ్ల రాణా, ఢిల్లీలోని తీహార్ జైలు సముదా యంలో, అత్యంత ప్రమాదకరమైన ఖైదీల కోసం కేటాయించిన ప్రత్యేక వార్డులో (జైలు 2) నిర్బంధంలో ఉన్నాడు. అంతే కాకుండా, జైలు ఆవరణలోని ఇతర విభా గాలతో పోలిస్తే, రాణాను ఉంచిన బ్లాక్‌లో రద్దీ తక్కువగా ఉందని సమాచారం.

26/11 లష్కర్ఎతయ్యబా గూఢచారి డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి అత్యంత సన్నిహా తుడైన రాణాను, అమెరికా నుండి అప్ప గింత (ఎక్స్‌ట్రాడిషన్) ద్వారా ఏప్రిల్ 10, 2025న భారతదేశానికి తీసుకువచ్చారు. ముంబైలో జరిగిన 26/11 దాడుల కోసం హెడ్లీ నిర్వహించిన గూఢచర్యానికి సహ కరించాడని, అలాగే ఈ ఉగ్రవాద కార్యక లాపంలో పాల్గొన్న ఉగ్రవాదులకు కీలక మైన లాజిస్టికల్ మద్దతును అందించడం ద్వారా ఆ కుట్రలో భాగస్వామ్యం వహిం చాడని అతనిపై ఆరోపణలు ఉన్నాయి.

ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు: రాజ్‌నాథ్ సింగ్



ఏప్రిల్ 28 (వుదయం) :

ఉగ్రవాదంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదుల కు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగ్గ పరిణామాలు ఎదు ర్కోక తప్పదన్నారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈసందర్భంగా గతేడాది జమ్ముక శ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తా వించారు. ఈ ఘటన యావత్ మా నవాళిని కుదిపేసిందన్నారు. దీని అనంతరం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి.. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపిం చిందన్నారు. ఉగ్రవాదమే ప్రపంచా నికి ప్రధాన ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. ఈసం దర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తా వించకుండా.. ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్ర దాడులను అస్సలు విస్మరించకూడదని హె చ్చరించారు. ఉగ్రవాదాన్ని ఎదు ర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పిం చేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీఓ వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు.

రక్షణ వ్యయం.. టాప్5లో భారత్

ఈసందర్భంగా ప్రస్తుతం కొన సాగుతోన్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణ ల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందన్నారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈక్రమంలో ఉద్రిక్తతల పరిష్కారా నికి దౌత్య మార్గాలను అనుసరిం చాలన్నారు.

శబరిమల కేసులో సుప్రీంలో వాడివేడిగా వాదనలు



ఏప్రిల్ 28 (వుదయం) :

శబరిమల అయ్యప్ప స్వామి దేవాల యంలో మహిళల ప్రవేశం, ఇతర మత పరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నా యి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ని 9 మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగు తున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ సందర్భం గా.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలక మైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తి గత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది. నిర్దిష్టమైన ఆలయ సంప్రదాయాల కంటే, మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిధినే తాము సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వాదనల సమయంలో ఒక మహిళా న్యాయవాది అస్సాంలోని కామాఖ్య ఆలయ ఉదాహ రణను కోర్టు ముందు ఉంచారు. అక్కడ మహిళల రుతుస్రావాన్ని ఒక వేడుకగా జరుపుకొంటారని ఆమె వివరించారు. అదే సమయంలో, అక్కడ జరిగే జంతు బలులను ఆపాలని ఒక పిటిషనర్ కోరగా.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ ప్రస్తావనను తోసిపుచ్చింది.

సీనియర్ అడ్వకేట్ శ్రీధర్ పోతరాజు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'మతపరమైన విశ్వాసాలను పరీక్షిం చేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ అనేది రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు) లో అంతర్భాగమని శ్రీధర్ పోతరాజు వాదించారు. మతపరమైన ఆచారాల్లో న్యాయస్థానాల జోక్యానికి ఖచ్చితమైన పరిమితులు ఉండాలని న్యాయవాదు లు కోరారు. వ్యక్తిగత విశ్వాసాలకు, రాజ్యాంగ నైతికతకు మధ్య ఉన్న సమ తుల్యతపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.

2వ దశ ఎన్నికల ముందు సమస్యాత్మక ప్రాంతాల పర్యవేక్షణ


కోల్‌కత, ఏప్రిల్ 28 (వుదయం) :

పశ్చిమబెంగాల్‌లో బుధవారం జరుగనున్న రెండవ దశ ఎన్ని కల సందర్భంగా పౌరులకు సురక్షితమైన ఓటింగ్ వాతావ రణం కల్పిస్తామని ప్రధాన ఎన్ని కల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ హామీ ఇచ్చారు. శాంతిభద్రతలను కాపాడటానికి రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (సిఎపిఎఫ్) మోహరించినట్లు ఆయన తెలిపారు. ముందుగా నేను చూస్తాను, ఆ తర్వాతే దాని గురించి మా ట్లాడతాను. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయనే కచ్చిత మైన సంఖ్య నా దగ్గర లేదు, కానీ సాయంత్రానికి చెబుతాను, దాచడానికి ఏమీ లేదు, ప్రతిదీ రికార్డ్ అయింది. చట్టపరంగా ఎవరికైనా ఏవైనా ఫిర్యా దులు ఉంటే, ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చు అని పశ్చిమ బెంగాల్ సీఈఓ మీడియాతో మాట్లాడు తూ తెలిపారు.

జలసంపద్ భవన్‌లోని కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నసీఈఓ, పోలింగ్ ప్రక్రియ లో ఎలాంటి అంతరాయాలనైనా ఎదుర్కోవడాని కిస్థానిక యంత్రాంగం సన్నద్ధంగా ఉందని నొక్కి చెప్పారు. అంతా సవ్యంగా ఉంటుంది, ఆందోళన లేకుండా ఉండమని ప్రజలకు భరోసా ఇచ్చారు. అక్కడ మా వద్ద పోలీసు బలగాలు, ఒక సీఏపీఎ ఫ్ఉన్నాయని ఆయన అన్నారు.

ఓటర్ల జాబితాలకు సంబంధించిన సాంకేతిక అంశాల విషయమై, ఇటీవల 1,468 మంది పేర్ల చేర్పులు, దాదాపు 6 పేర్ల తొలగింపులు జరి గినట్లు సిఇఓపేర్కొన్నారు. 1,468 పేర్ల చేర్పులు జరిగాయి, 6 పేర్లు తొలగించినట్లు తెలుస్తోంది. నా వద్ద కచ్చితమైన గణాంకాలు లేవు; ఇది కేవలం ఒక పరిశీలన మాత్రమే. ఈ విషయాన్ని పరిశీలి స్తాం, అని ఆయన అన్నారు. ప్రా థమిక నివేదిక అంటూ ఏదీ లేదు. మాకు చాలా ఫిర్యాదులు వచ్చాయి, ఈ ఫిర్యాదులను విచారణ కోసం పోలీసులకు అందిస్తున్నాం. ఈ కేసులలో చాలా వరకు ఉద్దేశపూర్వకంగా సృ ష్టించినవి కావచ్చు. అలాగే, మేం వారిని అరెస్టు చేయమని ఎప్పుడూ చెప్పం అని ఆయన అన్నారు. లాజిస్టికల్ ఏర్పాట్ల గురించి మాట్లాడుతూ, మేం 26 మంది అధికారులను తీసుకువచ్చాం. ఎన్నికల మొదటి దశ ముగిసింది. 142 నియోజ కవర్గాలకు కేంద్ర బలగాలు కూడా వస్తున్నాయి. ప్రతి ఒక్కరూ సమానంగా ముఖ్యమైనవారే. ప్రతి ఓటరు చాలా ముఖ్యమైనవారు; మేము అన్ని విషయాలను చూసుకుంటున్నాం అని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రెండో దశ పోలింగ్‌కు ముందు, శాంతియుత ఎన్నికల ప్రక్రి యను నిర్ధారించడానికి, ఏదైనా అవాంఛనీయ పరిస్థితికి త్వరితగతిన స్పందించడానికి వీలుగా తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తన బహుళ బృందాలను పశ్చిమ బెంగాల్ అంతటా విస్తరిం చింది. శాంతియుత ఎన్నికల ప్రక్రియను నిర్ధా రించడానికి తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా ఏజెన్సీ తన ఉనికిని ముమ్మరం చేసింది. పోలింగ్‌కు ముందు, పోలింగ్ సమయంలో లేదా పోలింగ్ తర్వాత తలెత్తే ఏదైనా అవాంఛనీయ పరిస్థితికి త్వరితగతిన స్పందించడానికి వీలుగా ఎన్ఐఏ బృందాలు క్షేత్రస్థాయిలో మోహరించా యి, అని అధికారులు తెలిపారు.

ఇకపై డ్రగ్ మాఫియా నాయకులు ఎక్కడ దాకున్నా రక్షణ ఉండదు: షా



న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (వుదయం)ः

మాదక ద్రవ్యాల ముఠాల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరి స్తున్న జీరో టాలరెన్స్ (ఉపేక్షించబోని) విధానానికి అనుగు ణంగా., అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లర్ మహ్మద్ సలీం డోలాను టర్కీ నుంచి భారత్‌కు తీసుకురావడంలో మాదకద్రవ్యాల నియంత్రణ మండలి (ఎన్ సీబీ) నేడు భారీ విజయాన్ని సా ధించిందని కేంద్రహోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో మాదక ద్రవ్యాలను రవాణా చేసే ముఠాలపై ప్రభుత్వం కఠిన వైఖరి ప్రదర్శిస్తోంది. డ్రగ్స్ రవాణాలో అంతర్జాతీయ సూత్రధారిగా పేరుగాంచిన స్మగ్లర్ మహమ్మద్ సలీం డోలాను టర్కీ నుంచి తిరిగి తీసుకురావడంలో ఎన్సీబీ నేడు కీలక విజయం సాధించింది. మాదకద్రవ్యాల నేర ముఠాలను నిర్దాక్షిణ్యంగా అణచివేసే మోడీ ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా మన మాదకద్రవ్యాల నిరోధక సంస్థలు ప్రపంచవ్యాప్త ఏజెన్సీల పటిష్టమైన వ్యవస్థ సరిహద్దులు దాటి తమ పట్టును విస్తరించాయి. ఇప్పుడు డ్రగ్ మాఫియా నాయకులు ఎక్కడ దాక్కున్నా వారికి రక్షణ ఉండదు అని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో, కేంద్రహోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో సలీం డోలాను వి జయవంతంగా దేశానికి తిరిగి తీసుకురావడం అన్నది మాదకద్రవ్యాల నేరస్థులను, వ్యవస్థీకృత నేర ముఠాల సభ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టాలనే ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. వీరిని పట్టుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా నిరంతరంగా వేట కొనసాగుతుందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. ఆపరేషన్ గ్లోబల్‌హంట్ లో భాగంగా మాదకద్రవ్య నియంత్రణ మండలి అంతర్జా తీయ, భారతీయ గూఢచార సంస్థలతో సమన్వయం చేసి మాదకద్రవ్యాల రవాణాలో కీలక సూత్రధారిగా పేరొందిన మహ్మద్ సలీమ్ డోలాను టర్కీ నుంచి భారత్‌కు తీసుకువ చ్చింది. ఈ ఉదయం ఢిల్లీలోని ఐజీఐ విమానాశ్రయానికి చేరుకున్న అతన్ని ఎన్సీబీ అధికారులు అదుపులోకి తీసు కున్నారు.

ముంబయికి చెందిన 59 ఏళ్ల సలీం డోలా భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు మార్చి 2024లో జారీచేసిన ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు కింద, దేశలోని అనేక మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. గత కొ న్నేళ్లుగా దేశ దర్యాప్తు సంస్థల నుంచి తప్పించుకు తిరుగు తున్న డోలా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, యూరప్ లోని పలు దేశాల్లో ఒక భారీ అంతర్జాతీయ డ్రగ్ ముఠాను ఏర్పాటు చేశాడు. గత రెండు దశాబ్దాలుగా అతని నేర చరిత్రలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో భారీ ఎత్తున హెరాయిన్, చరస్, మెఫెడ్రోన్, మాండ్రాక్స్, మెథాంఫెటమైన్ వంటి మాదకద్రవ్యాలను పట్టుకున్న కేసుల్లో ఇతనికి నేరుగా సంబంధం ఉంది. దేశంలోని స్థానిక పంపిణీ వ్యవస్థలకు భారీ మొత్తంలో డ్రగ్స్‌ను సరఫరా చేసే వ్యక్తిగా డోలా పాత్ర నిరంతరం బయటపడుతూనే ఉంది. ఇతనిపై గుజరాత్ ఏటీఎస్, ముంబై పోలీసులు కూడా కేసులు నమోదు చేశారు. అంతకుముందు, అతని కుమారుడు తాహిల్ సలీమ్ డోలా, ఇతర సహచరులను 2025లో యూఏఈ నుంచి బహిష్కరించిన, అప్పగించిన అనంతరం ముంబై పోలీసులు అరెస్టు చేశారు. టర్కీ అధికారులు, ఇంటర్‌పో ల్, భారతీయ ఏజెన్సీల మధ్య ఉన్న సన్నిహిత సహకారం, సమన్వయ చర్యలకు ఈ అరెస్టు ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది.



వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

పెట్రోల్ డీజిల్ పై ప్రజలు ఆందోళన చెందవద్దు
జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మహ బూబాబాద్ జిల్లా హెచ్పిసిఎల్, బిపిసి ఎల్, ఐఓసిఎల్ కంపెనీ ప్రతినిధులు, పెట్రోల్, డీజిల్ డీలర్లతో అదనపు కలె క్టర్ అనిల్ కుమార్, సంబంధిత అధికా రులతో కలిసి డీజిల్, పెట్రోల్ కొరతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డీజిల్ ,పెట్రోల్ ,గ్యాస్ ఆయిల్ (ఇంధనాల ను) అందించాలని, ప్రస్తుత డిమాండ్ కనుగుణంగా లభ్యతను స్వీకరించి సరఫరా చేయుటలో వేగం పెంచాలని సూచించారు.కృత్రిమ కొరత సృష్టిం చాలని చూస్తే చర్యలు తీసుకుంటా మని, అధిక ప్రాధాన్యత వ్యవసాయ ఆధారిక వాహనాలు హార్వెస్టింగ్, ట్రాక్టర్ తదితర వాటికి ప్రాముఖ్యత కల్పించి ఇంధనాలు అందించాలని, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు కంపెనీ ప్రతినిధులు డీలర్లతో నిత్యం మాట్లాడుతూ సమస్యలు రాకుండా ఉత్పత్తులను అందించాలని ఆదేశిం చారు. పెట్రోల్ బంకులలో డబ్బాలలో డీజిల్ పెట్రోల్ తీసుకు వెళ్లడం రాదని, అవసరం లేకున్నా అధికంగా వినియో గించరాదని, సూచించారు ప్రభుత్వం అత్యంత వేగంగా డీజిల్ పెట్రోల్ సర ఫరాకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజే శారు, పెట్రోల్ పంపుల వద్ద ఎలాంటి ఆందోళన పరిస్థితులు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పెట్రోల్ పంపు యజమాను లకు సూచించారు.

ఈ సమావేశంలో పౌర సరఫరా శాఖ అధికారి రమేష్, ఆయిల్ కంపెనీ సెల్స్ ప్రతినిధులు ప్రణీత్, సౌమ్యదీప్, హరీష్ రాజ్, పెట్రోల్, డీజిల్, డీలర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జాబ్ మేళా



వుదయం సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్: 28

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇంటర్మీడియేట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు విద్యా అర్హత కలిగిన యువతకు మార్కెటింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, హెల్త్ కేర్, ఐ. టీ. బిజినెస్ సర్వీసెస్, కస్టమర్ సర్వీస్, హాస్పిటాలిటీ, డిజిటల్ మీడియా, లాజిస్టిక్స్ తదితర రంగాలలో ఉపాధి కల్పించుటకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ, ఇండస్ట్రీస్ & కామర్స్ డిపా ర్ట్మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ITE & C) డిపార్ట్మెంట్ వారి సారధ్యంలో 50 పైగా కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ (నల్ల గొండ, యాదాద్రి భువనగిరి మరియు సూర్యాపేట) జిల్లా యువతకు తేది: 02052026 న నల్లగొండ పట్టణంలో జాబ్ మేళా ను నిర్వహించడం జరు గుతుంది. ఈ జాబ్ మేళా లో పాల్గొనే వారు https://satg.telangana.gov.in/prajapalana/ వెబ్ సైట్ ద్వారా లేదా ఈ క్రింద చూపిన QR కోడ్ ను స్కాన్ చేసి Online లో తమ పేరును నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది. ఇట్టి జాబ్ మేళా లో సూ ర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి అవకాశంను సద్వినియోగం చేసు కోవలసినదిగా కోరడమైనది మరియు ఇతర వివరాలకు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, సూర్యాపేట గారి 9100949979 నెంబర్ కు సం ప్రదించగలరు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్



రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి – అధికారులకు ఆదేశాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):

టేకులపల్లి మండలం బొమ్మన పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ ను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధా న్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగు ణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నిం చి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించడానికి ఉపయోగిస్తున్న మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీ రును కలెక్టర్ పరిశీలించారు. తేమ శాతం నిర్ధారణలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమా ణాలను ఖచ్చితంగా పాటించాలన్నా రు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు ప్రక్రియను కొనసాగించాల ని సూచించారు.

రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వ హణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు అనవ సరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అం దించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సరైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమ ర్థవంతంగా అమలు చేసి, ప్రతి రైతు లా భపడేలా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో తాసిల్దార్ వీరభద్రం సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినా బార్ అసోసియేషన్ కార్యవర్గం



సూర్యాపేట జిల్లా, ఏప్రిల్:28 (వుదయం ప్రతినిధి):

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ని కలిసి సూర్యా పేట జిల్లా నూతన భవన సముదా యాలకు ప్రస్తుతం కేటాయించిన ఎనిమిది ఎకరాల భూమి తో పాటు అదనంగా 5 ఎకరాల భూమి కేటా యించాలని వినతి పత్రం ఇచ్చిన సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గం...

దివ్యాంగులకు ప్రభుత్వం 'పెద్దన్న'లా అండ
కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



– హనుమకొండలో 94 మందికి వాహనాలు, ల్యాప్‌టాప్‌ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి

హనుమకొండ, ఏప్రిల్ 28 (వుదయం జిల్లా ప్రతినిధి) :

రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారికి ఒక పెద్దన్నలా అండగా నిలుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర దివ్యాం గుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మంగళవారం హను మకొండ కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంక ట్రాంరెడ్డిలతో కలిసి 94 మంది లబ్ధిదా రులకు మోటార్ సైకిళ్లు, ట్రై సైకిళ్లు, ల్యా ప్‌టాప్‌లు, ట్యాబ్‌లను అందజేశారు. సంక్షేమంలో నవ శకం ఈ సందర్భం గా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం వైకల్యం ఉన్న వారికి కూడా నేడు ప్రభుత్వం పరికరాలను అందిస్తోందని తెలిపారు. "సీఎం రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన వెంటనే తొలి సంతకం దివ్యాం గురాలు రజనీకి ఉద్యోగం కల్పించే ఫైలుపైనే చేశారు.

ఉద్యోగాల్లో 4 శాతం రిజ ర్వేషన్, ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత, కళ్యాణ లక్ష్మి కింద అదనంగా రూ. 2 లక్షల సాయం అందిస్తూ ప్రభుత్వం వారి ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఒలింపిక్ విజేత దీప్తి జీవాంజికి రూ. 1 కోటి బహుమతి, ఉద్యోగం ఇచ్చిన విష యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమస్యల పరిష్కారమే లక్ష్యం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, దివ్యాం గుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో సమాన అవకాశాలతో ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న సహా కారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈకార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కార్పొరేటర్ ఏనుగుల మానస, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, దివ్యాం గుల సంఘాల ప్రతినిధులు, అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు విస్తృత అవగాహన
జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి

వర్ధన్నపేట/వరంగల్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం భాగంగా నిర్వహిస్తున్న చైల్డ్ సేఫ్టీ ప్రొడక్షన్ సే నో టు డ్రగ్స్ వీక్ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సి పల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి హాజరై. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, వారికి మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండేలా అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్య క్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా నష్టపో తాయని హెచ్చరించారు.మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లా డుతూ, యువతను సరైన దారిలో నడి పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగక రమని అన్నారు. పాఠశాలలు, కళాశా



లల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిం చవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ప్ర వర్తనలో మార్పులను గమనించి సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు, సే నో టు డ్రగ్స్ సందేశంతో ర్యాలీ నిర్వహించారు. యువతకు మత్తు పదా ర్థాల ప్రమాదాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించబడింది. అలాగే పిల్లల భద్రత, రక్షణకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ పథకాలపై అధికా రులు వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డి. ఆర్. ఓ విజయలక్ష్మి, డి. ఎం. హెచ్. ఓ సాంబాశివరావు, తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, ఎంపీడీఓ వెంకట రామణ యస్. ఐ రాజు విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖ, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కులు, రిసోర్స్ పర్సన్ లు, ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో విద్యా ర్థులు పాల్గొన్నారు.

బంకులపై క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలి

– పెట్రోల్ బంక్ లలో నిల్వలను పరిశీలించి నివేదికలను అందించండి

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :



ప్రజలు అపోహలకు లోను కాకుండా, సాధారణ అవసరాలకు మాత్రమే ఇంధనం(పెట్రోల్, డీజిల్)కొనుగోలు చేయాలని, అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి నివే దికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. జిల్లాలో ఉన్నపెట్రోల్, డీజిల్ నిల్వల అంశం మీద మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా లో ఉన్న అన్నీ బంకుల్లో తహసీల్దార్, సివిల్ సప్లై, పోలీస్, లీగల్ మెట్రాలాజి శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఉన్న నిల్వల ని పరిశీలించాలన్నారు. పెట్రోల్, డీజిల్ ఉన్నప్పటికీ స్టాక్ లేదని బోర్డు పెట్టిన బంక్ యజమానుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు

అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడైనా పెట్రోల్, డీజిల్ కొరత ఉంటే 1800 425 00 333 టోల్ ఫ్రీ నెంబర్ కి అలాగే రాష్ట్ర విప త్తుల హెల్ప్ లైన్ 1077 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రజలు ముందస్తు గా క్యాన్ లలో ఎక్కువ మొత్తం లో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్ళకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జనగాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డివో లు గోపిరామ్, వెంక న్న,జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివా స్ గౌడ్,వ్యవసాయ,ఆరోగ్య, విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులు, పెట్రోల్ బంక్ డీలర్లు పాల్గొన్నారు

యువతను డ్రగ్స్ రక్కసి నుండి కాపాడుకుందాం
సీపీ సన్‌ప్రీత్ సింగ్



వరంగల్ క్రైం, జూన్ 28 వుదయం ప్రతినిధి) :

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వరంగల్ పోలీస్ కమి షనర్ సన్‌ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన అధి కారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణ: విద్యా సంస్థలు, గ్రామాలు, ప్రధాన కూడళ్లలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహించా లి. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. పెట్రోల్, డీజిల్ కొరతపై జరుగుతున్న తప్పుడు ప్రచారాల వల్ల బంకుల వద్ద రద్దీ పెరుగుతోందని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.నిబంధనల అమలు, నిర్దిత సమయం మించి తెరిచి ఉంచే షాపుల యజమానులపై కేసులు నమోదు చేసి, డీసీపీల ముందు బైండోవర్ చేయాలని ఆదేశించారు.

పశువుల అక్రమ రవాణా, మూగజీ వాల అక్రమ రవాణాపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాల న్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితులకు త్వ రితగతిన శిక్షలు పడేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. మాదకద్ర వ్యాల నియంత్రణ, పోక్సో (POCSO) కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో ప్రతిభ కనబరిచిన అధికా రులు, సిబ్బందికి సీపీ చేతుల మీదుగా నగదు రివార్డులు, ప్రశంసా పత్రాల ను అందజేశారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేం ద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపీఎస్ మనీషా నేహ్రా, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

సంబంధిత అధికారు లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్*

ఖమ్మం వుదయం బ్యూరో ఏప్రిల్ 28:



ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవ కాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మా ట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్ర మాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు.జాబ్ మేళా ద్వారా మొత్తం 3200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నం దున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం చేయాలనిఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సమావే శంలో డివైఎస్ఓ సునీల్,ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ డబ్ల్యూ.జె. ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, అసిస్టెం ట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ ఈ. నకుల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్, ఈడీఎం దుర్గ ప్రసాద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం జిల్లా ప్రతినిధి :



బాధ్యతాయుతంగా జనగణన 2027 పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగ ళవారం అడ్డగూడూరు మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన జనగణన 2027 కు సంబంధించి సూపర్ వైజర్లు, ఎన్యూ మరేటర్ల శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ.....పారదర్శకంగా, సమగ్రంగా జన గణన 2027 ను నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరి వివరాన్ని కచ్చితంగా నమోదు చేసే విధానాన్ని సమగ్రంగా చేపట్టాలన్నారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని బాధ్య తల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు లేకుండా వివరాలు సేకరించాలన్నారు.

బాలికలు విద్యతో ముందుకు సాగాలి
సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పిల్లల భద్రత వారోత్సవాల సందర్భంగా మండల స్థాయి సమీక్ష సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగ ళవారం టేకులపల్లి తహసీల్దార్ కార్యా లయంలో నిర్వహించారు. ఈ సమా వేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, బాలికలు విద్యపై పూర్తి దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా క్రమ శిక్షణతో ముందుకు సాగాలని, తమ భవిష్యత్తును సక్రమంగా తీర్చిదిద్దుకో వాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవు లను సృజనాత్మకంగా వినియోగిస్తూ సింగింగ్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

మొబైల్ ఫోన్ వినియో గంలో జాగ్రత్తలు పాటిస్తూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా కెరీర్ అభివృద్ధి, నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యా ర్థికి అవసరమని అన్నారు .ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా కిషోర బాలికల కోసం నిర్వ హించిన అవగాహన సదస్సులో డ్రగ్స్ దుష్ప్రభావాలు, వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై వివరించారు. ఈ దశలో బాలికలు శారీరక, మానసిక మా ర్పులను ఎదుర్కొంటారని, అందువల్ల వారికి తగిన మార్గదర్శకత్వం, పోషకా హారం, మానసిక మద్దతు అవసరమని పేర్కొన్నారు. బాల్యవివాహాల నివారణ పై అవగాహన పెంపొందించే ఉద్దేశం తో "బాల్య వివాహం - బ్రతుకు ఆగం" గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం, బాల్యవివాహాలను చేసుకో బోమని, ప్రోత్సహించబోమని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ మొబైల్ అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, ఆ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై అవ గాహన గోడపత్రికను ఆవిష్కరించారు.

పిల్లలభద్రతకు సంబంధించి అత్యవ సర పరిస్థితుల్లో ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ 1098 పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. నెంబర్ ద్వారా పిల్లల కు సంబంధించిన సమస్యలను వెంటనే అధికారులకు తెలియజేయవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకోవా లని సూచించారు.

ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, తాసిల్దారు వీరభద్రం, మండల స్థాయి అధికారులు, అంగన్వాడి సిబ్బంది, వైద్యశాఖ అధికారులు, కిశోర బాలికలు, సంబంధిత అధికారులు తది తరులు పాల్గొన్నారు.

మార్కెట్లో రైతులపై వేసే దాడ్వాయి హమాలి చార్జీలను ప్రభుత్వమే భరించాలి.

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.

ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో మార్కెట్ కార్యదర్శికి మెమోరాండం.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి

ఏప్రిల్ 28.



రైతులు తమ పంటలను మార్కెట్లో అమ్ముకునే సమయంలో విధించే దాడ్వాయి, హమాలి తదితర చార్జీలను ప్రభుత్వం మార్కెట్ బడ్జెట్ నుంచే భరిం చాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పె ద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మం గళవారం ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశాన్ని కలిసి మార్కెట్ సమస్యలపై మెమోరాండం సమర్పించింది. ఈ సం దర్భంగా రమేష్ మాట్లాడుతూ, పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగినా రైతులకు కనీస మద్దతు ధర అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు వ్య తిరేక విధానాలను నిరసిస్తూ, పంటల ఉత్పత్తి ఖర్చులను తగ్గించడంతో పాటు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

మార్కెట్లలో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు రైతులు అమ్మకాని కి తీసుకువచ్చే పంటలపై విధించే హమాలి, దాడ్వాయి తదితర చార్జీలను మార్కెట్ బడ్జెట్ నుంచే భరించాలని సూచించారు. అదే విధంగా ప్రస్తుత సీజన్‌లో రైతులు పండించిన మొక్కజొ న్న కొనుగోళ్లలో జాప్యం చేయకుండా, గోనె సంచులు, పరదాలు, రవాణా సౌ కర్యాలు కల్పించి వెంటనే కొనుగోలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్య దర్శి కుసుంబ బాబురావు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం పౌరుడికి వజ్రాయుధం
ప్రధాన కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి

నల్గొండ,ఏప్రిల్28(వుదయం):



ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత పెంపుకు సమాచార హక్కు చట్టం (RTI) పౌరుల చేతిలో వజ్రాయు ధంలా పనిచేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి డా. జి. చంద్రశే ఖర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో సమాచారం కీలక మని, ఆసమాచారాన్ని అందించడం పబ్లిక్ అథారిటీల బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకులమనే భావనతో పనిచేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టంలోని వివిధ చా ప్టర్లు, సెక్షన్లపై విపులంగా వివరించిన ఆయన, పౌరుల

కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు



డ్రగ్స్ తో కలిగే దుష్ప్రభావాలపై
విస్తృత ప్రచారం చేయాలి

రాజన్న సిరిసిల్ల, వుదయం ప్రతినిధి:

జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగంతో దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రచారంలాంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనిప్రభుత్వజనరల్ఆసుపత్రిలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని, డ్రగ్స్ బాధితులకు చికిత్స, కౌన్సెలింగ్ పూర్తి స్థాయిలో అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలోప్రచారం చేస్తున్నామన్నారు. వివిధ షాపులలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పేర్కొన్నారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి క్షేత్రానికి మహర్దశ

- దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠ
- మాస్టర్ ప్లాన్‌తో టెంపుల్ సిటీ గా మార్పు
- వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు
- మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,గడ్డం వివేక్ వెల్లడి
- దేవస్థానంలో అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన

ధర్మపురి, (వుదయం ప్రతినిధి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ధర్మపురినిటెంపుల్‌సిటీగామార్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం వారు దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంత రావు,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి క్షేత్రాన్ని సందర్శించడానికి రాగా ఆలయ అర్చకులు మంత్రులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తదుపరిప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనం అందిం చారు. అనంతరంమాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 2027లో రానున్న గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాలను అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాచలం, బాసర, వేములవాడ, కాళేశ్వరం తరహాలోనే ధర్మపురి క్షేత్రాన్ని కూడా అభివృద్ధి చేస్తు న్నట్లు తెలిపారు. వీధులు,కోనేరు,పరిసర ప్రాంతాల ను పరిశీలించిన మంత్రి, మాస్టర్ ప్లాన్ నివేదికను త్వరలోనే ప్రభు త్వానికి సమర్పిస్తామని తెలిపా రు. స్థానిక ప్రజల సహకారంతో ఈ ప్రాజెక్టును విజయవంతం చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లా డుతూ, 1400 ఏళ్ల చరిత్ర కలిగిన క్షేత్రానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తుంటా రని, దీనిని పర్యాటక కేంద్రంగా మార్చడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిధు లు,ప్రణాళికలు మంజూరు చేస్తు న్నారని కొనియాడారు. భక్తితో పాటు టెక్నాలజీని జోడిస్తూ ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన గుర్తుచేశారు. అనంతరం ఆలయ కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ప్లాన్ పనుల పురోగతిని మంత్రులు సమీక్షించారు. పనులు పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్,ఆర్డీవో మధుసూ దన్,గ్రంథాలయ చైర్మన్ సంగన భట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి,ఆలయ ఈవో శ్రీనివాస్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు అధికారులు పాల్గొన్నారు.







ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు ప్రక్రియ చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)

జిల్లా ప్రజలు జనగణన-2027లో భాగంగా నిర్వహిస్తున్నస్వీయ నమోదు (Self Enumeration) ప్రక్రియను తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన-2027, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జనగణన దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, జనాభా గణాంకాల ఆధారంగానే ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ విధానాలను రూపొందిస్తాయని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొని సరైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో "ఇండ్ల జాబితా, ఇండ్ల గణన (HLO)" కార్యక్రమాన్ని చేపట్టి, మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. రెండో దశ జనాభా గణనను 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో ప్రజలకు "సెల్ఫ్ ఎన్యుమరేషన్" సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు https://se.census.gov.in పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలు సహా మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. నమోదు పూర్తైన అనంతరం లభించే 11 అంకెల "SE ID"ను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వీయ నమోదు పూర్తి చేసిన కుటుంబాలు మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు SE ID చూపిస్తే సరిపోతుందని, దీంతో గణన ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సీపీఓ జీవరత్నం, డీపీఆర్వో విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం



నిజామాబాద్, వుదయం ప్రతినిధి:

ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అలసత్వం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, భీంగల్ మండల ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. భీంగల్ మండలం పల్లికొండ, భీంగల్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్లికొండ కొనుగోలు కేంద్రం నిర్వహణలో లోటుపాట్లు నెలకొని ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయకపోవడం, రిజిస్టర్ అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్వహణతీరు ఇలాగే ఉంటే కమీషన్ నిలిపివేస్తామని, వచ్చే సీజన్ నుండి సెంటర్ ను కేటాయించబోమని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఏపీఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాయిశ్చర్ యంత్రం ద్వారా తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ధాన్యం బస్తాలను తూకం వేస్తున్న వేయింగ్ మిషన్ పనితీరును నిశిత పరిశీలన జరిపారు. తరుగు,కోత వంటివి లేకుండా,రైతులు ఏ దశలోనూ నష్టపోకుండా పక్కాగా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. 17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వెదర్ యాప్ ఆధారంగా వాతావరణ పరిస్థితుల గురించి ముందస్తుగానే రైతులకు వివరాలు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. ట్రక్ షీట్లను వెంటదివెంట తెప్పించుకుంటూ, ట్యాబ్ ఎంట్రీలను వేగంగా జరిపించాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాలలో బిల్లులు జమ అవుతాయని అన్నారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన మొహమ్మద్ ఘూజీ

కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ కి మహమ్మద్ ఘూజీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియమితులైన సందర్భంగా మొహమ్మద్ ఘూజీ మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన షబ్బీర్ అలీ, మంత్రి సీతక్క, ఎంపీ సురేష్ షట్కర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం తనకు గొప్ప బాధ్యతగా భావిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. మంత్రి సీతక్క ఘూజీని అభినందిస్తూ, ఆయనకు ఆశీస్సులు అందించారు. తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కర్మకాండ నిలయాల నిర్మాణం చేపట్టాలి
- మున్సిపల్ పాలకవర్గానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన

కరీంనగర్ (వుదయం ప్రతినిధి)

అద్దె ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఆ వ్యక్తి అంత్యక్రియలు ముగిసే వరకు కుటుంబ సభ్యులను ఇంటి యజమానులు ఇంట్లోకి రానివ్వని దుస్థితి, అలాంటి సంఘటనల దృష్ట్యా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర పాలక సంస్థ పాలక వర్గానికి చక్కని సూచన చేశారు. సొంత ఇల్లు లేని పేదలు వారి కుటుంబ సభ్యుల్లో ఎవరినైనా కోల్పోయిన సందర్భాల్లో కర్మ కాండలు పూర్తి అయ్యేవరకు లాడ్జీల్లో బస చేసేంత ఆర్థిక స్తోమత ఉండదు. అట్లాగని ఇంట్లోకి వెళ్లలేరు. కొంత మంది బంధువుల ఇండ్లకు వెళితే. కొంతమంది కర్మకాండ ముగిసే వరకు స్మశాన వాటికల్లో భార్యాపిల్లలతో బతుకు వెళ్లదీయాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి హృదయ విదారక మానవీయ కథనాలు వార్తా పత్రికల్లో నిత్యం వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇకపై కరీంనగర్ లో ఎవరూ ఇలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి సూచించారు. కరీంనగర్ లో నాలుగు దిక్కుల 4 కర్మకాండ నిలయాలను నిర్మించి అందుబాటులోకి తేవాలని కోరారు. స్మశాన వాటికలకు సమీపంలో ఈ కర్మకాండ నిలయాలను నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి సూచన మేరకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు వారం రోజుల క్రితం కరీంనగర్ లోని సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, హైదరాబాద్, వరంగల్ రహదారుల్లోనున్న స్మశాన వాటికలను సందర్శించారు. స్మశాన వాటికల సమీపంలో కర్మకాండ నిలయాలు నిర్మాణానికి అనువైన స్థలాలపై ఆరా తీశారు. కర్మకాండ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

సిఖీ కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవం



కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి పట్టణంలో సఖి కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళల భద్రత,సంక్షేమంకోసం ఏర్పాటు చేసిన సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళలకు ఒకే చోట న్యాయ, వైద్య, మానసిక సలహా సేవలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల రక్షణ, సాధికారత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా మహిళలు ఎదుర్కొనే సమస్యలకు తక్షణ పరిష్కారం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. మహిళలు భయపడకుండా ముందుకు వచ్చి తమ సమస్యలను వెల్లడించాలని, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలో ఇలాంటి కేంద్రాలను బలోపేతం చేయడం ద్వారా మహిళలకు మరింత భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, సఖి కేంద్రం మహిళల కోసం ఒక విశ్వసనీయ సహాయక వేదికగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో మహిళలపై జరిగే అన్యాయాలను అరికట్టేందుకుప్రభుత్వంకట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, ఈ కేంద్రం ద్వారా బాధితులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ, మహిళల భద్రతకు సంబంధించిన మౌలిక వసతులు పెంపొందించడం చాలా అవసరమని అన్నారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందించడం ఒక మంచి ముందడుగని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అనిత రామచంద్రన్ ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి
- కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి:

బాలల రక్షణతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నిర్వహించిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత "డ్రగ్స్‌కు దూరంగా - చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మత్తు పదార్థాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల కారణంగా బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, చట్టపరమైన సమస్యల బారిన పడకుండా పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలల కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ సింగ్ రాథోడ్, ప్రిన్సిపల్ లలిత, అధికారులు, పాల్గొన్నారు.

అర్హులకు రెండు పడక గదుల ఇండ్లు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల/ఏప్రిల్ 28, 2026(వుదయం ప్రతినిధి)

అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు



ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, ఏప్రిల్ 28(వుదయం):

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి)

నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం కూడా లేకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మే 3వ తేదీన నిర్వహించనున్ననీట్ పరీక్షకు సంబంధించి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 936 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే నాలుగు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి కేంద్రంలో సిఎస్, అబ్జర్వర్లు, ఇతర సిబ్బందితోపాటు తహసిల్దార్ స్థాయి అధికారులు, ఎస్సై, ఒక గన్మెన్, నలుగురు కానిస్టేబుల్స్ తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరపున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాథమిక వైద్యం, అంబులెన్స్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):

నారాయణ పేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ నీ.హెచ్. ప్రియాంక పరిశీలించారు. కేంద్రానికి ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని, తేమ శాతం సరిగ్గా ఉంటుందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం తేమ శాతాన్ని ఆమె చెక్ చేశారు. నిన్న సాయంత్రం కురిసిన తేలిక పాటి వర్షానికి కేంద్రం లోని ధ్యానం ఏమైనా తడిసిందా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలింప చేయాలన్నారు. ఒకరిద్దరు రైతులతో మాట్లాడి కేంద్రానికి ఎప్పుడు వచ్చారు ?ఎన్ని బస్తాల ధ్యానం తీసుకువచ్చారని వాకబు చేశారు. కేంద్రంలో కొనుగోలు చేసిన సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు , కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఆయా మిల్లులకు తరలించే ప్రక్రియ గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో ఎన్. ప్రసాద్ రావు, అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి సైదులు, స్థానిక సింగిల్ విండో కార్యాలయ సీ.వో. పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రిశాంక్ అరెస్టు కక్షసాధింపే



రంలోకి వచ్చిన తర్వాత, వారు పదవీ విరమణ చేసినా సరే విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు.

రైతుల సమస్యలపైనా హరీశ్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యాసంగి సన్నవడ్లకు బోనస్ ఇస్తారా లేదా అన్న విషయాన్ని ముఖ్యమంత్రి వెంటనే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

క్రిశాంక్‌పై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని, పీటీ వారెంట్ల పేరుతో మరింత వేధింపులకు పాల్పడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హరీశ్ రావు హెచ్చరించారు.

◆ బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నెక్రిశాంక్ అరెస్టు కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న క్రిశాంక్‌తో పాటు మరో ఏడుగురు పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావులతో కలిసి ఆయన సోమవారం పరామర్శించారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు, ఫేక్ పోస్టులు పెట్టిన వారిపై ఆధారాలతో ఫిర్యాదు చేసిన క్రిశాంక్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. తప్పు చేసిన వారిని వదిలేసి, ఫిర్యాదు చేసిన వ్యక్తినే జైలుకు పంపడం తగదన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, ప్రజా సమస్యలను ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు, సిట్‌లు, కమిషన్లతో అణచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుతం నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను తీసుకొచ్చి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కూర్చోబెట్టి, బీఆర్ఎస్ నేతల ఫోన్లు, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను చట్టవ్యతిరేకంగా హ్యాక్ చేస్తున్నారని హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు.ఇందుకు సంబంధించి తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఐపీఎస్ అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత, వారు పదవీ విరమణ చేసినా సరే విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు.

పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలు పాటించాలి




◆ అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ ఆనందరావు

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):

పట్టణంలోని స్ట్రీట్ వండర్స్ పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలు పాటించాలని అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ ఆనంద్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హిమాలయ హోటల్లో స్ట్రీట్ వండర్స్ కు శిక్షణ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు మరియు నూనె తదితర వాటిలో కల్తీ జరుగుతుందని, అదేవిధంగా శుభ్రత పాటించడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించి శుభ్రతను పాటించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 100 మంది స్ట్రీటు వెండర్స్ పాల్గొనడం జరిగినది. ఇట్టి ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో కమిషనర్ నాగిరెడ్డి, నెస్లీ కంపెనీ వసీం అహ్మద్, సీనియర్ మేనేజర్, నాస్వి నుండి రోషన్ కుమార్ చౌదరి, ఫుడ్ సేఫ్టీ మహబూబ్‌నగర్ ఆఫీసర్ శ్రీలత, స్ట్రీట్ వండర్స్ తదితరులు పాల్గొన్నారు.

15 ఫైనాన్స్ నిధులు విడుదల చేయాలని వినతి పత్రం అందజేత



మెదక్ జిల్లా, వుదయం ప్రతినిధి :

నిజాంపేట్ మండలానికి చెందిన 13 మంది సర్పంచులు మంగళవారం రోజున మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, మరియు డిపిఓ కలసి 15th Finance నిధుల విడుదల విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీకి సంబంధించిన PFMS అకౌంట్లో కేంద్ర ప్రభుత్వం నిధులు జమ చేసినప్పటికీ దానిని గ్రామ మౌలిక సదుపాయాల కొరకు వాడుకోలేకపోతున్నాము, దీనికి సంబంధించిన నిబంధనల గురించి ఏ ఒక్క సెక్రెటరీ గారికి కానీ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బందికి గాని అవగాహన లేకపోవడం వల్ల నిధులు నిరుపయోగంగా అకౌంట్లో ఉన్నాయి, దీనికి ఎంపీడీవో మరియు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది జాప్యం చేయడం వల్ల నిధులు నిరుపయోగంగా ఉన్నాయని తెలపడం జరిగింది.గత సర్పంచులు పనిచేసి దానికి సంబంధించిన MBలు రికార్డ్ చేసి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారికి నిధులు ఇవ్వలేక ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయంలో కలెక్టర్ మరియు డిపిఓ స్పందించి ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని మండల సర్పంచ్లు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బను ప్రకాష్ రెడ్డి, సర్పంచులు నరేందర్ బాబు నాయక్ ప్రవీణ్ రామ్ చందర్ నాయక్ కనకరాజు నాయకులు లక్ష్మా గౌడ్ మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ అంతంపల్లి సురేష్ ఆకుల రమేష్ మంగలిపల్లి రమేష్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు


వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, ఏప్రిల్ 28 (వుదయం):

వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రతి నివాస ప్రాంతానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్, విద్యుత్, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంచినీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలపై వివరంగా చర్చించారు.మండలాల వారీగా గ్రామాల్లో నీటి సరఫరా పరిస్థితి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, మరమ్మతులు అవసరమైన పనులపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వేసవిలో సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు.

అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు కావాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధి స్పష్టంగా తెలిసేలా ప్రతి గ్రామ పంచాయతీకి సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని, బిల్లులు ఆలస్యం లేకుండా వెంటవెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు సూచించారు.విద్యుత్ శాఖకు సంబంధించి లో వోల్టేజ్, ట్రాన్స్ఫార్మర్లు, లైన్ల మరమ్మత్తులు వంటి సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



జనగణన పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలి



వనపర్తి ,ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):

జనగణన పనులు ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి కుటుంబ వివరాలను సరైన రీతిలో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ ఆదేశించారు. మంగళవారం అదనపు గోపాలపేటలోని జెడ్‌పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్‌లో నిర్వహించిన జనగణన శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మరియు తహసీల్దార్‌తో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని సమీక్షించారు.శిక్షణలో భాగంగా ఎన్యూమరేటర్లకు అందిస్తున్న మార్గదర్శకాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యంగా డిజిటల్ జనగణన విధానంపై అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహనతో పని చేయాలని సూచించారు.

అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన అదనపు కలెక్టర్ , జనగణన పనులు ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి కుటుంబ వివరాలను సరైన రీతిలో నమోదు చేయాలని కోరారు. డిజిటల్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని వేగవంతంగా, సమగ్రంగా జనగణన పూర్తిచేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ హరికృష్ణ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హరిదాస్‌పూర్‌లో రేపు "రైతు ముంగిటిలో శాస్త్రవేత్తలు" కార్యక్రమం

కొండాపూర్, వుదయం:

కోండాపూర్ మండలం హరిదాస్‌పూర్ గ్రామంలో రైతులకు ఖరీఫ్ సీజన్‌పై అవగాహన కల్పించేందుకు "రైతు ముంగిటిలో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఈ నెల 29న నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 8:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

ఖరీఫ్/వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులు అనుసరించాల్సిన ఆధునిక సాగు విధానాలు, పంటల ఎంపిక, సాగునీటి వినియోగం వంటి పలు కీలక అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు మార్గనిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా అవసరానికి అనుగుణంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, మార్కెట్లో అధిక గిరాకీ ఉన్న పంట రకాల ఎంపిక, సాగునీటి పొదుపు పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) చైర్మన్ శ్రీమతి శ్రీనిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లకొండ ప్రభు కోరారు.



దుబ్బాక మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక



◆ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరు

దుబ్బాక,వుదయం (ఏప్రిల్ 28) :

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో మంగళవారం కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. పరిపాలన అనుభవం కలిగిన కోటాలో గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి, ఆస యాదగిరి, ఎం.డి ఖలీల్, ఎం.డి నసీం కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ దుబ్బాక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులు తమకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ఎన్నికకు మద్దతు తెలిపిన కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సంగీత రవీందర్, వైస్ చైర్మన్ ఆస సులోచన స్వామి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం

గద్వాల, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :



జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సోమవారం జిల్లా అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్ల లో పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు నాణ్యత, నేరాల నియంత్రణ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చూసి నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. కేసుల విచారణలో జాప్యం లేదా నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరిస్తూ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసి, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా ఎల్లప్పుడూ విజిబుల్ పోలీసింగ్ ఉండేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణకు గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధితులకు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠినంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలను తెలుసుకోవాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను గుర్తించాలని, గ్రామ సభల తీర్మానాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

అదనంగా, ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించ బడుతున్న చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ వీక్ కార్యక్రమాలను ప్రతి మండలంలో సమర్థవంతంగా నిర్వహించాలని, డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా యువత, ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ గద్వాల వై.మొగిలయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జోగిపేట ట్రాన్సిట్ హోంను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, ఏప్రిల్ 28(వుదయం):

సంగారెడ్డి జిల్లా జోగిపేట సబ్‌జైల్లో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ హోం (విదేశీయుల కేంద్రం)ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్, సోమవారం సందర్శించారు. అక్కడ ఉన్న విదేశీయుల వసతి, భద్రత, అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పాస్‌పోర్ట్ గడువు ముగియడం లేదా ఇతర కారణాలతో ఇక్కడ ఉంచిన విదేశీయులను, వారి స్వదేశాలకు ప

పట్టణంలో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):



గద్వాల్ పట్టణంలో వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు రెడ్ క్రాస్ సంస్థల సహకారంతో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రం గద్వాల్ పట్టణం లోని రెండవ రైల్వే గేట్ సమీపంలో ఉన్న పాత సాయుధ దళాల కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం పక్కన ప్రారంభించబడినట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రం ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పనిచేస్తుంది. ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాలలో మూసివేయబడుతుంది.ఈ కేంద్రంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనం, సాయంత్రం టీ, అల్పాహార సౌకర్యాలు కల్పించబడతాయి. అదేవిధంగా, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రాథమిక సంరక్షణ, ఆరోగ్య సేవలు, సామాజిక మద్దతు అందించబడుతుంది. వృద్ధుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం. ఇంకా టీవీ, వార్తాపత్రికలు, ఇండోర్ గేమ్స్ తోటి వృద్ధులతో సమయం గడపడానికి సామాజిక కార్యక్రమాలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. వృద్ధాప్యంలో ఒంటరితనాన్ని తగ్గించడంలో ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషించనుంది.60 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషులు తమ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ సమర్పించి ఈ కేంద్రంలో నమోదు చేసుకోవచ్చు. అర్హులైన వృద్ధులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9949463238 ను సంప్రదించగలరు.

మే 10 వరకు స్వీయ గణనను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):



జిల్లాలో జనాభా గణన 2027 లో భాగంగా మొదటి దశ హౌస్ లిస్టింగ్ కార్యక్రమం లో భాగంగా స్వీయ గణన జిల్లాలో ప్రారంభమైంది అని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ సిహెచ్ ప్రియాంక మాట్లాడుతూ జనాభా గణన 2027 భాగమైన మొదటి దశ సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సెన్సస్2027ను ప్రారంభించాయని తెలిపారు. మొదటిసారిగా జనాభా గణన డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని చెప్పారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరుగుతున్న మొదటి దశ స్వీయ గణన ప్రక్రియలో ప్రజలు 100 శాతం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు సెన్సస్ పోర్టల్ లో కంప్యూటర్, మొబైల్,టాబ్ ద్వారా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ స్వీయ గణన లో పాల్గొని, తప్పులేకుండా వివరాలను నమోదు చేయాలని సూచించారు. జనాభా గణన సేకరించిన డేటా తో ప్రతి వర్గానికి తగిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం సులభమవుతుందని అన్నారు. అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని సూచించారు.ప్రజలు సెన్సస్ పోర్టల్ ,వెబ్ సైట్ లో తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. 2011 తర్వాత మళ్లీ ప్రభుత్వం జనాభా గణన ప్రారంభించిందని పేర్కొన్నారు. జనాభా గణన 2027 ప్రక్రియను ప్రధానంగా రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మొదటి దశలో ఇళ్ల జాబితా తయారీ (హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్) ప్రక్రియ 1 ఏప్రిల్ 2026 నుండి 30 సెప్టెంబర్ 2026 వరకు జరుగుతుందని తెలిపారు.రెండవ దశ అసలైన జనాభా గణన ఫిబ్రవరి 2027లో దేశవ్యాప్తంగా ఏక కాలంలో జరుగుతుందని ఆమె తెలిపారు. స్వయంగా వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ అనేది రాష్ట్రం లో జనగణన ప్రారంభం కావడానికి సరిగ్గా 15 రోజులు ముందు నుంచి ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణనలో భాగంగా పౌరులు సెన్సస్ పోర్టల్‌లో ఉన్న 33 ప్రశ్నలకు వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.స్వీయ గణన గురించి యువత,విద్యార్థులు అందరికీ అవగాహన కలిగించాలని అన్నారు. ఈ డేటా ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. మొదటి సారిగా ఈ ప్రక్రియ డిజిటల్ రూపంలో జరుగుతోందని అన్నారు.ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ఎప్పుడైనా వివరాలను నమోదు చేయవచ్చని తెలిపారు. స్వయంగా నమోదు చేయడం వల్ల తప్పులు తగ్గుతాయని,సమయం ఆదా అవుతుందని చెప్పారు. నమోదు అనంతరం ఐ.డి. జనరేట్ అవుతుందని, దానిని స్క్రీన్‌షాట్ తీసుకుని భద్రపరచుకోవాలని సూచించారు. ఎన్యూమరేటర్ వచ్చినప్పుడు ఆ ఐ.డి.ని చూపిస్తే జనాభా గణన ప్రక్రియ సులభంగా వేగవంతమవుతుందని చెప్పారు.



గద్వాలలో సేవాదళ్ విస్తరణకు ఊపు

- ప్రతి మండలానికి కొత్త సభ్యులు.. హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ

గద్వాల, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ బలోపేతానికి చర్యలు వేగవంతమయ్యాయి. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు నిత్యాల జితేందర్‌ను జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో జరుగుతున్న సేవాదళ్ కార్యకలాపాలపై చర్చించారు.భవిష్యత్ కార్యాచరణ,యువతను సంఘటితం చేయడం, సేవా కార్యక్రమాలను విస్తరించడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కమిటీ నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని నాయకులు వెల్లడించారు. జిల్లా పరిధిలోని ప్రతి మండలానికి ఐదుగురు చొప్పున కొత్త సభ్యులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఎంపికైన సభ్యులను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఆరు రోజుల సమర్థ్ శిక్షణ శిబిరంకు పంపినట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ఈ నెల 27 నుంచి వచ్చే నెల 2 వరకు కొనసాగనుంది.శిబిరంలో సభ్యులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక సేవా భావం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, ప్రజలతో మమేకమయ్యే కమ్యూనికేషన్ నైపుణ్యాలపై శిక్షణ అందించనున్నారు. అదనంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, చరిత్ర, ప్రజాసేవలో సేవాదళ్ పాత్రపై అవగాహన కల్పించనున్నారు.సేవాదళ్ కాంగ్రెస్ పార్టీకి కీలక వాలంటీర్ విభాగంగా పనిచేస్తూ ప్రజాసేవలో ముందుంటుందని నాయకులు తెలిపారు. విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో సభ్యులు చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా యువతలో సేవా భావం పెంపొందించి, సమాజానికి ఉపయోగపడే నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యమని జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ & ఆర్గనైజేషన్ ఎం.సి. నల్లారెడ్డి వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

జనగణన స్వీయ నమోదుకు శ్రీకారం చుట్టిన కలెక్టర్

సంగారెడ్డి, ఏప్రిల్ 28(వు దయం):



జనగణన 2026 ప్రక్రియలో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో డిజిటల్ స్వీయ గణన ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి పౌరుడు స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, సెన్సస్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి, సీపీఓతో కలిసి కలెక్టర్ మాట్లాడారు. జనగణన ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు https://se.census.gov.in వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 26న ప్రారంభమై, మే 10 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. కేవలం 15 నిమిషాల్లోనే నమోదు పూర్తి చేయవచ్చని, అనంతరం ప్రత్యేక సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (SEID) జారీ అవుతుందని వివరించారు.ప్రభుత్వం నియమించిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ SEID నంబర్‌ను వారికి అందజేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను ఎన్యుమరేటర్లు ధృవీకరించి, తుది నమోదు పూర్తి చేస్తారని తెలిపారు.ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో నివసించే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్నవారికి ఈ డిజిటల్ విధానం ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు. స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని సూచించారు.ప్రతి పౌరుడి సమాచారం గోప్యంగా భద్రపరచబడుతుందని, సంక్షేమ పథకాల సమర్థ అమలు, సమగ్ర అభివృద్ధికి జనగణన కీలకమని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు.డిజిటల్ స్వీయ గణనపై ప్రసార మాధ్యమాలు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్రం అవసరం

- చిన్న వయసులో పెళ్లిళ్లు వద్దు
- జిల్లా కలెక్టర్ సి. హెచ్ ప్రియాంక

నారాయణపేట, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):



ఆడపిల్లకు ఆర్థిక స్వాతంత్రం అవసరమని, చిన్న వయస్సులో పెళ్లి చేసుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో అనుకున్నది సాధించాలని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ,బాలల భద్రత వారం (27 నుంచి 02/05 వరకు) కార్యక్రమాలలో భాగంగా మంగళవారం మహిళాభివృద్ధి/శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమార బాలికల గర్భధారణ సమస్యలపై, ఇంటి నుంచి పారిపోవడం అనే అంశంపై జిల్లా బాలల సంరక్షణ విభాగం మద్దూరు రైతు వేదికలో కిశోర బాలికలతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్క నిర్ణయం జీవితాన్నే మార్చేస్తుందని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా తొందర పాటు నిర్ణయం తీసుకోరాదని చెప్పారు. తాను హాస్టల్ లో చదువుకునే రోజుల్లో తన రూమ్ మెట్ ఒక అమ్మాయి వాళ్ల అమ్మకు ఆరోగ్యం బాగా లేదని చదువు ఆపేసి పెళ్లి చేసుకుందని, ఇప్పుడు ఆమె ఇద్దరు పిల్లలతో సాధారణ గృహిణిగా జీవనం సాగిస్తోందని, అదే చిన్న వయసులో పెళ్లి చేసుకోకుండా ఉంటే చదువుకుని ఉంటే ఇప్పుడు ఆమె ఎంతో ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉండేదని కలెక్టర్ చెప్పారు. అలాగే 2012 లో తాను డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక కౌమార దశ బాలిక ప్రేమ పేరిట ఆకర్షణకు గురైతే స్వయంగా తానే పోలీసులు, అంగన్ వాడీ సీ డి పీవో లకు సమాచారం ఇచ్చి బాల్య వివాహాన్ని అడ్డుకున్నానని అప్పటి జ్ఞాపకాలను కలెక్టర్ విద్యార్థినులతో పంచుకున్నారు. కౌమార దశలో ప్రేమా, ఇష్టం, అభిమానం అనేవి కేవలం ఆకర్షణ అని, విద్యార్థినిలు వాటికి దూరంగా ఉండాలని కలెక్టర్ హితవు చెప్పారు. బాలికలు మంచిగా చదువుకుని జీవితంలో సెట్ కావాలని అప్పుడే ఆ తర్వాత జీవితం ప్రశాంతంగా ఉంటుందన్నారు. కౌమార వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్యపరమైన, సామాజికపరంగా వచ్చే సమస్యలు వాటి వల్ల ఎదుర్కొనే ప్రమాదాలపై అదేవిధంగా ఇంటి నుంచి పారిపోవడం వలన లైంగిక దోపిడి,శ్రమ దోపిడి , అక్రమ రవాణా జరగడం, చట్ట పరంగా వచ్చే సమస్యల గురించి వివరించారు. బాల్యవివాహాల నిరోధక చట్టం ,బాలలపై జరిగే లైంగిక దోపిడీ నుంచి రక్షణ చట్టాల గురించి, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం గురించి బాలికలకు అవగాహన కల్పించారు. ప్రతి బాలిక వాళ్లు అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా చదువుకోవాలని జీవితంలో ఆర్థిక స్థిరత్వం సాధించడం వల్లనే ఏదైనా సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ చదువు కొనసాగించడంపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ,ఆర్డీవో రాజేందర్ గౌడ్, మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతి జనార్దన్, కమిషనర్ శ్రీకాంత్,డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ మహేష్, డిసిపిఓ కరిష్మా, ఎంపీడీవో, సిడిపిఓ, చైల్డ్ వెల్ఫేర్ అధికారి తిరుపతయ్య, అంగన్వాడి సూపర్ వైజర్ లు,డి సి పి యు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి):



99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నారాయణపేట పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా రక్షణ చట్టాలు, లింగ వివక్షత నిర్మూలన, బాల్యవివాహాల నిషేధం, మారకద్రవ్యాల దుష్ప్రభావాలు వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, హెల్ప్‌లైన్ సేవలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత లింగ వివక్షతకు దూరంగా ఉండి సమానత్వాన్ని పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు.బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. బాల్యవివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.
అలాగే మారకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేస్తోందని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి, కుటుంబానికి మరియు సమాజానికి హానికరమని, అలాంటి కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.
విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై స్పష్టత పెంపొందించడం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

స్థిరత్వం, మానవతతో కూడిన అభివృద్ధే నిజమైన పురోగతి

- డా. ప్రకాష్ బాబా ఆమ్టే

సంగారెడ్డి,ప్రతినిధి,వు దయం:



సమాజ సంక్షేమం, స్థిరమైన అభివృద్ధి, మానవ సేవలే నిజమైన పురోగతికి ప్రమాణాలని ప్రముఖ మానవతావాది, పద్మశ్రీ, రమన్ మాగ్సెసే అవార్డు గ్రహీత డా. ప్రకాష్ బాబా ఆమ్టే పేర్కొన్నారు. భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (ఐఐటీహైదరాబాద్) 18వ స్థాపన దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కంది క్యాంపస్‌లోని లెక్చర్ హాల్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ప్రకాష్ బాబా ఆమ్టే, స్థాపన దినోత్సవ ఉపన్యాసం అందించారు. ఐఐటీ హైదరాబాద్ తక్కువ కాలంలో సాధించిన విశేష ప్రగతిని ప్రశంసిస్తూ, సాంకేతికతను మానవ సేవకు వినియోగించే దిశగా సంస్థ అడుగులు వేయడం అభినందనీయమన్నారు."విస్తృత స్థాయి వృక్షారోపణ, 6జీ, స్వయంచాలక వ్యవస్థలు వంటి ఆధునిక రంగాల్లో ఐఐటీ హైదరాబాద్ చేస్తున్న కృషి ప్రశంసనీయం. ప్రకృతితో విద్యార్థుల అనుబంధాన్ని పెంపొందించడం మరింత స్ఫూర్తిదాయకం. మానవ సేవే ప్రతి అభివృద్ధికి కేంద్రబిందువుగా ఉండాలి" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, 18 ఏళ్ల ప్రయాణంలో పరిశోధన, ఆవిష్కరణ, విద్యను సమన్వయం చేసిన అగ్రశ్రేణి సంస్థగా ఐఐటీ హైదరాబాద్ ఎదిగిందన్నారు. డీప్‌టెక్ పరిశోధన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ప్రతిభను తీర్చిదిద్దడం,దేశాభివృద్ధికి దోహదపడే ఆవిష్కరణలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని చెప్పారు.విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది విద్య, బోధన, పరిశోధన, సేవా రంగాల్లో కనబరిచిన ప్రతిభకు గాను మొత్తం 218 పురస్కారాలు ప్రదానం చేశారు. దాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎండౌమెంట్ అవార్డులు కూడా విద్యార్థులకు అందజేశారు. 2008లో స్థాపితమైన ఐఐటీ హైదరాబాద్, కృత్రిమ మేధస్సు, ఆధునిక తయారీ, స్థిరత్వం, స్మార్ట్ మొబిలిటీ, భవిష్యత్ కమ్యూనికేషన్, ఆరోగ్య సాంకేతికత వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రస్తుతం 340కిపైగా అధ్యాపకులు, 5,700కుపైగా విద్యార్థులతో దేశంలో వేగంగా అభివృద్ధి చెందిన ప్రముఖ విద్యాసంస్థలలో ఒకటిగా నిలిచింది ."మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణ" అనే లక్ష్యంతో ఐఐటీ హైదరాబాద్ ప్రపంచస్థాయి పరిశోధన, సాంకేతిక, ఆవిష్కరణ కేంద్రంగా మరింత ముందుకు సాగుతోంది.

రాజక్కపేటలో అంగన్వాడీ సెంటర్ ఎదుట తల్లిదండ్రుల ధర్నా

- కుళ్లిన కోడిగుడ్లు, ఎక్స్‌పైరీ సరుకుల కలకలం

దుబ్బాక, వుదయం (ఏప్రిల్ 28):



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 1 ఎదుట పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు ధర్నా చేపట్టారు. కుళ్లిపోయిన కోడిగుడ్లు, ఎక్స్‌పైరీ అయిన ఆహార పదార్థాలు పంపిణీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల క్రితం అంగన్వాడీ సెంటర్ 1లో కుళ్లిపోయిన కోడిగుడ్లు తిని పలువురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు సెంటర్‌కు చేరుకొని అంగన్వాడీ ఆయాను నిలదీశారు. విషయం తెలుసుకున్న సీడీపీఓ ఎల్లయ్య ఆధ్వర్యంలో అధికారులు సెంటర్‌ను తనిఖీ చేశారు. కుళ్లిన కోడిగుడ్లు, నాసిరకం ఆహార పదార్థాలు ఉండటాన్ని గుర్తించి అంగన్వాడీ టీచర్, ఆయాకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ప్రజావాణికి ఫిర్యాదు చేసినా ఫలితం లేదుతమ పిల్లలకు న్యాయం చేయాలని, బాధ్యులైన టీచర్, ఆయాను తొలగించాలని కోరుతూ గ్రామస్తులు సిద్దిపేట కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. అయినప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలో బయటపడ్డ వాస్తవాలుజిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జయరాం సెంటర్‌ను తనిఖీ చేశారు. ఎక్స్‌పైర్ అయిన బాలామృతం, పప్పుధాన్యాలు, వంటనూనె, కోడిగుడ్లు, చింతపండును గుర్తించి శాంపిల్స్ సేకరించారు. "అధికారులు నామమాత్రంగా వచ్చి వెళ్తున్నారు తప్ప చర్యలు లేవు" అని ఆరోపిస్తూ పిల్లలతో కలిసి తల్లిదండ్రులు సెంటర్ ఎదుట ధర్నాకు దిగారు.
సర్పంచ్ హామీతో ధర్నా విరమణ
విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు ధర్నా విరమించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, అంగన్వాడీ సెంటర్‌లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



నేరాల నియంత్రణలో రాజీ లేదు

- నిర్లక్ష్యంపై కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) :

జోగుళాంబ గద్వాల జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించడంతో పాటు విచారణలో జాప్యం, నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించారు. నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు జరపాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెంచేందుకు పెట్రోలింగ్‌ను బలోపేతం చేసి, బ్లూ కోల్ట్స్ వాహనాలతో విజిబుల్ పోలీసింగ్ కొనసాగించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణకు గ్రామ స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి, అవి పని చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతిక వినియోగించి పెండింగ్ కేసులను త్వరగా ఛేదించి, బాధితులకు సొత్తు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని, మండల కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణ మెరుగుపరచాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై కఠినంగా కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో పోలీసింగ్ ను బలోపేతం చేస్తూ విలేజ్ పోలీస్ అధికారులు ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకోవాలని, ఎస్‌హెచ్ ఓలు ప్రతి గ్రామాన్ని సందర్శించాలని సూచించారు. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు నిర్వహిస్తున్న చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ వీక్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్, డీఎస్పీ వై.మొగిలయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముక లాంటిది



- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- నాంపల్లి లో జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణా శిబిరం లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, వుదయం :



కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో "సమర్థ శిక్షణ శిబిరం" ఘనంగా నిర్వహించారు.పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా కార్యకర్తలను సమాయత్తం చేసేందుక

ప్రసవం తర్వాత.. ఈ లక్షణాలు కనిపిస్తుంటే..!

చక్కని ఆరోగ్యం



గర్భం ధరించిన తర్వాత శరీరంలో ఎలాగైతే మార్పులు చోటుచేసుకుంటాయో.. అలాగే ప్రసవానంతరం కూడా శారీరకంగా కొన్ని మార్పులు వస్తుంటాయి. అయితే తొలుచూరు బిడ్డకు జన్మనిచ్చిన మహిళల్లో కొందరు ఈ మార్పుల వల్ల అసౌకర్యానికి గురవుతుంటారు. కానీ ప్రసవం తర్వాత ఇలాంటి శారీరక మార్పులు సహజమేనని, అందుకు పెద్దగా కంగారు పడాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. మరి బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తల్లి శరీరంలో వచ్చే కొన్ని సాధారణ మార్పులేంటో తెలుసుకుందాం రండి.. డెలివరీ తర్వాత జుట్టు ఎక్కువగా రాలడం చాలామందిలో గమనిస్తుంటాం. ఇందుకు ఆ సమయంలో తలెత్తే హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి వంటివే కారణమంటున్నారు నిపుణులు. అయితే ఆరు నెలల తర్వాత పరిస్థితి సాధారణమయ్యే అవకాశాలు ఎక్కువంటున్నారు. కాబట్టి జుట్టు అధికంగా రాలుతోందని అనవసరంగా కంగారు పడకుండా.. డాక్టర్ సలహా మేరకు సరైన పోషకాహారం తీసుకోవడం, ఆయా చిట్కాలు పాటించడం వల్ల మేలు జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు. ప్రసవానంతరం కొంతమందిలో పొట్ట ఎత్తుగా కనిపించడమూ సహజమే. అయితే ఇది తిరిగి సాధారణ స్థితికి రావడానికి కాస్త సమయం పడుతుంది. ఈ క్రమంలో అక్కడి చర్మం సాగడం వల్ల స్ట్రెచ్‌మార్క్స్ కూడా ఏర్పడతాయి. కాబట్టి ఇలాంటి మార్పులతో కంగారు పడకుండా పొట్ట తగ్గించుకోవడానికి నిపుణులు సూచించే వ్యాయామాలు చేయాలి. అలాగే వైద్యుల సూచనల మేరకు స్ట్రెచ్ మార్క్స్ పోగొట్టుకోవడానికి సరైన చిట్కాలు పాటిస్తే అటు పొట్టా తగ్గించుకోవచ్చు.. ఇటు అందాన్నీ సంరక్షించుకోవచ్చు. బిడ్డకు జన్మనిచ్చిన రెండు రోజుల తర్వాత వక్షోజాలు పాలతో నిండిపోతాయి. ఫలితంగా అవి కాస్త ఎరుపెక్కడం, వాపు రావడం.. వంటి మార్పులు గమనించచ్చు. మూడు నాలుగు రోజుల తర్వాత కాస్త వాపు తగ్గుతుంది.. కానీ అక్కడి చర్మం కాస్త సాగినట్లుగా తయారవుతుంది. అలాగే బిడ్డకు పాలివ్వడం కాస్త అలస్యమైనా.. పాల నిల్వలు పెరిగిపోయి.. నొప్పి వస్తుంటుంది. కాబట్టి బిడ్డకు నిర్ణీత వ్యవధుల్లో పాలివ్వడం అటు బిడ్డకు, ఇటు తల్లికి.. ఇద్దరికీ మంచిది. ఎప్పుడైతే క్రమంగా బిడ్డకు పాలివ్వడం ఆపేస్తారో అప్పుడు స్తనాల్లో వాపు కాస్త తగ్గి.. అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు వైద్యులు. ప్రసవం తర్వాత మలబద్ధకం, మూత్రవిసర్జన సమయంలో మంట.. వంటి సమస్యలు కూడా కొంతమందికి ఎదురవుతుంటాయి. కాబట్టి ఈ సమయంలో నీళ్లు ఎక్కువగా తాగడంతో పాటు ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సమస్యను త్వరగా తగ్గించుకోవచ్చంటున్నారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కొన్ని రోజుల పాటు శరీరంలో శక్తి స్థాయిలు తగ్గుతాయి. అలాగే రాత్రుళ్లు చెమటలు పట్టడం, కాస్త ఒత్తిడి.. వంటివి కూడా గమనించవచ్చు. మరి వీటన్నింటి నుంచి త్వరగా బయటపడాలంటే నిపుణుల సలహా మేరకు పోషకాలతో కూడిన సమతులాహారం తినడం.. వంటివి చేయాలి. అలాగే కాళ్లు, పాదాల్లో వాపు రావడం కూడా ప్రసవం తర్వాత కొంతమందిలో గమనించవచ్చు. అయితే డెలివరీ తర్వాత బరువు తగ్గే క్రమంలో ఈ వాపు నెమ్మదిగా తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారు.

అక్వేరియం చల్లగా ఉండాలంటే..!



ఇంటి అలంకరణలో భాగంగా అక్వేరియంలను ఏర్పాటు చేసుకోవడం తెలిసిందే. అయితే వీటిని అమర్చుకోవడంతోనే సరిపోదు.. వాతావరణానికి తగినట్లుగా మెయింటెయిన్ చేయడం కూడా ముఖ్యమేనంటున్నారు నిపుణులు. ఇక ఈ వేసవిలో అక్వేరియం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. లేదంటే ఈ ఎండలకు మనం తట్టుకోలేకపోతున్నట్లే.. అందులోని చేపలకూ నష్టం వాటిల్లుతుంది. అలా జరగకూడదంటే ఈ సీజన్‌లో అక్వేరియం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం రండి.. ఏ సీజన్‌లోనైనా అక్వేరియంలో నీళ్లు ఎప్పటికప్పుడు మార్చితే అది శుభ్రంగా ఉంటుంది.. చేపలూ ఆరోగ్యంగా ఉంటాయి. అయితే ఈ వేసవిలో వేడికి ఆ గాజు పాత్ర, అందులోని నీళ్లు త్వరగా వేడెక్కుతాయి. కాబట్టి ఆ నీళ్లను అలాగే ఉంచడం కాకుండా.. తరచూ మార్చాలి. అలాగే నీళ్లు చల్లగా ఉండాలని కొంతమంది.. అందులో ఐస్ వాటర్ పోయడం, ఐస్ ముక్కలు వేయడం.. వంటివి చేస్తుంటారు. దీనివల్ల నీళ్లు మరీ చల్లగా అయిపోయి.. చేపల జీవక్రియల పనితీరు తగ్గిపోతుంది. ఇది ఒక్కోసారి వాటికి ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి అక్వేరియం నీళ్లు మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. సాధారణంగా ఉండేలా చూసుకోవాలి. అలాగే నీళ్లతో పాటు అక్వేరియంలో ఉండే రాళ్లు, పచ్చగడ్డి.. వంటి వాటిని సైతం నిర్ణీత సమయాల్లో మార్చుతుండాలి అని సూచిస్తున్నారు నిపుణులు. అక్వేరి యం, అందు లో ఈదే చేపలు ఆకర్షణీయంగా కనిపించాలని.. దానిలోని లైట్‌ను ఎప్పుడూ ఆన్ చేసే ఉంచుతారు చాలామంది. ఇక మరికొంతమంది దాన్ని గదిలోని లైట్ల కింద ఏర్పాటుచేస్తుంటారు. కానీ దీనివల్ల కూడా అందులోని నీరు వేడెక్కే అవకాశం ఉంటుంది. కాబట్టి అక్వేరియం నీళ్లు సాధారణంగా/కాస్త చల్లగా ఉండాలంటే పగలంతా లైట్ ఆర్పేయ డం మంచిది. అలాగే ఫిష్ ఫ్రెండ్లీ లైట్స్ కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. కావాలంటే వాటిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ వేసవిలో అందులోని చేపలకు నష్టం కలగచ్చు. అలా జరగకుండా ఉండాలంటే అక్వేరియంలోని వెంటిలేషన్ మూత ఎప్పుడూ తెరిచి ఉంచాలి. అలాగే అందులో లిక్విడ్ ఆక్సిజన్ డ్రాప్స్ వేయచ్చు. లేదంటే దాని ఉపరితలంపై ఒక ఏరేటర్‌ని ఏర్పాటు చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.

వేసవిలో వ్యాయామం ఎంతో మేలు...



కోవాలి. అప్పుడే చురుగ్గా, సంతోషంగా, అందంగా ఉండగలరు. ఇందుకోసం వ్యాయామం అవసరం. ఇప్పటివరకూ వాయిదా వేస్తూ వచ్చిన ఆ పనిని ఈ వేసవిలో మొదలుపెడితే మంచి ఫలితాలు ఉంటాయంటున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. ఇందుకోసం జిమ్‌కే వెళ్లక్కర్లేదు. ఇంటినే మీ ఫిట్‌నెస్ ప్రయాణానికి పునాదిగా మార్చుకోమని సూచిస్తున్నారు. ఈ కాలంలో శరీరం త్వరగా అలసిపోతుంది. క్రమబద్ధంగా శ్రమ చేయడం వల్ల శరీరంలోని మలినాలు చెమట రూపంలో బయట కుపోయి చర్మం కాంతిమంతంగా మారుతుంది. సులువుగా బరువు తగ్గగలరు. అందుకే, బరువు తగ్గాలనుకునే వారికి ఈ కాలాన్ని అనువైనదిగా మారతాయి. అంతేకాదు, వంట చేసేటప్పుడో, ఇంటి పనులు చక్కబెట్టుకునేటప్పుడో మడమలు పైకి ఎత్తడం, గోడను ఆనించి చేసే వ్యాయామం.. మొదలైనవి చేయండి. ఇవి శ్రమ కలిగించకుండానే వర్కవుట్ చేసిన ఫలితాన్ని అందిస్తాయి. చివరిగా ప్రాణాయామం, శవాసనం వంటివి అద్భుతంగా పనిచేస్తాయి. జాగ్రత్తలు ఇవి... వ్యాయామానికి ముందు, తర్వాత పుష్కలంగా నీరు తాగండి. కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి సహజ పానీయాలకు ప్రాధాన్యత ఇవ్వండి. ఉదయం 6-8 గంటల లోపు లేదా సాయంత్రం ఎండ తగ్గాక వ్యాయామం చేయడం ఉత్తమం. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించండి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు... వైద్యుల సలహాతోనే వర్కవుట్లను ఎంచుకోండి.

క్యాన్సర్‌కీ మందట!

పాలకూర, క్యాప్సికం, గుడ్డులోని పచ్చసొన, మొక్కజొన్న... వీటన్నింటా జియాజాంతిన్ అనే పోషకం ఉంటుంది. వైద్యరంగంలో దీన్ని కంటి మందుగానే వాడుతూ వస్తున్నారు. పలురకాల నేత్ర సమస్యలకి ఈ పిగ్మెంట్‌నే మందుగా ఉపయోగిస్తున్నారు. తాజాగా ఈ



రోజువారీ ఆహారంగానూ దీన్ని పాలఉత్పత్తులతోపాటూ తీసుకుంటే చక్కటి రోగనిరోధకశక్తిని సొంతం చేసుకోవచ్చని వాళ్లు సూచిస్తున్నారు.

పోషకాలగని మల్బరీ!

వేసవిలో విరివిగా దొరికే పండ్లలో మల్బరీలు ఒకటి. వీటిలో ఉండే పెక్టిన్ జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి జీర్ణక్రియను వృద్ధి చేస్తుంది. వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్న రెస్వెరాట్రాల్ అధికంగా ఉంటుంది. అందుకే ఇవి తినడం వల్ల కీళ్లు, కండరాల నొప్పులు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగుపరిచి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అంతేకాదు, రక్తంలోని చక్కెర స్థాయుల్ని సమన్వయం చేస్తుంది. దారాలు సాగిపోయే ప్రమాదం ఉంది. వీటిని ఉతికేందుకు గాఢత తక్కువగా ఉన్న లిక్విడ్ సోప్స్ లేదా బేబీ షాంపూలను ఉపయోగించడం మంచిది. బ్లీచింగ్ పౌడర్లు



అందుకే టైప్-2 డయాబీటీస్ ఉన్నవాళ్లు కూడా వీటిని తినొచ్చు. కొన్ని దేశాల్లో మధుమేహానికి సంబంధించిన మందుల తయారీలోనూ వీటిని వాడుతున్నారు. మల్బరీల్లో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ఛాయల్ని తగ్గిస్తాయి. ఫ్లేవనాయిడ్లు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనత దరిచేరదు. అందుకే మల్బరీలు దొరికినప్పుడే సలాడ్, జ్యూస్... ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవాలంటున్నారు నిపుణులు.

ఏయే వంట పాత్రల్ని ఎంత కాలం వాడచ్చు?

కడాయి, తవా.. వంటివి ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ భాగమయ్యాయి. వీటితో వంట సులభంగా పూర్తవుతుందన్న ఉద్దేశంతో చాలామంది వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే ఏళ్ల తరబడి ఒకే పాత్రను ఉపయోగించడం మంచిది కాదంటున్నారు నిపుణులు. ప్రతి 3-5 ఏళ్లకోసారి వీటిని మార్చడం తప్పనిసరి అని చెబుతున్నారు. ఒకవేళ అంతకంటే ముందే వీటికున్న టెఫ్లాన్ కోటింగ్ తొలగిపోయినా, ఆహారం అంటుకుపోయినట్లుగా అనిపించినా వీటిని పక్కన పెట్టేయాలని చెబుతున్నారు. చెక్క స్పూన్లు విరిగినా, చిల్లు పడినా, దుర్వాసన వస్తున్నా.. గదువు తేదీతో సంబంధం లేకుండా వాటిని మార్చి కొత్తవి కొనుగోలు చేయడం మంచిదంటున్నారు నిపుణులు. కాయగూరలు తరిగే చెక్క కటింగ్ బోర్డుకూ ఇది వర్తిస్తుంది. ఇక కొంతమంది కాయగూరలు కట్ చేయడానికి ప్లాస్టిక్ కటింగ్ బోర్డు వాడుతుంటారు. ఈ క్రమంలో కత్తి గాట్లు లోతుగా పడినా, రంగు మారినా దీన్ని పక్కన పెట్టాలట! అంతేకాదు.. ప్రతి 1-2 ఏళ్లకోసారి ఈ బోర్డ్‌ని తప్పనిసరిగా మార్చాలంటున్నారు నిపుణులు. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ బోర్డులకి దూరంగా ఉండడమే మేలంటున్నారు. పిండి కలపడానికైనా, ప్యాన్‌కి నూనె రాయడానికైనా సిలికాన్‌తో తయారైన స్పాచ్యులా, బ్రష్ ఉపయోగిస్తుంటారు చాలామంది. అయితే వీటిని 2-4 ఏళ్లకోసారి మార్చాలట! ఒకవేళ వీటిపై లోతుగా గీతలు పడినా, వేడికి చివర్లు కరిగినట్లనిపించినా, మరీ మృదువుగా మారినా ఉపయోగించకూడదట!



ఇంట్లో ఏ వస్తువు డ్యామేజ్ అయినా వాటిని మార్చుతుంటాం.. ఆహార పదార్థాల్నీ గడువు తేదీని బట్టి తీసుకుంటాం.. ఇలా అన్నింటి విషయంలో జాగ్రత్తపడే మనం వంట పాత్రల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటాం. అవును.. వీటికీ ఎక్స్‌పైరీ తేదీ ఉంటుందంటున్నారు నిపుణులు. ఆయా పాత్రల్ని, సామగ్రిని నిర్ణీత వ్యవధుల్లో మార్చడం తప్పనిసరి అంటున్నారు. లేదంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంటుందంటున్నారు. ఇంతకీ ఏయే వంట పాత్రల్ని ఎప్పుడు మార్చాలో తెలుసుకుందాం రండి.. నాన్‌స్టిక్ ప్యాన్స్, పీలర్‌ని 1-2 ఏళ్ల, చాకుల్ని 5-10 ఏళ్లు, గ్రేటర్‌ని 3-5 ఏళ్లకోసారి మార్చడం మంచిదంటున్నారు నిపుణులు. ఒకవేళ తుప్పు పడితే మాత్రం ఈ గడువు తేదీతో సంబంధం లేకుండా ముందే వాటిని మార్చేయడం మంచిది. ఎంత వద్దనుకున్నా కొన్ని వస్తువుల్ని నిల్వ చేయడానికి/భద్రపరచడానికి ప్లాస్టిక్ డబ్బాల్ని ఉపయోగించాల్సి వస్తుంటుంది. అయితే వీటిని కూడా 1-3 ఏళ్లకోసారి మార్చాలట! ఒకవేళ వాటిపై ఆహారపు మరకలు పడినా, వాటి తాలూకు వాసనలు వెలువడినా తప్పనిసరిగా మార్చాలంటున్నారు నిపుణులు. అలాగే PET, HDPE, PP.. వంటి గుర్తులున్న ప్లాస్టిక్ డబ్బాల్ని మాత్రమే ఎంచుకోవాలని, PVC, PS.. వంటి గుర్తులున్నవి మంచివి కాదని చెబుతున్నారు. అలాగే వీటిని వేడి ప్రదేశాల్లో ఉంచకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే అని సూచిస్తున్నారు! స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల్ని జాగ్రత్తగా వినియోగిస్తే 10-15 ఏళ్లు మన్నుతాయని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ అవి తుప్పు పట్టినా, ఆయా ఆహార పదార్థాలు తయారుచేసేటప్పుడు రంగు మారినా, తప్పని సరిగా మార్చాలంటున్నారు. ఈ రోజుల్లో ఇనుప వంట పాత్రల వాడకం పెరిగిపోయింది. అయితే వీటిని చక్కగా మెయింటెయిన్ చేస్తే దశాబ్దాల తరబడి వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. ఒకవేళ తుప్పు పట్టినా, విరిగిపోయినా మార్చడం మంచిదంటున్నారు. ఇక ప్రెజర్ కుక్కర్‌ని ట్రాండ్‌ని బట్టి 5-8 ఏళ్లకోసారి మార్చాలట! అంతేకాదు.. దాని గ్యాస్కెట్ (రబ్బర్ రింగ్), విజిల్.. వంటివి డ్యామేజ్ అయిన ప్రతిసారీ మార్చుకోవడం మంచిది. అయితే ఆయా వంట పాత్రలు, సామగ్రి వాడకం.. వాటిని శుభ్రం చేయడం, స్టోరేజ్ విషయాల్లోనూ కొన్ని కచ్చిత మైన నియమనిబంధనలు పాటిస్తేనే అవి మరింత కాలం మన్నుతాయంటున్నారు నిపుణులు.

కాటన్‌తో ఇక కష్టాలుండవ్..!

పాటించండి. కాటన్ వస్త్రాలను, హ్యాండ్‌లూమ్ చీరల్నీ మొదటిసారి ఉతికేటప్పుడు నేరుగా సబ్బు పెట్టేయడం, మిగిలిన వాటితో కలిపి ఉతకడం వంటివి చేయొద్దు. విడిగా చల్లటి నీళ్లల్లో గుప్పెడు రాళ్ల లేదా కఠినమైన డిటర్జెంట్లు వస్త్ర నాణ్యతను దెబ్బతీస్తాయి. నూలు దుస్తులకు గంజి పెడితే వాలిపోకుండా నిలబడి ఉంటాయి. అలాగని మరీ పెళుసుగా ఉప్పు వేసి పదిహేను నిమిషాలు నానబెడితే కలర్‌లాక్ అవుతుంది. ఇవి సున్నితంగా ఉంటాయి కాబట్టి వాటిని ఉతికేటప్పుడు, ఆరబెట్టేటప్పుడు కాస్త జాగ్రత్త అవసరం. వీలైనంత వరకు కాటన్, చేనేత దుస్తులను వాషింగ్ మెషీన్‌లో వేయకుండా చేతితోనే ఉతకండి. మెషీన్‌లోని రొటేషన్ వల్ల

చేనేత చీరలు, డ్రెస్సులు పూర్తిగా ఆరిపోయిన తర్వాత ఇస్త్రీ చేయడం కష్టం. ఫ్యాబ్రిక్ కొంచెం తేమగా ఉన్నప్పుడే చేయాలి. అప్పుడే ముడతలు సులభంగా పోతాయి. సిల్క్ కలిసిన చేనేత రకాలైతే తక్కువ వేడితో ఐరన్ చేయాలి. అంతేకాదు, కాటన్ దుస్తులను ఎక్కువ కాలం ప్లాస్టిక్ కవర్లలో ఉంచకండి. వాటికి గాలి తగలడం అవసరం. కాటన్ బ్యాగులు లేదా మస్లిన్ క్లాత్‌లో చుట్టి భద్రపరచండి. ఖరీదైన చేనేత వస్త్రాలకు రంగులు అంటుకుంటాయని అనిపిస్తే, వాటిని విడివిడిగా ఉతకడం లేదా డ్రై క్లీనింగ్‌కి ఇవ్వడం ఉత్తమం.

ఇకపై యాప్‌లోనే వాట్సప్ చాట్ బ్యాకప్!



ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ సరికొత్త బ్యాకప్ ఆప్షన్‌ను పరీక్షిస్తోంది. డేటా స్టోరేజీకి సొంతంగా క్లౌడ్ బ్యాకప్ ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఇకపై థర్డ్ పార్టీ యాప్స్ (గూగుల్ డ్రైవ్ లేదా ఐక్లౌడ్) అవసరం లేకుండా వాట్సప్‌లోనే చాట్ డేటాను భద్రపరుచుకోవచ్చు. ఇతర యాప్‌లలో స్టోరేజీ పరిమితులతో ఇబ్బంది పడే యూజర్లకు ఈ ఫీచర్‌తో ఊరట కలగనుంది. వాబీటా ఇన్ఫో ప్రకారం.. ఆండ్రాయిడ్ యూజర్లు వాట్సప్ చాట్ బ్యాకప్ కోసం గూగుల్ డ్రైవ్‌ను, ఐఫోన్ యూజర్లు ఐక్లౌడ్‌ను వినియోగిస్తుంటారు. ఆ యాప్స్‌లో కొన్నిసార్లు మెయిల్స్, ఇతర డేటాతో స్టోరేజీ ఫుల్ అవుతుంది. దీంతో వాట్సప్ చాట్ బ్యాకప్ డేటాకు సరిపడా నిల్వ ఉండకపోవచ్చు. అలాంటప్పుడు కొంత రుసుము చెల్లించి అదనపు స్టోరేజీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనికి ప్రత్యామ్నాయంగా వాట్సప్ సొంతంగా క్లౌడ్ స్టోరేజీ సదుపాయాన్ని తీసుకొస్తోంది.

బిజినెస్



నష్టాల్లో దేశీయ మార్కెట్ సూచీలు

దేశీయ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. చమురు భగభగలు, అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో మన సూచీలు నష్టాల్లో కదలాడాయి. దాంతో సెన్సెక్స్ 400 పాయింట్ల మేర నష్టపోయింది. ఉదయం సెన్సెక్స్ 77,094 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 77,493 పాయింట్ల గరిష్ఠానికి.. 76,741 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 416 పాయింట్ల నష్టంతో 76,886 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 97 పాయింట్లు కోల్పోయి, 23,995 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 41 పైసలు కోల్పోయి, చివరకు 94.56కు చేరింది. నిఫ్టీ సూచీలో ఓఎన్‌జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా, రిలయన్స్, నెస్లే షేర్లు రాణించగా.. యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మారుతీ సుజుకీ, శ్రీరామ్ ఫైనాన్స్ స్టాక్స్ నష్టపోయాయి. వరుసగా 3 రోజుల నష్టాల తర్వాత, సోమవారం దేశీయ సూచీలు లాభాల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. దాంతో నేటిట్రేడింగ్‌లో మదుపర్లు లాభాలస్వీకరణకు మొగ్గు చూపారు. బ్యాంకింగ్, ఐటీ, రియాల్టీ షేర్లు నష్టపోయాయి. మరోపక్క చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 110 డాలర్లు దాటింది. విదేశీ సంస్థాగత మదుపర్లు తమ వాటాలను విక్రయించడమూ, మంగళవారమే డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు కావడమూ నష్టాలకు కారణాలని తెలుస్తోంది.

తగ్గిన మారుతీ సుజుకీ లాభం..



ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.3659 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3911.1 కోట్ల నికర లాభంతో పోలిస్తే లాభం 6.45 శాతం క్షీణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వాహనాలను విక్రయించినా.. లాభాల్లో క్షీణత నమోదు కావడం గమనార్హం. మార్కెట్ – టు – మార్కెట్ ప్రభావం కారణంగా లాభంలో క్షీణత నమోదైందని మారుతీ సుజుకీ తెలిపింది. నిర్వహణేతర లాభాలు క్షీణించడం, బాండ్ రాబడులు తగ్గడం వంటివి లాభాలపై ప్రభావం చూపాయని పేర్కొంది. భవిష్యత్‌లో ఇవి భర్తీ అవుతాయని తెలిపింది. కార్యకలాపాల ద్వారా ఆదాయం 28.2 శాతం వృద్ధితో రూ.40,920.1 కోట్ల నుంచి రూ.52,462.5 కోట్లకు పెరిగినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. సమీక్షా త్రైమాసికంలో రూ.50 వేల కోట్ల విలువైన విక్రయాలు నమోదు చేసినట్లు కంపెనీ తెలిపింది. మొత్తంగా 6,76,209 యూనిట్లను విక్రయించగా.. అందులో 5.38 లక్షల యూనిట్లను దేశీయంగా, 1.37 లక్షల వాహనాలను విదేశాలకు ఎగుమతి చేసినట్లు తెలిపింది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికి కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.1,52,913 కోట్ల నుంచి రూ.1,83,316 కోట్లకు పెరిగి కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. లాభం రూ.14,679.5 కోట్లుగా నమోదైంది. ఏడాది మొత్తంలో 19.74 లక్షల యూనిట్లను దేశీయంగా విక్రయించగా.. 4.47 లక్షల యూనిట్లను ఎగుమతి చేసినట్లు మారుతీ సుజుకీ వెల్లడించింది. ఈ సందర్భంగా డివిడెండ్‌నూ మారుతీ సుజుకీ ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.140 చొప్పున చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

పీసీబీలకూ వార్ షాక్..



అమెరికా–ఇరాన్ యుద్ధం కారణంగా ఇప్పటికే చమురు ధరలు భగ్గుమంటున్నాయి. ఇప్పుడీ ఉద్రిక్తతల కారణంగా ఎలక్ట్రానిక్ పరికరాలకు కీలకమైన ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల (పీసీబీ) ధరలకు కూడా రెక్కలొచ్చాయి. పీసీబీల తయారీకి అవసరమైన కీలక ముడిపదార్థాల ఉత్పత్తి నిలిచిపోవడం వల్ల వీటి ధరలు ఏకంగా 40శాతం పెరిగాయి. దీంతో రానున్న రోజుల్లో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లతో పాటు ఏఐ సేవలు కూడా ప్రియం కానున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏప్రిల్ తొలివారంలో సౌదీ అరేబియాలోని జుబైల్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి చేసింది. ఈ దాడిలో ఈ ప్రాంగణం తీవ్రంగా ధ్వంసమవడంతో శుద్ధి చేసిన పాలీఫెనిలిన్ ఈథర్ (పీపీఈ) ఉత్పత్తి నిలిచిపోయింది. పీపీసీ లామినేట్స్ తయారీకి ఇది అత్యంత కీలకమైన ముడిపదార్థం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పీపీఈ సరఫరాలో దాదాపు 70శాతం ఈ కాంప్లెక్స్ నుంచే ఉత్పత్తి కావడం గమనార్హం. ఇప్పుడు ఈ యూనిట్‌లో కార్యకలాపాలను తిరిగి అందుబాటులోకి తెచ్చే పరిస్థితి కన్పించడం లేదు. దీంతో పీపీఈ కొరత తీవ్రంగా ఏర్పడింది. ఇప్పటికే ఏఐ సర్వర్ల నుంచి డిమాండ్ పెరగడంతో గతేడాది నుంచి ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల ధరలు పెరుగుతున్నాయి. ఇప్పుడు ముడిపదార్థాల కొరతతో వీటి ధరలకు మరింత రెక్కలొచ్చాయి. మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో పీసీబీల ధరలు దాదాపు 40శాతం పెరిగినట్లు గోల్డ్‌మన్ శాక్స్ ఇటీవల తన నివేదికలో వెల్లడించింది. రానున్న రోజుల్లో వీటి ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా పీసీబీ ఇండస్ట్రీ మార్కెట్ విలువ 12.5శాతం పెరిగి 95.8 బిలియన్ డాలర్లకు చేరొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మల్టీలేయర్ పీసీబీ ధర చదరపు మీటర్‌కు 1394 యువాన్లు (204 డాలర్లుగా) పలుకుతోంది. ఏఐ సర్వర్లకు వినియోగించే హై–ఎండ్ మోడల్ పీసీబీ ధర ఏకంగా 13,475 యువాన్ల వరకు ఉంది.

ఇలాగైతే విమానాలు నడపలేం..
ప్రభుత్వానికి విమానయాన సంస్థల లేఖ



పెరిగిన విమాన ఇంధన ధరలతో విమానాలను నడపడం కష్టంగా మారిందంటూ విమానయాన సంస్థలు ప్రభుత్వానికి మూకుమ్మడిగా మొర పెట్టుకున్నాయి. ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా పూర్తిగా మూసివేయడం తప్ప మరో మార్గం లేదని పేర్కొన్నాయి. ఈ మేరకు ఎయిరిండియా, ఇండిగో, స్పైస్‌జెట్ సంస్థలతో ఏర్పాటైన ది ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్స్ (FIA) పౌర విమానయాన శాఖ కార్యదర్శికి మంగళవారం లేఖ రాసింది. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఉపశమన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ కోరింది. విమానాల నిర్వహణలో 40 శాతం వాటా ఇంధనానిదే కావడం, ఇటీవల ఏటీఎఫ్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో విమాన సంస్థలు ఈ లేఖ రాశాయి. జెట్ ఫ్యూయల్ ధరలు ఆకాశాన్ని తాకిన నేపథ్యంలో దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపడం కష్టమవుతోందని ఎఫ్ఐఏ తన లేఖలో పేర్కొంది. ఇప్పటికే విమాన సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని గుర్తు చేసింది. ఈ సమయంలో ప్రభుత్వ మద్దతు అందకపోతే విమాన సేవల మూసివేత శరణ్యమని పేర్కొంది. ప్రభుత్వ మద్దతులో భాగంగా ఏటీఎఫ్ ధరలను స్థిరీకరించాలని విమాన సంస్థలు కోరుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగినప్పుడు, విమాన ఇంధనం (ATF) ధరలు విపరీతంగా పెరిగిపోకుండా చూడటానికి గతంలో మాదిరి 'క్రాక్ బ్యాండ్'ను ఏర్పాటు చేయాలని విమానయాన సంస్థలు కోరుతున్నాయి. దేశీయ, అంతర్జాతీయ కార్యకలాపాలు రెండింటికీ అదే ఇంధన ధరల విధానాన్ని అనుసరించాలని కోరాయి. ఏటీఎఫ్‌పై ఉన్న 11 శాతం ఎక్సైజ్ సుంకాన్ని తొలగించాలని విమాన సంస్థలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

నాలుగింతలు పెరిగిన ఎటెర్నల్ లాభం



దిల్లీ: జొమాటో, బ్లింకిట్ పేరిట ఫుడ్, క్విక్ కామర్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న ఎటెర్నల్ (Eternal) త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో నాలుగింతలకుపైగా నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.39 కోట్లుగా ఉన్న లాభం.. ఈ ఏడాది రూ.174 కోట్లకు పెరిగింది. కంపెనీ ఆదాయం సైతం గతేడాదితో పోలిస్తే రూ.5,833 కోట్ల నుంచి రూ.17,292 కోట్లకు పెరిగింది. అదే సమయంలో ఖర్చులు రూ.6104 కోట్ల నుంచి రూ.17,406 కోట్లకు పెరిగినట్లు కంపెనీ తెలిపింది. సమీక్షా త్రైమాసికంలో క్విక్ కామర్స్ విభాగం బ్లింకిట్ నెట్ ఆర్డర్ వాల్యూ (NOV) ఏడాది ప్రాతిపదికన 95.4 శాతం వృద్ధిని సాధించింది. ఈ త్రైమాసికంలో కొత్తగా 216 స్టోర్లను ప్రారంభించడంతో మొత్తం స్టోర్ల సంఖ్య 2,243కి చేరింది. అలాగే, జొమాటో 18.8 శాతం వృద్ధిని కనబరిచింది. దీని నవరించిన ఎబిటా రూ.532 కోట్లుగా ఉంది. పేటీఎం నుంచి కొనుగోలు చేసిన టికెటింగ్ ప్లాట్‌ఫామ్ డిస్ట్రిక్ట్ ఆదాయం 46.5 శాతం పెరిగింది. నష్టాలు రూ.121 కోట్ల నుంచి రూ.81 కోట్లకు తగ్గాయి.

క్రీడలు

రఘువంశీకి జరిమానా



కోల్‌కతా నైట్‌రైడర్స్ బ్యాటర్ అంగ్‌క్రిష్ రఘువంశీకి జరిమానా పడింది. ఆదివారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్‌గా అంపైర్ ఔట్ ఇవ్వడంతో ఈ యువ బ్యాటర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు. పెవిలియన్ చేరాక హెల్మెట్, బ్యాట్‌ను విసిరి కొట్టాడు. దీంతో ఐపీఎల్ ప్రవర్తన నియమావళిని మీరినందుకు అతడి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత పడింది. ''రఘువంశీ ఐపీఎల్ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించాడు. క్రికెట్ పరికరాలను విసిరేయడం నిబంధనలకు వ్యతిరేకం. అతడి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధిస్తున్నాం'' అని ఐపీఎల్ అధికారులు తెలిపారు. కోల్‌కతా ఇన్నింగ్స్‌లో ప్రిన్స్ యాదవ్ వేసిన అయిదో ఓవర్లో రఘువంశీ.. మిడాన్ దిశగా బంతిని ఆడి సింగిల్ కోసం ప్రయత్నించాడు. నాన్‌స్ట్రైకింగ్‌లో ఉన్న గ్రీన్.. ఈ పరుగు తీయడానికి నిరాకరించాడు. కుడి వైపు నుంచి పరుగు మొదలుపెట్టిన రఘువంశీ.. వెనక్కి వెళ్లే ప్రక్రియలో దిశను మార్చుకుని ఎడమ వైపునకు పరుగెత్తాడు.

నా రీఎంట్రీని అడ్డుకుంటున్నారు.. వినేశ్ ఫొగాట్



రిటైర్మెంట్‌ను పక్కనపెట్టిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ .. 2028 ఒలింపిక్స్‌లో పోటీపడతానని ఇప్పటికే ప్రకటించింది. రెజ్లింగ్‌లోకి తన పునరాగమనాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించింది. ఆసియా, వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ ట్రయల్స్ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో ఆమె జాతీయ మీడియాతో మాట్లాడారు. ''నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పునరాగమనం చేయాలని ఆశిస్తున్నాను. రిజిస్ట్రేషన్ తుదిగడువు ఏప్రిల్ 30 వరకు ఉంది. కానీ రిజిస్టర్ చేసుకోవాలని ప్రయత్నిస్తుంటే.. గడువు ముగిసిందని సందేశం వస్తోంది. దీనిపై రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (WFI)లోని పాలనా యంత్రాంగాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించాను. కానీ వారు నా కాల్స్‌కు స్పందించలేదు. ఫెడరేషన్ కప్‌లోను పాల్గొందామనుకున్నాను. కానీ అక్కడ చివరి నిమిషంలో ఎంపిక ప్రమాణాలు మార్చారు. దాంతో నేను ఆడలేకపోయాను. నన్ను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవాలని చూస్తున్నారని అనిపిస్తోంది. ఆసియా గేమ్స్, వరల్డ్ ఛాంపియన్ షిప్ సెలక్షన్ ట్రయల్స్‌లో పోటీలో ఉండాలంటే ఈ టోర్నమెంట్ ఎంతో కీలకం'' అని వినేశ్ ఆరోపించింది. అయితే ఆ ఆరోపణలను రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ సంజయ్‌సింగ్ తోసిపుచ్చారు. చాలామంది రెజ్లర్లకు రిజిస్ట్రేషన్ విషయంలో సమస్యలు తలెత్తాయని వెల్లడించారు. ''వారు మా నిబ్బందిని సంప్రదించి, సమస్యను పరిష్కరించుకున్నారు. పోటీపడకుండా మేం ఎవరినీ అడ్డుకోం. టోర్నమెంట్ అందరికీ అందుబాటులో ఉంటుంది'' అని పేర్కొన్నారు.

మీ కలల పట్ల నిజాయతీగా ఉండండి: కోహ్లీ

దిల్లీ క్యాపిటల్స్‌పై సూపర్ విక్టరీ తర్వాత భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ డీపీఎస్‌ను సందర్శించాడు. ఆర్కే పురంలోని దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో



పాల్గొన్నాడు. ఈ సందర్భంగా విద్యార్థులతో సంభాషించాడు. కెరీర్‌కు సంబంధించి కీలక సూచనలు అందిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం ఇచ్చాడు. అన్నట్లు విరాట్ కోహ్లీ కూడా దిల్లీకి చెందిన వ్యక్తే. 'నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. నాకు పాఠశాలల్లో ప్రసంగించే అలవాటు లేదు. అందుకే కాస్త ఇబ్బందిగా ఉంటోంది (నవ్వుతూ). క్రికెట్ కోసం చాలా ఏళ్ల కిందటే స్కూల్ వాతావరణానికి దూరమయ్యా. ఇప్పుడు ఇక్కడే మాట్లాడుతున్నా. పాఠశాల గురించి నాకు బాగా తెలుసు. ఇప్పుడు మీరం దరూ (విద్యార్థులనుద్దేశించి) ఏ స్టేజ్‌లో ఉన్నారో.. నేనూ దానిని దాటి వచ్చా. ఇప్పుడు నేను కేవలం నా వ్యక్తిగత అనుభవాలను మాత్రమే పంచుకుంటున్నా. ఎందుకంటే నా లైఫ్ ప్రారంభంలోనే నా ప్రాధాన్యతలు మారిపోయాయి. మన జీవితంలో స్కూల్ పాత్ర అత్యంత కీలకం. ఏం నేర్చుకున్నా ఇక్కడే. భవిష్యత్తులో ఉన్నతంగా మారేందుకు దోహదపడే ప్రాంతం. దీనిని గౌరవించడం నేర్చుకోండి. గురువులతోపాటు, మనకు ఎవరు మంచి చెప్పినా వారిని గౌరవించాలి. వారి జీవితాలను మన కోసం త్యాగం చేస్తారు'' అని కోహ్లీ తెలిపాడు. ''నా జీవితంలో క్రికెట్‌ను కెరీర్‌గా చాలా త్వరగానే ఎంచుకున్నా. అందుకోసం నిజాయతీగా కలలు కన్నా. క్రికెట్‌లో సక్సెస్ అవుతానని మొదట్నుంచీ భావించా. నేను ఎంచుకున్న మార్గం సరైందని నమ్మాను. అందుకోసం అంకితభావంతో వర్కౌట్ చేశా. వందశాతం హానెస్ట్‌గా ఉన్నామా? లేదా? అనేది మీకు మాత్రమే తెలుస్తుంది. నేను ఎనిమిదేళ్ల వయసున్నప్పుడు క్రికెట్ అకాడమీలో చేరా. స్కూల్‌కు వెళ్తూనే అకాడమీలో శిక్షణ తీసుకున్నా. నా చిన్నతనం అలా గడిచింది. ఇప్పుడున్న మీరందరూ క్రికెట్ విలువ తెలుసుకొని నేర్చుకొనేందుకు వస్తున్నారని భావిస్తున్నా. అకాడమీలో సదుపాయాలు కూడా బాగున్నాయి. ఆల్ ది బెస్ట్ చెబుతున్నా'' అని విరాట్ వెళ్లడించాడు.

వైభవ్ గురించి మనుబాకర్‌కు ప్రశ్న.. నెటిజన్ల అసహనం

క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ గురించి భారత స్టార్ షూటర్ మను బాకర్‌ను మీడియా ప్రశ్నించింది. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (NRAI) 75వ వార్షికోత్సవంలో మను పాల్గొంది. ఈ సందర్భంగా వైభవ్ సాధిస్తోన్న విజయాల గురించి ప్రస్తావించడంతో నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకీ విషయం ఏంటంటే..? పిన్నవయసు నుంచే షూటింగ్‌లో రాణిస్తోన్న మనుబాకర్.. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలను సాధించిన తొలి షూటర్‌గా రికార్డు సొంతం చేసుకుంది. ఇప్పుడు వైభవ్ కూడా 15 ఏళ్ల వయసులోనే క్రికెట్‌లో అదరగొడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే వార్షికోత్సవంలో అనూహ్యంగా మను పద్ద వైభవ్ గురించి మీడియా ప్రస్తావన తీసుకొచ్చింది. దీనికి ఆమె ఎంతో సంయమనంతో సమాధానం ఇచ్చింది. ''మనకున్న మెంటార్‌షిప్ బాగుంటే.. మన చుట్టూ ఉన్న సహవాసం బాగుంటే.. వయసు అనేది ఒక నంబర్ మాత్రమే. టాలెంట్‌కు వయసుతో పని లేదు. కొందరు 60ల్లోనూ అద్భుతాలు చేస్తుంటారు. ఆరేళ్ల వయసులోనూ అబ్బురపరిచేవారున్నారు. అతడి చుట్టూ ఉన్నవారు అతడికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే.. భవిష్యత్తులో పెద్ద స్టార్ అవుతాడు''



అని ఆమె స్పందించింది. అయితే ఆమె ఓపిగ్గా సమాధానం ఇచ్చినప్పటికీ.. నెటిజన్లకు మాత్రం ఆమెను అడిగిన ప్రశ్న నచ్చినట్టుగా లేదు. క్రికెట్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ.. మిగతా క్రీడలను ఆ స్థాయిలో పట్టించుకోవడం లేదంటూ వారు అసంతృప్తి వ్యక్తంచేశారు. ''ఆమె ఒక ఒలింపిక్ పతక విజేత. ఆమెను అడగడం అంటే ఆమె విజయాలను పట్టించుకోకపోవడమనే అర్థం. ఇతర క్రీడాకారుల గురించి క్రికెటర్లను చాలా అరుదుగా మాత్రమే అడుగుతుంటారు.

మోసిన్ ఫిట్‌గా ఉంటే..



లెఫ్ట్ ఆర్మ్ సీమర్ మోసిన్ ఖాన్ ఫిట్‌గా ఉంటే అతడు భారత్‌కు ఆడకుండా ఎవరూ అడ్డుకోలేరని టీమ్‌ఇండియా మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. 27 ఏళ్ల మోసిన్.. ఐపీఎల్‌లో లఖ్‌నవూ తరపున సత్తా చాటుతున్నాడు. తాజాగా కోల్‌కతాపై అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఈ నేపథ్యంలో ఇర్ఫాన్ ఇలా వ్యాఖ్యానించాడు. ''ఈ ఐపీఎల్ సీజన్లో మోసిన్ మూడు మెయిడెన్ ఓవర్లు వేశాడు. రాజస్థాన్‌పై సూర్యవంశీ లాంటి విధ్వంసక బ్యాటర్‌ను పెవిలియన్ చేర్చి వికెట్ మెయిడెన్ చేశాడు. మోసిన్ ఎంతటి నాణ్యమైన బౌలరో చెప్పడానికి ఇదే మంచి ఉదాహరణ. అతడు ఫిట్‌గా ఉండగలిగితే భారత్‌కు ఆడకుండా ఎవరూ ఆపలేరు. అదనపు బౌన్స్‌తో వేసే బంతులే అతడి బలం. ఈ ఐపీఎల్‌లో గుడ్ లెంగ్త్ బంతులు ఎక్కువ వేసినా.. తక్కువ పరుగులు ఇచ్చిన బౌలర్ మోసిన్ మాత్రమే. అయితే బౌలింగ్ శైలి వల్ల మోసిన్ శరీరంపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. కొన్ని సీజన్ల ముందు చేతికి గాయమైంది. దీని వల్ల కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. తర్వాత కూడా కొన్ని ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొన్నాడు'' అని ఇర్ఫాన్ చెప్పాడు.

పూరనే సరైనోడని భావించాం..

కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో సూపర్ ఓవర్లో నికోలస్ పూరన్‌ను బ్యాటింగ్‌కు పంపడం సరైన నిర్ణయమేనని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్ సమర్థించుకున్నాడు. ఫామ్‌లో లేనప్పటికీ సూపర్ ఓవర్లో సునీల్ నరైన్‌ను ఎదుర్కొనేందుకు పూరనే తగిన ఆటగాడని యాజమాన్యం భావించిందని చెప్పాడు. ''గతంలో సీపీఎల్‌లో సూపర్ ఓవర్లో నరైన్‌ను ఎదుర్కోవడంలో పూరన్ ఇబ్బంది పడ్డాడని తెలుసు. కానీ టీ20 క్రికెట్లో పూరన్ ఎన్నోసార్లు నరైన్ బౌలింగ్‌లో ఆడాడు. కాబట్టి ఫామ్‌లో లేనప్పటికీ.. పూరనే బ్యాటింగ్‌కు వెళ్లడం సరైందని యాజమాన్యం భావించింది. దురదృష్టవశాత్తు మాకు సానుకూల ఫలితం రాలేదు'' అని లాంగర్ అన్నాడు. అయితే ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషభ్ పంత్ కూడా ఆ నిర్ణయానికి మద్దతు తెలపడం గమనార్హం. ''ఈ సీజన్‌లో పూరన్ తన స్థాయి ప్రదర్శన చేయలేకపోయిండొచ్చు. కానీ ఇలాంటి స్థితిలో అతడు రాణిస్తాడని ఆశించి, అతణ్ని పంపించాం'' అని పంత్ తెలిపాడు. ఆదివారం కోల్‌కతా, లఖ్‌నవూ మధ్య సూపర్ ఓవర్లో.. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఎల్ఎస్‌జీ బ్యాటర్ పూరన్ తొలి బంతికే బౌల్డ్ అయ్యాడు. తర్వాత ఒక పరుగుకే రెండు వికెట్లు కోల్పోయింది లఖ్‌నవూ. కేకేఆర్ ఆటగాడు రింకు సింగ్ మొదటి బంతికే ఫోర్ బాదడంతో విజయం ఆ జట్టు సొంతమైంది.



వుదయం సినిమా

పోకిరి విధ్వంసానికి 20 ఏళ్లు



వుదయం సినిమా : పూరి జగన్నాద్‌మహేశ్ బాబు కాంబోలో వచ్చిన మాస్ యాక్షన్ మూవీ పోకిరి. అప్పట్లో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. ఈ మూవీలో ఇలియానా హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ ఏప్రిల్ 28న 2006లో థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రం రిలీజై సరిగ్గా నేటికి 20 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా పోకిరి మూవీ డైలాగ్స్ ఓసారి గుర్తు చేసుకుంటున్నారు. రెండు దశాబ్దాలైనా పోకిరి డైలాగ్స్ ను తెలుగు ఆడియన్స్ చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. తాజాగా స్వీడన్‌కు చెందిన నటుడు కర్ల్ స్వాన్‌బెర్గ్ పోకిరి మూవీ డైలాగ్‌ను రీ క్రియేట్ చేశాడు. ఆశిష్ విద్యార్థితో మహేశ్‌బాబు చెప్పే డైలాగ్‌ను రీ క్రియేట్ చేశాడు. మీ స్టేషన్‌లో కొత్త కానిస్టేబుల్ అనుకుంటున్నావా? ఎలా చచ్చిపోయాడో చెప్పనా? మీ నాన్న నిరోధ్ వాడాల్సింది.. అనవసరంగా పుట్టావ్? అనే డైలాగ్ ఇప్పుడు విన్న గూస్‌బంప్స్ తెప్పిస్తుంది.



#కింగ్100లో టబు

వుదయం సినిమా : కింగ్ నాగార్జున 100వ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ #కింగ్100 అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోంది. దర్శకుడు రా. కార్తిక్ ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతుండగా, నాగార్జున సినీ ప్రయాణానికి పర్ఫెక్ట్ సెలబ్రేషన్‌గా ఈ ప్రాజెక్ట్ ను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది.

ఈ ప్రాజెక్ట్ కు మరింత క్రేజ్ తెచ్చేలా నటి టబు కీలక పాత్రలో జాయిన్ అయ్యారు. ఆమె ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొంటున్నారు. నాగార్జున, టబులది సూపర్ హిట్ కాంబినేషన్. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది.

నాగార్జున-టబు కాంబినేషన్ లో 'నిన్నే పెళ్లాడతా', 'ఆవిడ మా ఆవిడే' వంటి విజయవంతమైన చిత్రాలు ప్రేక్షకులని అలరించాయి. 'శిశింద్రి'లో కూడా ఆమె ప్రత్యేకంగా కనిపించారు. ఇప్పుడు #కింగ్100లో వీరి రీయూనియన్ మరోసారి ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయబోతుంది.

#ChiruBobby2 ఫోటో రిలీజ్





వుదయం సినిమా : మెగాస్టార్ చిరంజీవి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లితో కలిసి మెగాస్టార్ చేస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కెవిన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు.

#ChiruBobby2 చిత్రానికి సంబంధించిన లుక్ టెస్ట్ విజయవంతంగా పూర్తయింది. లుక్ టెస్ట్ చూస్తుంటే మెగాస్టార్ పవర్‌ఫుల్, స్టైకింగ్ లుక్ లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఇప్పటికే విడుదలైన హార్డ్ హిట్టింగ్ కాన్సెప్ట్ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. చిరంజీవి కొత్త షేడ్‌లో కనిపించనున్నట్లు పోస్టర్ హింట్ ఇచ్చింది. 'వాల్తేర్ వీరయ్య' బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవిబాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మాస్ ఎంటర్టైన్మెంట్‌ను తనదైన స్టైల్‌లో అద్భుతంగా అందించే బాబీ కొల్లి, ఈసారి మెగాస్టార్ కోసం మరింత ఇంటెన్స్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశారు. చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్‌ను మరింత ఎలివేట్ చేసేలా స్క్రిప్ట్ సిద్ధమౌతోంది. ఈ కాంబో నుంచి హైఆక్టేన్ ఎంటర్టైన్మెంట్ ప్యాకేజ్ రాబోతుంది.

స్పిరిట్ మే 8న విడుదల



వుదయం సినిమా : 8వ వండర్ సినిమా బ్యానర్ పై రవిబాబు సత్య ప్రకాష్, చిత్రం శీను, గడ్డం నవీన్, జూనియర్ రాజశేఖర్, సుజాత, మయూరి, డాలి నటీనటులుగా సిహెచ్ రవీంద్రనాథ్ దర్శకత్వంలో ఒక గొర్రెలు కాచుకునే భార్య భర్తల అయిన చిన్నబోయిన రైతు నర్సమ్మ వెంకటేశ్వర్లు కలిసి నిర్మించిన చిత్రం స్పిరిట్. వీరికి చదువు రాకపోయినా ఆర్టిస్టులను పెట్టుకుని తన కొడుకుతో తీసిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా చిత్రం ఆడియో వేడుకను హైదరాబాదులో ఘనంగా విడుదల చేశారు ఈ వేడుకకు ప్రముఖ దర్శకులు వి.సముద్ర, నటులు నిర్మాత అశోక్ కుమార్, నిర్మాత రామ్ దాస్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ది ప్యారడైజ్ నుంచి మరో అదిరిపోయే అప్డేట్



వుదయం సినిమా : నేచురల్ స్టార్ నాని నుంచి రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది ప్యారడైజ్'. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్ర బృందం.. ఫస్ట్ సింగిల్ 'ఆయా షేర్'తో సంచలన విజయం సాధించారు. ఈ సాంగ్ సోషల్ మీడియాలో అత్యధిక వ్యూస్ సొంతం చేసుకుని ట్రెండింగ్ వన్‌లో నిలిచి సినిమాపై అంచనాలు రెట్టింపు చేసింది. ఇందులో భాంగంగానే సెకండ్ సింగిల్ అప్డేట్ వచ్చింది. ఈ మేరకు ఫిల్మ్ నగర్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం 'ది ప్యారడైజ్ రెండో సాంగ్‌ను మే 10 రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేశారు. ఆయా షేర్‌తో హీరోయిజం చూస్తే.. ఇప్పుడు వచ్చే సాంగ్‌తో లవ్ యాంగిల్ చూస్తారు' అని చెప్పుకొచ్చారు. కాగా.. ఈ సినిమాకు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నాడు. 'దసరా' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న ఈ ప్రాజెక్టు కోసం ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల కూడా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. అంతే కాకుండా.. ఇందులో నాని డిఫరెంట్ లుక్‌పై ఇప్పటికే సూపర్ రెస్పాన్స్ రావడంతో.. ఈ సినిమాను ఆగస్టు నాటికి థియేటర్స్‌లోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.


సెన్సార్ పూర్తి చేసుకున్న గాయపడ్డ సింహం



వుదయం సినిమా : తెలుగు సినిమా పరిశ్రమలో మంచి గుర్తింపును సంపాదించుకున్న దర్శకుడు మరియు నటుడు తరుణ్ భాస్కర్ తాజాగా గాయపడ్డ సింహం చిత్రంలో హీరోగా నటించాడు. ఈ సినిమాను మే 1వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ చిత్ర విడుదల తేదీ దగ్గర పడడంతో తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ మూవీకి సెన్సార్ బోర్డు నుండి "U/A" సర్టిఫికెట్ లభించింది. ఈ విషయాన్ని మూవీ యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటించగా, జేడీ చక్రవర్తి కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి స్వీకార్ అగస్తి సంగీతం అందించాడు. కళింగ క్రియేష్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించాయి. ఇప్పటివరకు ఈ సినిమా నుండి విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడంతో ఈ మూవీపై జనాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. మరి ఈ సినిమా ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుంటుందో చూడాలి.

త్రీ ఇడియట్స్

సీక్వెల్ అదిరిపోతుంది: ఆమిర్ ఖాన్



వుదయం సినిమా : రాజ్ కుమార్ హిరాణీ దర్శకత్వంలో ఆమిర్ ఖాన్, శర్మన్ జోషి, మాధవన్ నటించిన చిత్రం 'త్రీ ఇడియట్స్' . 2009లో విడుదలై కలెక్షన్ల వర్షం కురిపించింది. దీని సీక్వెల్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా దీనిపై ఆమిర్ స్పందించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని స్టోరీ లైన్ కూడా విన్నట్లు తెలిపారు.

''రాజు (రాజ్‌కుమార్ హిరానీ) ప్రస్తుతం '3 ఇడియట్స్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. నేను కథ విన్నాను. చాలా అద్భుతంగా ఉంది. స్క్రీన్‌ప్లేపై ఇంకా కొంత పని చేయాల్సి ఉంది. విభిన్నమైన పాయింట్‌తో ఇది రానుంది. మొదటి సినిమాలో ఉన్న కామెడీ ఈ సీక్వెల్‌లోనూ కొనసాగుతుంది. పాత్రల జీవితాల్లో 10 ఏళ్ల తర్వాత ఏం జరిగిందనే అంశం చుట్టూ ఈ కథ సాగుతుంది''అని ఆయన వెల్లడించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా దీని సీక్వెల్ కోసం ఎదురుచూస్తోన్న ప్రేక్షకులకు ఆమిర్ గుడ్ న్యూస్ చెప్పినట్లు అయింది. రాజ్‌కుమార్ హిరాణీ ఆమిర్ ఖాన్ కాంబోలో ప్రస్తుతం దాదా సాహెబ్ ఫాల్కే బయోపిక్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన త్రీ ఇడియట్స్, పీకే కాసులు కురిపించిన సంగతి తెలిసిందే.

'జననాయగన్' పైరసీ చూసిన ఎన్నికల సిబ్బంది



వుదయం సినిమా: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో అన్నాయూనివర్సిటీలో ఎన్నికల నిఘా కోసం యువరాజ్ అనే వ్యక్తిని కాంట్రాక్ట్‌ప్రాతిపదికన సీసీటీవీ హెడ్‌గా నియమించారు. కీలకమైన నిఘా విభాగంలో ఉన్నఅతడు సెన్సార్ బోర్డు వద్ద పెండింగ్‌లో ఉన్న విజయ్ కొత్త సినిమా 'జన నాయగన్' లీకైన వెర్షన్‌ను చూశాడు. ఎన్నికలు జరుగుతున్నసమయంలో సినిమా చూడటమే కాకుండా, తాను 'జననాయగన్' చూస్తున్నట్లుగా కొన్నిఫోటోలు, వీడియోలు తీసి తన ఫేస్‌బుక్ ఖాతాలోపోస్ట్ చేశాడు. అంతకుముందే తాను అన్నాయూనివర్సిటీలోసీసీటీవీ హెడ్‌గా నియమితుడైనట్లు తన గుర్తింపుకార్డును కూడా సోషల్ మీడియాలోపంచుకున్నాడు. ఈపోస్టులు కాస్తావైరల్ కావడంతోవిషయం అధికారుల దృష్టికి వెళ్లింది. ఎన్నికల విధుల్లోతీవ్ర నిర్లక్ష్యం వహించడమే కాకుండా, పైరసీని ప్రోత్సహించేలా వ్యవహరించినందుకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

పిల్లలు కావాలనుంకుంటే పెళ్లి అవసరం లేదు

టాలీవుడ్ హీరోయిన్ నిత్యామీనన్



వుదయం సినిమా : హీరోయిన్ నిత్యామీనన్ గురించి తెలుగువారికి పరిచయం అక్కర్లేదు. టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా మెప్పించింది. అలా మొదలైంది సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మలయాళ ముద్దుగుమ్మ తెలుగులో పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. గతేడాది ఇడ్లీ కొట్టు, తలైవన్ తలైవి, కాదలిక్కా నెరమిల్లై చిత్రాల్లో కనిపించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ నిర్మాతగా ఎంట్రీ ఇస్తున్నారు. కేయూరీ ప్రొడక్షన్స్ అనే పేరుతో నిర్మాణ సంస్థ కూడా ప్రారంభించారు.

అయితే ఇటీవలే 39వ వసంతంలోకి అడుగుపెట్టిన మలయాళ బ్యూటీ పెళ్లి గురించి గతంలో చాలాసార్లు మాట్లాడింది. తాజాగా మరోసారి పెళ్లిపై నిత్యా చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. గతంలో సరైన వ్యక్తి దొరికితే పెళ్లి చేసుకుంటానని చెప్పిన ముద్దుగుమ్మ.. పెళ్లి అనేది జీవితంలో ఓ భాగం మాత్రమేనని అన్నారు. తాజాగా మరోసారి పెళ్లి, పిల్లలు అనే కాన్సెప్ట్ పై మాట్లాడింది. ఈ సందర్భంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది. పెళ్లికి.. పిల్లల్ని కనడానికి ఎలాంటి సంబంధం లేదని నిత్యా మీనన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. పిల్లలు కావాలనుకోవడం అనేది పూర్తిగా మన వ్యక్తిగత నిర్ణయమని అన్నారు. అందుకు పెళ్లి ఒక్కటే మార్గం కాదన్నారు. పెళ్లి చేసుకోకుండా పిల్లలను కనడం తప్పేం కాదని నిత్యామీనన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. పెళ్లి కేవలం లైఫ్‌లో ఓ పార్ట్ మాత్రమేనని.. ప్రస్తుతం తనకు పెళ్లి చేసుకునే ఆలోచన లేదన్నారు. పిల్లల్ని కనడానికి పెళ్లికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తనపై ఎలాంటి ఒత్తిడి లేదని తెలిపారు. సింగిల్ లైఫ్‌ను ఆస్వాదిస్తున్నానని పేర్కొన్నారు.

రజనీకాంత్ సినిమాలో బసిల్ జోసెఫ్?



వుదయం సినిమా : 'సూక్ష్మదర్శిని', 'పొన్‌మ్యాన్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన మలయాళ నటుడు బసిల్ జోసెఫ్. రజనీకాంత్ హీరోగా తెరకెక్కనున్న 'తలైవా 173' (వర్కింగ్ టైటిల్)లో బసిల్ కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయంటూ కోలీవుడ్‌లో ప్రచారం జరిగింది. బసిల్ ఇచ్చిన హింట్‌తో ఆ రూమర్లకు బలం చేకూరినట్లైంది. ఓ వేడుకలో పాల్గొన్న బసిల్.. తన తదుపరి చిత్రాల గురించి మాట్లాడుతూ తమిళంలో ఓ పెద్ద ప్రాజెక్టులో భాగం కాబోతున్నానని తెలిపారు. అధికారిక ప్రకటన త్వరలోనే ఉండొచ్చన్నారు. దీంతో, బసిల్ 'తలైవా 173' గురించే మాట్లాడి ఉంటారని అభిమానులు అనుకుంటున్నారు. ఈ చిత్రంలో బసిల్.. రజనీకాంత్ తనయుడిగా యాక్ట్ చేసే ఛాన్స్ ఉందని కోలీవుడ్ వర్గాల సమాచారం. రజనీకాంత్ 173వ సినిమాకి కమల్ హాసన్ నిర్మాత. ఈ చిత్రానికి 'డాన్' ఫేమ్ శిబి చక్రవర్తి దర్శకత్వం వహించనున్నారు. డైరెక్టర్‌గానూ బసిల్‌కు మంచి క్రేజ్ ఉంది. సూపర్‌హీరో మూవీ 'మిన్నల్ మురళి'తో సత్తా చాటిన ఆయన.. సూపర్‌మ్యాన్ తరహా కథతో అల్లు అర్జున్‌తో ఓ సినిమాని తెరకెక్కించేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు కొన్ని రోజుల క్రితం వార్తలొచ్చాయి. అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు బసిల్ హాజరుకావడంతో సినిమా దాదాపు ఖరారైనట్టే అని సినీ వర్గాలు భావించాయి. కానీ, దీనిపై అధికారికంగా ఎలాంటి అప్‌డేట్ లేదు. బసిల్ నటించిన తమిళ్ మూవీ 'రావడి' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.